

RNI NO.TELTEL/2010/33275

# ప్రజా కలం

ఎడిటర్- కలకొండ రామకృష్ణ

తెలుగు దినపత్రిక

Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com, www.magzter.com



ప్రజాకలం పాఠకులకు, ప్రకటనదారులకు, అధికారులకు రాజకీయనాయకులకు, కార్యకర్తలకు సిబ్బందికి, మిత్రులకు, మా శ్రేయోభిలాషులకు

శ్రీరామ నవమి శుభాకాంక్షలు

- ప్రజాకలం టీం



బుధవారం | 17-04- 2024 సంపుటి: 15 , సంచిక: 15, నిజామాబాద్ పేజీలు: 12, వెల: 3/- ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada



## ఛత్తీస్‌గఢ్‌లో భారీ | 29 మంది నక్సల్స్ మృతి

# ఎన్‌కౌంటర్...

## నక్సల్స్ చరిత్రలోనే భారీ ప్రాణనష్టం!

- భారీ ఎన్‌కౌంటర్ వివరాలు వెల్లడించిన కాంకేర్ సీనియర్ ఎస్పీ కల్యాణ్

- నెల వ్యవధిలో 54 మంది నక్సల్స్.. గడిచిన మూడున్నర నెలల్లో 79 మంది మృతి



చర్ల, ఏప్రిల్ 16: దండకారణ్యం మరోమారు నెత్తురోడింది. ఒకప్పుడు గూగుల్ మూడోకంటికి కూడా అందని విధంగా.. నక్సల్స్‌కు కంచుకోటగా ఉన్న అబూజ్‌మడ్‌లో మంగళవారం జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో 29 మంది మావోయిస్టులు మృతిచెందారు. మృతుల్లో జయశంకర్-భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం చల్లగరిగకు చెందిన సిరిపెల్లి సుధాకర్ అలియాస్ శంకర్‌రావు ఉన్నారు. ఆయన భార్య, ఆదిలాబాద్ జిల్లా హత్నూర్‌కు చెందిన దాసర్వర్ సుమన అలియాస్ రజిత కూడా మృతి చెందినట్లు తెలుస్తోంది. బస్తర్ రేంజ్ ఐజీ పి.సుందర్‌కుమార్, కాంకేర్ సీనియర్ ఎస్పీ ఐ.కళ్యాణ్ ఎలిసెల కథనం ప్రకారం.. ఈ నెల 19న మొదటి దశ లోక్‌సభ పోలింగ్‌లో భాగంగా బస్తర్‌రీజియన్‌లో ఎన్నికలు జరగనున్నాయి. 2లో



## పార్లమెంట్ ఎన్నికల్లో యువత

# సత్తా చాటాలి

### చామల కిరణ్ కుమార్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

- భువనగిరి పార్లమెంటు ఎన్నికల ఇన్చార్జి కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి

భువనగిరి /ఏప్రిల్ 17 ప్రజాకలం: భువనగిరి పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించి యువత సత్తా చాటాలని మునుగోడు శాసనసభ్యులు భువనగిరి పార్లమెంటు ఎన్నికల ఇన్చార్జి కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం భువనగిరి నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కేసీఆర్ దుకాణం బంద్ అయిందని,బ్రహ్మ దేవుడు వచ్చినా ఆ పార్టీ ఉండదని అన్నారు.కేసీఆర్ కుటుంబం రాష్ట్రాన్ని దోచుకుని అప్పుల పాలు చేసిందని మండిపడ్డారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన కేసీఆర్ కు బుద్ధి చెప్పాలని నాటి నుంచి పోరాడుతూనే ఉన్నానని తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధిలో గాడిన పడుతుందన్నారు. ప్రజాపాలన పేరుతో ఆరు గ్యారంటీల స్కీంను అమలు చేస్తున్నామని చెప్పారు.మునుగోడు ఉప ఎన్నికల్లో తనను ఓడించిన, అందరికి తిరిగి ఓడించి రిటర్న్ గిఫ్ట్ ఇచ్చానని తెలిపారు.మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డికి 2014 లేని ఆస్తులు ఇప్పుడు వందల కోట్లు

తరువాయి 2వ పేజీలో...

## తెలంగాణలో కరెంట్

# కోతలు లేవు..


- ప్రతిపక్షాల ఆరోపణలు అవాస్తవం : భట్టి విక్రమార్క



హైదరాబాద్, ఏప్రిల్ 16 (ప్రజాకలం ప్రతినిధి): తెలంగాణలో కరెంట్ కోతలు అనేవి అవాస్తవమని అని అన్నారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయన్నారు. తాము అధికారంలోకి వచ్చాక రాష్ట్రమంతటా క్వాలిటీ విద్యుత్ అందిస్తున్నామని చెప్పారు. విద్యుత్, ఆర్థిక శాఖలను బీఆర్ఎస్ సర్కార్ అస్తవ్యస్థం చేసిందని.. ఇప్పుడు ఆ రెండు శాఖలు తమ ప్రభుత్వానికి పెద్ద సవాల్ అని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులను కడుతూ.. పథకాలను కొనసాగిస్తున్నామన్నారు భట్టి విక్రమార్క. అంతేకాకుండా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని చెప్పారు. ఫోన్ ట్యాపింగ్ చేయడం చాలా తప్పన్నారు భట్టి విక్రమార్క. ఫోన్ ట్యాపింగ్ అందరికీ ప్రమాదకరమని చెప్పారు. ప్రస్తుతం దీనిపై విచారణ జరుగుతుందని... త్వరలోనే అన్ని బయటకు వస్తాయని చెప్పారు. బీఆర్ఎస్ పాలనపై ప్రజలు విరక్తి చెంది ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారన్నారు భట్టి విక్రమార్క. దాన్ని నిలబెట్టుకోవడం తమ బాధ్యతని చెప్పారు. పదేపదే ప్రభుత్వాన్ని కూల్చేస్తామనే మాటలు బీఆర్ఎస్ నాయకులు అనడం సరికాదన్నారు. కొందరు ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ లో ఇమడలేక కాంగ్రెస్ లోకి వస్తున్నారని భట్టి అన్నారు.

# మీరు అమాయకులేం కాదు

- వారం రోజుల్లో బహిరంగ క్షమాపణలు చెప్పండి
- అలాగని ఇప్పుడే మిమ్మల్ని వదిలిపెట్టినట్టు కాదు
- రాందేవ్‌బాబా, బాలకృష్ణపై సుప్రీంకోర్టు ఆగ్రహం



న్యూఢిల్లీ, ఏప్రిల్ 16: పతంజలి ఆయుర్వేద సంస్థ వ్యవస్థాపకుడు రాందేవ్ బాబా, ఎండీ ఆచార్య బాలకృష్ణపై సుప్రీంకోర్టు మంగళవారం మరోసారి ఆగ్రహం వ్యక్తం చేసింది. వారు గత ఉత్తర్వుల్లో కోర్టు ఏం చెప్పిందో తెలుసుకోలేనంత అమాయకులేం కాదని ధర్మాసనం వ్యాఖ్యానించింది. వారం రోజుల్లోగా బహిరంగ క్షమాపణలు చెబుతూ ప్రకటన ఇవ్వాలని వారిని ఆదేశించింది. అల్లోపతి వైద్య విధానాల గురించి పతంజలి సంస్థ తప్పుదోవ పట్టించేలా మీడియా ప్రకటనలు చేసిందంటూ గత ఏడాది నవంబరులో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై అప్పుడే పతంజలి సంస్థను కోర్టు మందలించింది. ఆ తర్వాతా పతంజలి సంస్థ కోర్టు ఆదేశాలను ఉల్లంఘించడంతో ఇద్దరూ కోర్టులో హాజరుకావాలని ఆదేశించింది. ఏప్రిల్ 2న రాందేవ్ బాబా, బాలకృష్ణ కోర్టులో హాజరయ్యారు. ఈ క్రమంలో రాందేవ్ బాబా క్షమాపణలు చెప్పగా అంగీకరించబోమని ధర్మాసనం స్పష్టం చేసింది. ఏప్రిల్ 10న మళ్లీ హాజరై క్షమాపణలు చెప్పినా అంగీకరించలేదు. ఈ కేసుపై మంగళవారం జస్టిస్ హిమా కోహ్లీ, జస్టిస్ అహసనుద్దీన్ అమానుల్లా ధర్మాసనం విచారణ చేపట్టింది. 'కోర్టు ఆదేశాలను అగౌరవపర్చాలన్నది మా ఉద్దేశం కాదు. మేం చేసిన తప్పునకు బేషరతుగా క్షమాపణలు చెబుతున్నామ'ని ధర్మాసనం ముందు రాందేవ్ బాబా, బాలకృష్ణ తెలిపారు. దీనికి ధర్మాసనం అంగీకరించలేదు. 'సమాజంలో మీకు చాలా గౌరవం ఉంది. మీరు చేసే ప్రతి పనిని ప్రజలు గమనిస్తూ ఉంటారు. మన సంస్కృతిలో వివిధ వైద్య విధానాలు ఉన్నాయి. ప్రజలు అన్ని పద్ధతులూ పాటిస్తారు. అలాంటప్పుడు వేరే పద్ధతి సరికాదని మీరెలా చెబుతారు.. నయం చేయలేని వ్యాధులపై ప్రకటనలు ఇవ్వకూడదని మీకు తెలియదా? మీది బాధ్యతారాహిత్యం. మీరు చెప్పిన క్షమాపణలను పరిశీలిస్తాం. అయితే ఇప్పుడే మిమ్మల్ని వదిలిపెట్టినట్లు కాదు.

## మమ్మల్ని జైలుకు పంపి

# చంపే ప్లాన్!..

- ఎమ్మెల్యే అక్బరుద్దీన్ సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్: ఎంఐఎం నేత, చాంద్రాయణగుట్ట ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ సంచలన వ్యాఖ్యలు చేశారు. 'చావు ఎలా వస్తుందో ఎవరికి తెలుసు? మా ఇద్దరు బ్రదర్స్‌ను జైలుకు పంపాలని చూస్తున్నరు. జైలులో వైద్యం పేరుతో స్లో పాయిజన్ ఇచ్చి.. లేదా గన్‌తో కాల్చి మమ్మల్ని హత్య చేస్తారనిపిస్తోంది. అయినా సరే ఎలాంటి బెదిరింపులకు భయపడం. హైదరాబాద్‌లో మేం చాలా స్ట్రాంగ్‌గా ఉన్నం. అందుకే మమ్మల్ని ఓడించేందుకు ప్రయత్నిస్తున్నరు. ఎవరు ఎంత ప్రయత్నించినా గెలిచేది మేమే' అని అక్బరుద్దీన్ ధీమా వ్యక్తంచేశారు. అయితే ఇటీవలే జరిగిన ఓ బహిరంగ సభలో ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ మాట్లాడుతూ.. కొన్ని దుష్టశక్తులు చంపుతామని బెదిరిస్తున్నాయని.. కానీ తాను అంత ఈజీగా వెళ్లిపోయేవాడిని కాదన్నారు. లోక్ సభ ఎన్నికల వేళ ఒవైసీ బ్రదర్స్ చేసిన ఈ కామెంట్లు సంచలనంగా మారాయి.



## సివిల్స్‌లో పాలమూరు యువతికి

# థర్డ్ ర్యాంక్



- ఆదిత్య శ్రీవాస్తవ తొలి ర్యాంకుతో సత్తా
- తెలుగు రాష్ట్రాల నుంచి 50 మందికి పైగా ఎంపిక
- అనన్య రెడ్డికి అభినందనలు తెలిపిన సీఎం రేవంత్‌రెడ్డి

ఢిల్లీ: యూపీఎస్సీ సివిల్స్-2023 ఫలితాల్లో తెలుగు రాష్ట్రాల అభ్యర్థులు సత్తాచాటారు. దాదాపు 50 మందికి పైగా సివిల్ సర్వీసెస్ కు ఎంపికయ్యారు. పాలమూరుకు చెందిన దోనూరి అనన్య రెడ్డి జాతీయస్థాయిలో మూడో ర్యాంకుతో మెరిశారు. ఆదిత్య శ్రీవాస్తవ తొలి ర్యాంకుతో సత్తా చాటగా.. అనిమేష్ ప్రధాన్ (2), దోనూరు అనన్య రెడ్డి(3), పీకే సిద్ధార్థ్ రామ్‌కుమార్ (4), రుహాని (5), సృష్టి దబాస్ (6), అన్‌మోల్ రాథోర్ (7), ఆశీష్ కుమార్ (8), నౌషీన్ (9), ఐశ్వర్యం ప్రజాపతి (10) ర్యాంకులు చేజిక్కించుకున్నారు.

**1,016 మంది ఎంపిక**

జనరల్ కేటగిరి కింద 347, ఈడబ్ల్యూఎస్ 115, ఓబీసీ 303, ఎస్సీ 165, ఎస్టీ కేటగిరి కింద 86 మందిని ఎంపిక చేశారు. 180 మంది ఐఏఎస్ పోస్టులకు, 37 మంది ఐఎఫ్ఎస్ పోస్టులకు, 200 మంది ఐపీఎస్ పోస్టులకు, 613 మంది సెంట్రల్ సర్వీసెస్ గ్రూప్ ఏ పోస్టులకు, 113 మంది గ్రూప్ బీ సర్వీసులకు ఎంపికయ్యారు.

**సీఎం రేవంత్ స్పెషల్ విషస్**

సివిల్స్ -2023 ఫలితాల్లో మెరిసిన తెలుగు రాష్ట్రాల అభ్యర్థులకు సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి ఈసారి దాదాపు 50 మందికి పైగా సివిల్ సర్వీసెస్ కు ఎంపికవటం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. జాతీయ స్థాయిలో మూడో ర్యాంకు సాధించిన పాలమూరుకు చెందిన దోనూరి అనన్య రెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## కాంగ్రెస్ అధికారంలోకి వస్తే

# పదేళ్లు ప్రత్యేక హోదా

### జగన్‌పాలనలో రాష్ట్రాభివృద్ధి గుండు సున్నా..!

- ఆయన ఇచ్చిన హామీలకు ఎక్కడా దిక్కులేదు
- ఎవరు డబ్బులిచ్చినా తీసుకోండి.. కాంగ్రెస్‌కే ఓటేయండి: షర్మిల



రాయచోటి, ఏప్రిల్ 16 :జగన్ పాలనలో రాష్ట్రానికి కనీసం రాజధాని కూడా లేదని, రాష్ట్రాభివృద్ధి గుండా సున్నా అని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో ఏ పార్టీ డబ్బులిచ్చినా తీసుకుని.. ఓటు మాత్రం కాంగ్రెసకే వేయాలని ఆమె ప్రజలను కోరారు. ఏపీ న్యాయయాత్ర పేరుతో మంగళవారం ఆమె అన్నమయ్య జిల్లాలోని పీలేరు, మదనపల్లె, తంబళ్లపల్లె నియోజకవర్గాల్లో బస్సుయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన రోడ్‌షోలలో షర్మిల మాట్లాడుతూ.. ప్రతిపక్ష హోదాలో రాష్ట్రమంతా పర్యటించిన జగన్మోహన్‌రెడ్డి అనేక హామీలిచ్చారని, అయితే అవేమీ ఎక్కడా అమలుకాలేదని అన్నారు. 25 మంది ఎంపీలను ఇస్తే కేంద్రం మెడలు వంచి.. ప్రత్యేక హోదా తెస్తామన్నారని, 23 మంది ఎంపీలను ఇచ్చినా.. ప్రత్యేక హోదా ఊసేలేకుండా చేశారని విమర్శించారు. సంజీవని లాంటి ప్రత్యేక హోదా వచ్చి ఉంటే రాష్ట్రంలో వేల సంఖ్యలో పరిశ్రమలు వచ్చి.. లక్షలాది మంది నిరుద్యోగులకు ఉపాధి లభించేదన్నారు. తాము అధికారంలోకొస్తే.. 2.35 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి.. రాష్ట్రంలోని నిరుద్యోగులను జగన్ మోసం చేశారన్నారు. నాలుగున్నరేళ్లు కుంభకర్ణుడిలా నిద్రపోయి.. ఆరు నెలల ముందు నిద్రలేచి సిద్ధం అంటూ బయలు దేరారన్నారు. సిద్ధమా అని దేనికి అడుగుతున్నారో జగన్ ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. చంద్రబాబు బీజేపీతో బహిరంగంగా పొత్తుపెట్టుకుంటే.. జగన్ రహస్యంగా పెట్టుకున్నారని విమర్శించారు. రాష్ట్రాభివృద్ధి కాంగ్రెసతోనే సాధ్యమని, తాము అధికారంలోకి వచ్చిన వెంటనే పదేళ్ల పాటు ప్రత్యేక హోదా ఇస్తామని అన్నారు. ప్రతి పేద మహిళకూ ఏడాదికి లక్ష రూపాయలు ఇస్తామని, మహిళల పేరు మీద రూ.5 లక్షలతో పక్కా ఇళ్లు కట్టిస్తామని హామీ ఇచ్చారు. 2.25 లక్షల ఉద్యోగాల భర్తీ మీదే తొలి సంతకం చేస్తామన్నారు. జగన్.. పండుగలాంటి వ్యవసాయాన్నిదండగ చేశారని, ఆయన పాలనలో అప్పులేని రైతు లేదని విమర్శించారు. వైఎస్ హయాంలో రేషన్ షాపుల్లో 11 రకాల వస్తువులు ఇచ్చేవాళ్లు, ఇప్పుడు బియ్యం తప్ప మిగిలినవేమీ ఇవ్వడం లేదన్నారు. రాష్ట్రంలో అన్ని వస్తువుల ధరలూ పెంచి.. ఒక చేత్తో ఇచ్చి మరో చేత్తో గుంజుకుంటున్నారని విమర్శించారు. మదనపల్లె, పీలేరు, తంబళ్లపల్లె నియోజకవర్గాల్లో కాంగ్రెస్ తరఫున ఎన్నికల బరిలో ఉన్న ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని ఆమె కోరారు.

# ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్...



మొదటి పేజీ తరువాయి...

రెండో దశ ఎన్నికల్లో భాగంగా కాంకేర్‌లో ఈ నెల 26న ఎన్నికలు జరగనున్నాయి. ఈ ప్రాంతాల్లో ఎన్నికలను బహిష్కరించాలని కొన్ని రోజులుగా మావోయిస్టులు కరపత్రాలు, లేఖలను విడుదల చేస్తున్నారు. సోమవారం దండకారణ్యంలో బంద్‌కు పిలుపునిచ్చారు. ఎన్నికల రోజు కుట్రలు పన్నారనే సమాచారంతో చోటాబేటియా ఠాణా పరిధిలోని బినాగూడ, చోటాబేటియా అడవుల్లో సోమవారం నుంచి బీఎస్ఎఫ్, డీఆర్జీ బలగాలతో కూంబింగ్ ప్రారంభించినట్లు ఈ ఆపరేషన్‌ను ముందుండి నడిపించిన సీనియర్ ఎస్పీ కల్యాణ్(తెలుగు అధికారి) తెలిపారు. ఈ క్రమంలో మంగళవారం మధ్యాహ్నం 1.30 సమయంలో అబుజ్‌మడ్ ప్రాంతంలో పోలీసులపైకి మావోయిస్టులు కాల్పులు జరిపారు. దీంతో.. పోలీసులు ఎదురుకాల్పులకు దిగారు. "సాయంత్రం 5.30 వరకు.. సుమారు 4 గంటల పాటు ఇరువైపులా కాల్పులు కొనసాగాయి. మావోయిస్టుల వైపు కాల్పులు ఆగిపోవడంతో.. మా బలగాలు గాలింపు చేపట్టాయి. ఈ క్రమంలో.. మొత్తం 29 మంది మావోయిస్టుల మృతదేహాలను కనుగొన్నాం" అని ఆయన వివరించారు. వీరిలో శంకర్‌రావు, సుమన, లలిత, వినోద్‌బాడ్వే, మాధవి, లలిత, రాజు ఉన్నట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. ఘటనాస్థలి నుంచి ఒక ఏకే-47, ఒక ఎస్ఎల్ఆర్, ఇన్సాస్, పాయింట్-303 రైఫిళ్లు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. నక్సల్స్ కాల్పుల్లో బీఎస్ఎఫ్ ఇన్‌స్పెక్టర్ రమేశ్ చౌదరి మోకాలికి, డీఆర్జీ కానిస్టేబుల్ సూర్యకాంత్ రెండు తొడల్లో తూటాలు దూసుకుపోయాయి. వారిద్దరినీ మెరుగైన వైద్యం కోసం హెలికాప్టర్‌లో రాయ్‌పూర్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ప్రస్తుతం వారి పరిస్థితి నిలకడగా ఉందని పోలీసులు వెల్లడించారు. "మాకు ప్రాథమికంగా అందిన సమాచారం ప్రకారం.. ఈ ఎన్‌కౌంటర్‌లో 50 మంది దాకా నక్సల్స్ పాల్గొన్నారు. ఘటనాస్థలి నుంచి పరారైన వారి కోసం అడవుల్లో కూంబింగ్ ముమ్మరం చేశాం. చనిపోయిన మావోయిస్టుల మృతదేహాలను బేస్‌క్యాంపనకు తీసుకువచ్చే ఏర్పాట్లు చేస్తున్నాం. దట్టమైన అటవీ ప్రాంతం కావడంతో మృతదేహాల తరలింపు ఆలస్యమవుతోంది" అని బస్తర్ రీజియన్ ఐజీ పి.సుందర్‌రాజ్ విలేకరులకు తెలిపారు.



**తొలిసారి భారీ ప్రాణనష్టం**

నక్సల్స్ చరిత్రలోనే ఇది అతి భారీ ప్రాణనష్టంగా తెలంగాణకు చెందిన గ్రేహౌండ్స్ వర్గాలు చెబుతున్నాయి. గతంలో ఎక్కడ భారీ ఎన్‌కౌంటర్ జరిగినా.. గ్రేహౌండ్స్ ఉనికి ఉండేదని, మంగళవారం నాటి కాల్పుల్లో బీఎస్ఎఫ్, డీఆర్జీ మాత్రమే పాల్గొన్నట్లు వివరించాయి. "2016లో ఏవోబీలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 27 మంది మావోయిస్టులు చనిపోయారు. అంతకు ముందు గడ్చిరోలిలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 26 మంది నక్సల్స్ మృతిచెందారు" అని పేర్కొన్నాయి. ఛత్తీసగఢ్‌లో 2008లో జరిగిన ఎన్‌కౌంటర్ తర్వాత ఇదే అతిపెద్దదని సీఆర్పీఎఫ్ వర్గాలు చెబుతున్నాయి. ఎన్‌కౌంటర్‌లో మృతిచెందిన సిరిపెల్లి సుధాకర్ అలియాస్ శంకర్‌రావు స్వస్థలం జయశంకర్-భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని చల్లగరిగ గ్రామం. స్థానిక పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న సమయంలోనే.. పీపుల్స్‌వార్ గ్రూప్(ప్రస్తుతం మావోయిస్టు పార్టీ) సిద్ధాంతాలకు ఆకర్షితుడై.. సానుభూతిపరుడిగా పనిచేసేవారు. ఆయన తల్లిదండ్రులు సిరిపెల్లి ఓదెలు, రాజపోచమ్మ. ఓదెలు 15 ఏళ్ల క్రితం మృతిచెందారు. ఎన్‌కౌంటర్‌లో శంకర్‌రావు మృతి చెందినట్లు తెలిసిన రాజపోచమ్మ కన్నీరుమున్నీరవుతున్నారు. చల్లగరిగలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

**ఈ ఏడాది 79 మంది మృతి**

ఈ ఏడాది మావోయిస్టులకు ప్రతికూలంగా ఉన్నట్లు తాజా ఘటనలు చెబుతున్నాయి. మంగళవారం నాటి ఘటనతో కలిపి.. ఈ మూడున్నర నెలల్లో మహారాష్ట్ర-ఛత్తీసగఢ్, మహారాష్ట్ర-తెలంగాణ సరిహద్దుల్లో జరిగిన ఎన్‌కౌంటర్లలో 79 మంది మావోయిస్టులు చనిపోయారు. గడిచిన నెల వ్యవధిలోనే నక్సల్స్ తరఫున భారీ ప్రాణనష్టం(54 మంది) నమోదైంది. దండకారణ్యంలో మావోయిస్టులను గుర్తించేందుకు డీఆర్జీ, బీఎస్ఎఫ్, సీఆర్పీఎఫ్ బలగాలకు చెందిన 80 వేల మంది జవాన్లు జల్లెడపడుతున్నారు. ఈ నేపథ్యంలో రాబోయే రోజుల్లో మరిన్ని సంఘటనలు చోటుచేసుకునే ప్రమాదముందని ఆదివాసీలు బిక్కుబిక్కుమంటున్నారు.

**భద్రత బలగాలకు అమిత్ షా అభినందన**

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16: ఛత్తీసగఢ్‌లో మంగళవారం నక్సలైట్లకు వ్యతిరేకంగా విజయవంతమైన ఆపరేషన్ నిర్వహించినందుకు భద్రత బలగాలను కేంద్ర హోం మంత్రి అమిత్ షా అభినందించారు. నక్సలైట్ల సమస్య నుంచి ఛత్తీసగఢ్‌ను, దేశాన్ని విముక్తి చేసేందుకు మోదీ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

**సుమన మృతిపై అధికారిక ప్రకటన చేయని పోలీసులు**

ఆదిలాబాద్, ఏప్రిల్ 16: ఛత్తీసగడ్ ఎన్‌కౌంటర్‌లో ఆదిలాబాద్ జిల్లాకు చెందిన మావోయిస్టు దళ సభ్యురాలు, శంకర్‌రావు భార్య దాసర్వర్ సుమన అలియాస్ రజిత మృతిచెందినట్లు తెలుస్తోంది. అయితే.. జిల్లా పోలీసులు ఇంకా ధ్రువీకరించలేదు. బజార్‌హత్నూర్ మండలం దేద్రా గ్రామానికి చెందిన సుమన 30 ఏళ్ల క్రితం నక్సల్స్ ఉద్యమం పట్ల ఆకర్షితురాలయ్యారు. అలా అజ్ఞాతంలోకి వెళ్లిన ఆమె మళ్లీ స్వస్థలానికి తిరిగి రాలేదని తెలుస్తోంది. సుమనపై రూ.5 లక్షల రివార్డు ఉంది.

## పార్లమెంట్ ఎన్నికల్లో యువత

# సత్తా చాటాలి




మొదటి పేజీ తరువాయి...

ఎలా వచ్చాయని అన్నారు. త్వరలో జగదీశ్వర్ రెడ్డి జైలుకి వెళ్లడం ఖాయమన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలకు అనుగుణంగా నేరవేరుస్తున్న సంక్షేమ పథకాలతో పాటు పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ మేనిఫెస్టోను ప్రజలకు వివరించి భారీ మేజార్టీయే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిలు మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా నిలిచిన చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర సహకార నెరవేర్చిన సోని అమ్మకు మనమంతా రుణపడి ఉండాలని, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినట్లే.. కేంద్రంలో సైతం ఇండియా కూటమి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల కోసం పాలన అందిస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా వచ్చిన తనను ఆశీర్వదించాలని కోరారు. ఈ సమావేశంలో ఉమ్మడి నల్గొండ జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి, డిసిసి అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, కుంభం కీర్తి రెడ్డి, పంజాల రామాంజనేయులు గౌడ్, పోత్నక్ ప్రమోద్ కుమార్, తంగళ్ళపల్లి రవికుమార్, మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, బర్రె జహంగీర్, ఎంపీపీలు నరాల నిర్మల, నూతి రమేష్, జడ్పీటీసి వాకిటి పద్మ అనంతరెడ్డి, ఎలిమినేటి సురేష్, వివిధ మండలాల అధ్యక్షులు, పట్టణాల అధ్యక్షులు, భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్యే కుంభం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక

వలిగొండ ఏప్రిల్ 17 ప్రజాకలం: మండల పరిధిలోని ముద్దాపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఉప్పల్ రెడ్డి, వేములకొండ ఎంపిటిసి సామ రాంరెడ్డి, గత అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ లో చేరారు. మంగళవారం తిరిగి తన అనుచర గనంతో భారీ సంఖ్యలో భువనగిరి డాల్ఫిన్ హొటోల్‌లో ఆయన సుమారుగా 200 మందితో స్థానిక శాసన సభ్యులు కుంభం



అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఆయన పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నూతి రమేష్, జడ్పీటిసి వాకిటి పద్మా అనంత రెడ్డి, పాశం సత్తిరెడ్డి, కేశిరెడ్డి నీరజారెడ్డి, పల్లెర్ల సుధాకర్, పులిపలుపుల రాములు, వెంకట్ రెడ్డి, సామ చంద్రారెడ్డి, నూదిని నర్సింహా, సామ వెంకట్ రెడ్డి, గుర్రం కృష్ణ రెడ్డి, యాదిరెడ్డి, కొండాల్ రెడ్డి, యాదిరెడ్డి, లక్ష్మయ్య, ధర్మయ్య, లక్ష్మీ నరసింహ రెడ్డి, వెంకట్ రెడ్డి, కృష్ణ రెడ్డి, సామా ధర్మారెడ్డి, మదనా చారి, నవీన్, తదితరులు పాల్గొన్నారు.



## ముగ్గురు అభాగ్యులకు పునర్జన్మ కల్పించిన మర్రి శశాంక్ రెడ్డి



**మహేశ్వరం, ఏప్రిల్ 16, (ప్రజా కలం)**

రంగారెడ్డి జిల్లా బాలాపూర్ మండలం నాదర్గుల్ గ్రామ నివాసులు అబాకస్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ అడ్వైసర్స్ మర్రి శశాంక్ రెడ్డి ఆధ్వర్యంలో బాలాపూర్, కర్మాన్ఘట్ ప్రాంతంలో మతిస్థిమితం లేని ముగ్గురు అభాగ్యులు రోడ్డు పై మాసిన బట్టలతో, పెరిగిన జుట్టు, గడ్డంతో పడవేసిన వ్యర్థాలను తింటూన వారి దీనమైన స్థితిని రోజు ఆ ప్రాంతం నుండి ఆఫీస్ కి వెళ్తున్న మర్రి శశాంక్ రెడ్డి చూసి చలించిపోయి వారికి కొత్త జీవితాన్ని ప్రసాదించాలనే సంకల్పంతో మాతృదేవోభవ అనాధ ఆశ్రమం టీం సహాయంతో ముగ్గురు అభాగ్యులను చేరదీసి ఆశ్రమంలో చేర్పించారు. వారికి పెరిగిన జుట్టు, గడ్డాన్ని స్వయంగా తానే కత్తిరించి వారికి శుభ్రంగా స్నానాలు చేయించి కొత్తబట్టలను అందించి నూతన జీవితాన్ని ప్రసాదించడం జరిగింది. సమాజ సేవాలో భాగంగా ముగ్గురు అనాధలను చేరదీసి వారికి నూతన జీవితాని అందించడం చాల సంతోషంగా ఉందని ఇలాంటి వారికి భవిష్యత్తులో తనవంతు సహాయ సహకారములు ఉంటాయని మర్రి శశాంక్ రెడ్డి తెలిపారు.



## శ్రీరామనవమి వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు నీరటి రాజు ముదిరాజ్

### భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు

**శంషాబాద్, ఏప్రిల్ 16, (ప్రజా కలం)**

శంషాబాద్ మండల కేంద్రం నర్కుడ గ్రామంలో అమ్మపల్లి శ్రీ సీతా రామచంద్రస్వామి దేవస్థానం రేపు జరగబోయే శ్రీరామనవమి వేడుకల సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకుడు నీరటి రాజు ముదిరాజ్ స్థానిక నాయకులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. బుధవారం నాడు శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారామ కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. సీతారామ కళ్యాణం ఉత్సవానికి వచ్చే భక్తుల కోసం ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని నీరటి రాజు ముదిరాజ్ తెలిపారు. శ్రీ సీతారామ కళ్యాణోత్సవం వేడుకలకు భక్తుల అధిక సంఖ్యలో వచ్చి పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కళ్యాణం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కుమార్ యాదవ్, తొంట అశోక్ , హీరే కార్ శివాజీ ,సందనవేల్లి శ్రీనివాస్ , గుండాల విశ్వనాథం, మెండే కుమార్, బి గోపాల్, ఎన్ జంగయ్య, కే కిట్టు, పర్వతం బల్వంత్, లింగం శ్రీశైలం, ఎన్ శ్రీశైలం, ఎన్ మల్లేష్ లు పాల్గొన్నారు.



### జై కాంగ్రెస్,జైజై కాంగ్రెస్..

## హస్తం గుర్తుకే మన ఓటు..

### ఇంటింటికి ప్రచారంలో పాల్గొన్న ఎంపీ అభ్యర్థి శ్రీ.డాక్టర్.జి.రంజిత్ రెడ్డి కుటుంబ సభ్యులు.

శేర్లింగంపల్లి ప్రజా కలం న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 16 చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికలో భాగంగా హాఫీజ్ పెట్ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి.పూజిత జగదీశ్వర్ గౌడ్, ఎం.బి.సి డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ.జేరిపేటి జైపాల్, శ్రీ.డాక్టర్.జి.రంజిత్ రెడ్డి సోదరి ఇంటింటికి ప్రచారాన్ని నిర్వహించారు. ఈరోజు చందనగర్ డివిజన్ పరిధిలోని పిఏ నగర్ నందు డివిజన్ నాయకులు, అధ్యక్షులు, యువకులు, మహిళలతో కలిసి కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు తెలపాలని ప్రజలను కోరారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెన్ పార్టీకి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం మన సీఎం శ్రీ.ఏ.రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృదే ప్రధాన ఎజెండాగా ముందుకు సాగుతున్నారని, చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థిని గెలిపిస్తే నియోజకవర్గన్ని మరింత అభివృద్ధి చేసుకునే అవకాశం ఉందని ప్రజలను అభ్యర్థించారు.



## అత్యధిక మెజార్టీతో బూరను గెలిపించాలి

తుర్కపల్లి(ప్రజాకలం)

భువనగిరి బిజెపి ఎంపీ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని జిల్లా నాయకుడు రాఘవుల నరేందర్ అన్నారు మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంతో పాటు, మల్కాపురం గ్రామం లో భూత్ అధ్యక్షులు మేకల ప్రవీణ్ యాదవ్ ఆద్వర్యం లో భూత్ సంపార్క్ అభియాన్ కార్యక్రమం లో భాగంగా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది సంవత్సరలుగా మోడీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు బీజేపీ పార్టీ నీ గెలిపిస్తాయని, దేశం లో మోడీ గ్యారంటీ లో పైన మోడీ పాలనపైన రోజు రోజుకు ఆదరణ పెరుగుతుందని, కిసాన్ సమృద్ధి యోజన, ఉజ్వల గ్యాస్, ముద్ర లోన్స్, ఆయుష్మాన్ భారత్ ,స్ట్రీట్ వెండర్స్ కు చేస్తున్న ఆర్థిక సాయం వంటివి ప్రజల్లో మంచి ఆదరణ ఉంది అని అవేకాకుండ బీజేపీ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గతంలో ఎంపీ గా ఉన్నప్పుడు ప్రజలకు చేసిన సేవలు అదేవిధంగా మన జిల్లాకు ఎయిమ్స్ తీసుకు రగలిగాడని ఈ రెండు పరిణామాల తో భువనగిరి గడ్డ పైన బీజేపీ జెండా ఎగరటం ఖాయమని అన్నారు.. ఈ కార్యక్రమం లో మండల పార్టి అధ్యక్షులు శత్రు నాయక్ ,జిల్లా అధికార ప్రతినిధి మేకల



శ్రీనివాస్ యాదవ్ , మాజీ మండల అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల రమేష్, ఆకుల సైదులు ,జిల్లా నాయకుడు డొంకెన రాజు గౌడ్, కందుకూరి చిన్న చలమయ్య, మండల మహిళా మోర్చ అధ్యక్షురాలు మేకల లావణ్య, బి జె వై ఏం జిల్లా కార్యదర్శి మేకల పాండు యాదవ్, మండల బి జె వై ఏం ప్రధాన కార్యదర్శి భనోథ్ శ్రీకాంత్ నాయక్, మండల కిసాన్ మోర్చ ఉపాధ్యక్షులు పిడుగు లక్ష్మయ్య, ఎస్సీ మోర్చ మండల ఉపాధ్యక్షులు సొల్లేటి రాజు, మాజీ మైనార్టీ మోర్చ చాంద్ పాషా, రఘుల శేఖర్, మేకల ప్రసాద్, తొడేటి శ్రీనివాస్ ,కర్నె శ్రీకాంత్, సాకేత్ గౌడ్, కోదరి సాయికుమార్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు


## నీటి ఎద్దడి లేకుండా చూడాలి

తుర్కపల్లి(ప్రజాకలం)

మండలంలో నీటి ఎద్దడి రాకుండా అధికారులు వేసవికాలంలో తగిన చర్యలు తీసుకోవాలని మండల స్పెషల్ ఆఫీసర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జినుకల శ్యాంసుందర్ అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండలం దత్తాయపల్లి, దయ్యం బండ తండా గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా రెండు గ్రామాల్లో గ్రామ పంచాయతీల్లో వాటర్ కు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. అనంతరం మిషన్ భగీరథ వాటర్, బోర్ వాటర్ సప్లై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రెండు గ్రామాల్లో గ్రామపంచాయతీ బోర్లలో నూతన మోటార్లను వేయించడం జరిగిందని తెలిపారు. మండలంలో ఏ గ్రామంలోనైనా నీటి సమస్య ఉంటే వెంటనే అధికారులు సత్వరమే చర్యలు చేపట్టాలని గ్రామ స్పెషల్ ఆఫీసర్లు, పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు . ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మెహర్ సాయి, పంచాయితీ కార్యదర్శి లు నరసింహ, లాలయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు



### శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవమునకు
# ప్రభుత్వ విప్ కు ఆహ్వానం



ఎండపల్లి : ఏప్రిల్ 16 ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ఉమ్మడి వెల్గటూర్ మండల కేంద్రంలోని శ్రీరామ భక్తాంజనేయ ఆలయంలో బుధవారం 17వ తేదీ న జరగనున్న శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవమునకు రావలసిందిగా ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు ఆహ్వాన పత్రిక ను ఆలయ కమిటీ అధ్యక్షులు మేరుగు నరేష్ గౌడ్ ఆహ్వాన పత్రికను అందజేశారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు నాయకులు వెల్గటూర్ మాజీ సర్పంచ్ మేరుగు మురళి సందీప్ రెడ్డి గుమ్ముల వెంకటేష్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# మెట్పల్లి మెజిస్ట్రేట్ కు సన్మానం



మెట్ పల్లి, ఏప్రిల్ 16 (ప్రజాకలం ప్రతినిధి) :మెట్ పల్లి మున్సిపల్ మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు ఇంచార్జి జడ్జిగా కె పావని ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం సందర్భంగా మెట్ పల్లి న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి మాట్లాడుతూ బెంచ్ అండ్ బార్ మధ్య సంబంధాలు మంచిగా కొనసాగాలని మెజిస్ట్రేట్ ని కోరారు. మెజిస్ట్రేట్ కె పావని మాట్లాడుతూ బెంచ్ అండ్ బార్ మధ్య సంబంధాలు కొనసాగిస్తానని తెలిపారు. ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు అల్మాల రాంబాబు, ప్రధాన కార్యదర్శి తునికి వేణుగోపాల్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ మాధవి, మహిళా న్యాయవాదులు స్రవంతి, విజయలక్ష్మి ,వెంకట్ నర్సయ్య ,శ్రీనివాస్, వెంకటస్వామి, మోహన్ రెడ్డి ,నరసయ్య ,అశోక్ ,భూషణ్ ,సుదర్శన్ ,జగన్ ,లక్ష్మారెడ్డి ,వర్మ , రాంభూపాల్, శంకర్ రెడ్డి, భూమేశ్వర్, మహేష్ ,రాజారెడ్డి, శెట్టి లక్ష్మణ్, రాజేందర్, నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఆపరేషన్ నిర్వహణ సిబ్బందికి శిక్షణ



పెద్దపల్లి,ఏప్రిల్ 16:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) మాస్టర్ శిక్షకులచే విద్యుత్ ఆపరేషన్ నిర్వహణ సిబ్బందికి మండలంలోని రాఘవపూర్ విద్యుత్ శాఖ సమావేశ మందిరంలో విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ సుదర్శనం ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి హాజరై మాట్లాడుతూ ఉద్యోగులు భద్రత విషయాలలో చాలా జాగ్రత్త వహించాలని,వినియోగదారుల గౌరవిస్తూ వారికి సేవలను సత్వరమే అందించాలని కోరారు. పని విషయంలో అందరూ శిక్షణ తరగతులలో నైపుణ్యత పరిజ్ఞానాన్ని నేర్చుకోవాలని సూచించారు. అనంతరం వారు ఉద్యోగులందరితో భద్రత విషయాల గురించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని పలువురు విద్యుత్ అధికారులు,ఉద్యోగులు పాల్గొన్నారు.

# బేటీ బచావో-బేటీ పడావో పై అవగాహన



పెద్దపెల్లి,ఏప్రిల్16:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) మహిళలు,పిల్లల సంరక్షణ కోసం ఏర్పాటు చేసిన చట్టాలపై మహిళా సంఘాల సభ్యులు,వివో లు అవగాహన కలిగి ఉండాలని మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ స్వప్న అన్నారు. కల్వచర్ల గ్రామంలోని మహిళా సంఘాల వి.వో సమావేశంలో మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ స్వప్న పాల్గొని బేటి బచావో,బేటి పడావో కార్యక్రమంలో భాగంగా ప్రస్తుతం సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను, మహిళ హక్కులను వివరిస్తూ, అలాగే మహిళా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వి.ఓ ఎ.కనకలక్ష్మి,మహిళా సంఘాల సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీరు సమస్య పరిష్కరిస్తాము: మున్సిపల్ చైర్మన్

వనపర్తి జిల్లా ప్రతినిధి/ ఏప్రిల్ 16 / ప్రజా కలం న్యూస్ : వనపర్తి పట్టణంలోని ఆయా వార్డులోనెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరిస్తానని నూతన పుర చైర్మన్పుట్టపాకాల మహేష్ అన్నారు. మంగళవారం నీటి సమస్య పై పట్టణంలోని. విలేకరుల కాలనీ, జంగాలగుట్ట, లక్ష్మీనరసింహ కాలనీలలోకమిషనర్ పూర్ణచంద్రరావు, ఏ .ఈ. సాయి కిరణ్, మిషన్ భగీరథ ఏ .ఈ శివకుమార్, స్థానిక కౌన్సిలర్ విభూది నారాయణలతోకలిసి. పరిశీలించారు. త్వరలో సమస్యను తీరుస్తానని ఆయనకాలనీవాసులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వాటర్లైన్మాన్ అంజి, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.



# కలిసికట్టుగా పనిచేద్దాం.. జీవన్ రెడ్డిని గెలిపించికుందాం

## - కార్యకర్తల సమావేశంలో మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి



జగిత్యాల ఏప్రిల్ 16(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) : కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు అందరం కలిసికట్టుగా పనిచేసి నిజామాబాద్ ఎంపీగా తాటిపర్తి జీవన్ రెడ్డి ని గెలిపించుకు0ధమని జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. మంగళవారం జగిత్యాల పట్టణంలోని 47, 48 వార్డుల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించగా చైర్పర్సన్ జ్యోతి, మాజీ మున్సిపల్ చైర్మన్లు గిరి నాగభూషణం, తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి, కాంగ్రెస్ యువ నాయకులుతాటిపర్తి రామచంద్రారెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ జ్యోతి మాట్లాడుతూ త్వరలో జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో నిజామాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతి కార్యకర్త , జీవన్ రెడ్డికి అన్న, తమ్ముడిలాగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

జీవనన్న గళాన్ని పార్లమెంటులో వినిపించే విధంగా అలాగే నిజామాబాద్ పార్లమెంట్ ప్రజలకు సేవ చేసే విధంగా జీవన్ రెడ్డి గెలుపుకు మనమందరం కష్టపడి పనిచేయాలని జ్యోతి కోరారు. మాజీ మున్సిపల్ చైర్మన్లు గిరి నాగభూషణం , విజయలక్ష్మి లు మాట్లాడుతూ ఓడినా, గెలిచిన ప్రజల కష్టాల్లో పాలుపంచుకునే ప్రజనాయకుడు జీవన్ రెడ్డి అని కొనియాడారు. జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధిలో కీలకమైన పాత్ర పోషించారని, అలాగే ఎంపీగా గెలిపిస్తే నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలోని ప్రాంతాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తారని పేర్కొన్నారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త నేనే జీవన్ రెడ్డి అన్న మాదిరిగా పార్లమెంట్ ఎన్నికల్లో పనిచేసి జీవన్ రెడ్డి ని ఎంపీగా గెలిపించి ఢిల్లీకి పంపించాలని విజయలక్ష్మి, నాగభూషణం లు కోరారు. సమావేశంలో 47 ,48 వార్డు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరం ఓటేద్దాం

## - పెద్దపల్లి సహాయ రిటర్నింగ్ అధికారి బి.గంగయ్య
## - మే 13న జరిగే పోలింగ్ లో ప్రతి ఓటరు పాల్గొనాలి



పెద్దపల్లి,ఏప్రిల్ 16:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) లోక్ సభ ఎన్నికల పోలింగ్ లో ప్రతి ఒక్కరూ పాల్గొని ఓటు హక్కు వినియోగించుకోవాలని పెద్దపల్లి సహాయ రిటర్నింగ్ అధికారి బి.గంగయ్య తెలిపారు. మంగళవారం పెద్దపల్లి జిల్లాలో ఓటు ప్రాముఖ్యతను వివరిస్తూ నిర్వహించిన పలు స్వీప్ కార్యక్రమాలలో పెద్దపల్లి సహాయ రిటర్నింగ్ అధికారి బి.గంగయ్య పాల్గొన్నారు. సుల్తానాబాద్ మున్సిపాలిటీలో నిర్వహించిన ఓటర్ అవగాహన ర్యాలీ,పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల,ఐటిఐ కళాశాలలో నిర్వహించిన ఓటర్ అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్దపల్లి సహాయరిటర్నింగ్ అధికారి బి.గంగయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్క ఓటరు తప్పనిసరిగా పోలింగ్ లో పాల్గొనాలని,ప్రజలను చైతన్య పరిచేందుకు ఓటర్ అవగా హన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజా స్వామ్యం లో మన ఓటు హక్కుతో మన పాలకులకు ఎన్నుకోవడం జరుగుతుందని, మే13న జరిగే పోలింగ్ లో ప్రతి ఓటరు తప్పనిసరిగా పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు. బసంత్ నగర్ లోని కేశోరాం సిమెంట్ ఫ్యాక్టరీలో స్వీప్ ఆక్టివిటీస్ జిల్లా నోడల్ అధికారి,జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళకారులు ఓటు ప్రాముఖ్యతను వివరిస్తూ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో ఎంపీడీవో,మండల పంచాయతీ అధికారి ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులచే కళాజాత కార్యక్రమాన్ని నిర్వహించి ఓటు ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో స్వీప్ ఆక్టివిటీస్ జిల్లా నోడల్ అధికారి,జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్,సి.డి.పి.ఓలు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# కరాటే పోటీల్లో ఐపీఎస్ విద్యార్థుల ప్రతిభ




సుల్తానాబాద్,ఏప్రిల్ 16:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) మండల కేంద్రంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు సౌత్ ఇండియా కరాటే,కుంగ్ ఫు పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సాధించారు. ఈ నెల 14న హైదరాబాదులో జరిగిన సౌత్ ఇండియా కరాటే, కుంగ్ ఫు చాంపియన్ షిప్ పోటీల్లో జి హర్షవర్ధన్ కట,స్పారింగ్ విభాగంలో బంగారు పథకం సాధించగా జి రిషి వర్ధన్,ఎం శ్రీహాన్,పి అభిరామ్ కట,స్పారింగ్ విభాగంలో బంగారు పతకాలు సాధించారు. ఐపీఎస్ పాఠశాల డైరెక్టర్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరాటే వలన మంచి క్రమశిక్షణ ఏర్పడుతుందని తమ స్వీయ రక్షణకు,ఆత్మ రక్షణకు కరాటే ఇంతగానో దోవతో పడుతుందని,అదేవిధంగా త్వరలో కరాటే సమ్మర్ క్యాంపు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆసక్తిగల విద్యార్థులు ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో సంప్రదించాలని అన్నారు.

# మదర్ థెరిస్సాలో వైభవంగా శ్రీరామనవమి వేడుకలు

## - విద్యార్థుల్లో ఉట్టిపడ్డ ఆధ్యాత్మిక శోభ



పెద్దపల్లి,ఏప్రిల్16:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) మథర్ థెరిస్సా ఇంజినీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో శ్రీరామనవమి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మామిడాకులు,అరటి తోరణాలతో కళాశాలను సుందరంగా అలంకరించారు. ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్ జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. విభాగ అధిపతి బూర్ల శ్రీనివాస్, రమేష్,వంశీ,పద్మ తదితరులు శ్రీసీతారామాంజనేయ లక్ష్మన సహిత విగ్రహాలను కంప్యూటర్ సైన్స్ శాఖ నుండి మంగళవాయిధ్యాల నడుమ తోడుకొనివచ్చి కళాశాల మేనేజీమెంటు ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం కన్నులపండువగా జరిపించారు. రకరకాల ప్రసాదాలను శ్రీసీతారాముల వారికి నైవేద్యంగా సమర్పించారు. అనంతరం కళాశాల డైరెక్టర్ అడవల్లి నవత మాట్లాడుతూ క్రోధినామ సంవత్సరంలో వచ్చిన శ్రీరామనవమి ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షను వెలిబుచ్చారు. కళ్యాణ వేడుకల్లో విద్యార్థులు పాల్గొని ఆద్యాత్మిక శోభను రెట్టింపు చేశారు. రాములవారి నామస్మరణలో తన్మయత్వాన్ని పొందారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల సిబ్బంది శ్రీధర్,సవిత,రేణుక,కిశోర్, షబానాబేగం,హిమబిందు, స్వాతి,రాకేశ్,భూమలింగం, శశికాంత్,నవ్య,ఫాతిమా, తిరుమల,భువన,చంద్రమౌళి, సంతోష్,ఏజాజ్, అధ్యాపకులు,తదితరులు పాల్గొన్నారు.

# ఐపీఎస్ గా సెలెక్ట్ అయిన రావూరి సాయి అలేఖ్య

## శుభాకాంక్షలు తెలియజేసిన మధిర సర్కిల్ ఇన్స్పెక్టర్ మధు, టౌన్ ఎస్ఐ సంధ్య మరియు పోలీస్ సిబ్బంది

మధిర ఏప్రిల్ 16( ప్రజా కలం ప్రతినిధి) యూపీఎస్సీ సివిల్స్ ఫలితాలలో టౌన్ పోలీస్ స్టేషన్ నందు పనిచేస్తున్న హెడ్ కానిస్టేబుల్ రావూరి ప్రకాషరావు కుమార్తె రావూరి సాయి అలేఖ్య ఐపీఎస్ గా సెలెక్ట్ అయ్యారు. బోనకల్ మండలం ఎల్ గోవిందపురం గ్రామానికి చెందిన రావూరి సాయి అలేఖ్య చిన్నతనం నుండే ఐపీఎస్ కావాలని పట్టుదలతో తల్లిదండ్రుల సహకారంతో ఆల్ ఇండియా లెవెల్ లో 938వ ర్యాంక్ సాధించి ఐపీఎస్ గా సెలెక్ట్ అయ్యారు. కేంద్ర ప్రభుత్వంలోని వివిధ శాఖల్లో 1105 ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ వంటి పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చిన విషయం తెలిసిందే. గతేడాది మే 28న ప్రిలిమ్స్ నిర్వహించారు. ప్రిలిమినరీ పరీక్షను క్లియర్ చేసిన వారికి సెప్టెంబర్ 15, 16, 17, 23, 24 తేదీల్లో రెండు షిఫ్టుల్లో మెయిన్స్ పరీక్ష నిర్వహించి.. డిసెంబర్ 8న మెయిన్స్ ఫలితాలు విడుదల చేశారు. మెయిన్స్లో సత్తా చాటిన వారికి జనవరి 2, ఏప్రిల్ 9 మధ్య వివిధ దశల్లో పర్సనల్ ఇంటర్వ్యూలు నిర్వహించి తాజాగా తుది ఫలితాలు ప్రకటించారు. ఐపీఎస్ గా సెలెక్ట్ అయినా రావూరి సాయి అలేఖ్య కు మధిర సర్కిల్ ఇన్స్పెక్టర్ మధు, టౌన్ ఎస్ఐ సంధ్య మరియు పోలీస్ సిబ్బంది అభినందనలు తెలియజేశారు.






## మధిర లక్కీ టవర్ అపార్ట్మెంట్ లో
# అగ్ని ప్రమాదాలపై అవగాహన సదస్సు

మధిర ఏప్రిల్ 16 ( ప్రజా కలం ప్రతినిధి )మధిర అగ్ని ప్రమాదాలు నివారణ పై అవగాహనలో భాగంగా మధిర పట్టణంలోని లక్కీ టవర్ అపార్ట్మెంట్ ఆవరణలో ఈ రోజు అగ్ని ప్రమాదాలపై అగ్ని మాపక శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. అగ్ని ప్రమాదం జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది రాంబాబు, నాగేశ్వరరావు, రామిరెడ్డి, చెన్నారావు పాల్గొన్నారు.



# ప్రశాంతంగా నామినేషన్ల స్వీకరణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

## పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ - రిటర్నింగ్ అధికారి కార్యాలయం వద్ద మూడంచెల భద్రత వ్యవస్థ
## సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నామినేషన్ల నేపథ్యంలో చేయాల్సిన ఏర్పాట్లను సీపీ,డీసీపీ లతో కలిసి పరిశీలించిన జిల్లా కలెక్టర్





పెద్దపల్లి,ఏప్రిల్ 16:లోక్ సభ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్,డీసీపీ ఎం.చేతన లతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ గేట్ నుంచి రిటర్నింగ్ అధికారి చాంబర్ వరకు కల్పించాల్సిన భద్రతను పరిశీలించారు. అంతకు ముందు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ చాంబర్ లో లోక్ సభ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్,డీసీపీ ఎం.చేతన లతో కలిసి చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 వరకు జరుగుతుందని,భారత ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం పోటీ చేసే అభ్యర్థుల నామినేషన్ స్వీకరణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసి సన్నద్ధంగా ఉన్నామని,నామినేషన్ వేసే అభ్యర్థులను పూర్తి సౌకర్యాలతో రిసీవ్ చేసుకునేందుకు,నామినేషన్ పత్రాలను జాగ్రత్తగా తీసుకునే విధంగా సన్నద్ధంగా ఉన్నామని అన్నారు. నామినేషన్ల స్వీకరణ తర్వాత నామినేషన్ల స్క్రూటినీ ప్రక్రియ,ఉపసంహరణ గడువు ముగిసిన తర్వాత పోటీ చేసే అభ్యర్థుల ప్రకటన,స్వతంత్ర అభ్యర్థులకు గుర్తుల కేటాయింపుకు పూర్తిస్థాయిలో సన్నద్ధంగా ఉన్నామని అన్నారు. ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకొని వస్తే వారి నామినేషన్ దాఖలు ప్రక్రియ త్వరగా ముగుస్తుందని,సజావుగా ప్రశాంత వాతావరణంలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ చేపట్టేందుకు సన్నద్ధంగా ఉన్నామని కలెక్టర్ తెలిపారు.

**నామినేషన్ స్వీకరణ వద్ద మూడంచెల భద్రత**
**- రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్**

నామినేషన్ స్వీకరణ ప్రక్రియ జరిగే సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని రిటర్నింగ్ అధికారి కార్యాలయం వద్ద మూడంచెల భద్రత వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ గేటు వద్ద పోలీస్ అధికారులు మొదటి దశలో,ఆర్మ్ ఫోర్స్ తో రెండవ దశలో,రిటర్నింగ్ అధికారి చాంబర్ వద్ద పారా మిలటరీ ఫోర్స్ తో మూడవ దశ భద్రత ఉంటుందని తెలిపారు. నామినేషన్ వేసే సమయంలో ర్యాలీ నిర్వహించే అభ్యర్థులు ముందస్తుగా సువిధా యాప్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని,ఫస్ట్ కమ్ ఫస్ట్ సర్వ్ విధానంతో ర్యాలీలకు అనుమతి ఇచ్చి,అవసరమైన భద్రత కల్పిస్తామని అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ వద్ద ఎంట్రీ,ఎగ్జిట్ వేర్వేరు పాయింట్లు ఏర్పాటు చేశామని,ఎగ్జిట్ పాయింట్ వద్ద వాహనాల పార్కింగ్ సౌకర్యం కల్పించామని, నామినేషన్ దాఖలు ప్రక్రియ సజావుగా సాగేందుకు అభ్యర్థులు సైతం తమ వంతు సహకారం అందించాలని పోలీస్ కమిషనర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ క్రిష్ణ,సీఐ క్రిష్ణ,తహసిల్దార్ రాజ్ కుమార్,కలెక్టరేట్ ఏ.ఓ. శ్రీనివాస్,సంబంధిత పోలీస్, రెవెన్యూ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధి పనులు పూర్తి చేయాలి



## - జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

పెద్దపల్లి,ఏప్రిల్ 16:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) పాఠశాల అభివృద్ధి పనుల ప్రతిపాదనలను అమ్మ ఆదర్శ కమిటీలు త్వరితగతిన రూపొందించి పనులను మే15లోగా పూర్తి చేయాలనీ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా పాఠశాల అభివృద్ధి పనులపై మండల సమాఖ్య సంఘాలు,సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో ఉన్న 516 ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీలను ఏర్పాటు చేశామని,వీటిలో ఇప్పటి వరకు 182 పాఠశాలల్లో అభివృద్ధి పనుల ప్రతిపాదనలు మాత్రమే సిద్ధం చేశారని,చేపట్టాల్సిన పనులు గుర్తించి వెంటనే వాటి ప్రతిపాదనలు రూపొందించాలని కలెక్టర్ అన్నారు.పాఠశాల అభివృద్ధి పనుల గ్రౌండింగ్ పై సైతం ప్రత్యేక శ్రద్ధ వహించాలని,పాఠశాలల అభివృద్ధి కోసం రూపొందించిన ప్రతిపాదనలో 25 శాతం నిధులు ముందస్తుగా అమ్మ ఆదర్శ పాఠశాలలకు మంజూరు చేయడం జరుగుతుందని,వీటిని వినియోగించుకొని పనులు వెంటనే గ్రౌండ్ చేయాలని,పనులు రికార్డ్ చేసిన వారం రోజులలో బిల్లులు చెల్లించేలా ఏర్పాట్లు చేశామని, నిధులకు ఎటువంటి ఇబ్బంది లేనందున పాఠశాల అభివృద్ధి పనులు అత్యంత ప్రాధాన్యతతో సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.ప్రభుత్వ పాఠశాలకు అవసరమైన ఎలక్ట్రికల్ వస్తువులు,ఇతర చిన్న,చిన్న పనులు వెంటనే పూర్తి చేయాలని,వాటికి అవసరమైన నిధులు వెంటనే విడుదల చేయడం జరుగుతు ందని కలెక్టర్ తెలిపారు.ప్రతి పాఠశాల వద్ద 25 వేల రూపాయల ఎమర్జెన్సీ ఫండ్ ఉంటుందని,వీటిని అమ్మ ఆదర్శ కమిటీ సభ్యుల తీర్మానంచే వినియోగించుకోవచ్చని, ఎటువంటి ప్రతిపాదనలు,రికార్డులు అవసరం లేదని అన్నారు.25 వేల నుంచి లక్ష రూపాయలు ఖర్చు పనులను స్థానిక ఎంపిడిఓ,లక్షకు పైగా ఖర్చుతో కూడుకున్న పనులను జిల్లా స్థాయిలో పర్యవేక్షిస్తారని కలెక్టర్ తెలిపారు.ప్రతి మండలంలో ఉన్న మండల సమాఖ్య సంఘం ఆ మండల పరిధిలో ఉన్న పాఠశాలల అభివృద్ధి పనులపై రివ్యూ నిర్వహించాలని,ప్రతి పాఠశాలలో రూపొందించిన అభివృద్ధి పనుల ప్రతిపాదనలను స్క్రూటినీ చేయాలని, పనుల ప్రతిపాదనలను ఫైనల్ చేసిన తర్వాత 25 శాతం నిధులు ముందస్తుగా మంజూరు చేయడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పిస్తున్నామని, పాఠశాలలు పునః ప్రారంభానికి ముందే తప్పనిసరిగా బాలికల టాయిలెట్లు,బాలుర టాయిలెట్లు,త్రాగు నీటి సరఫరా,తరగతి గదిలో ఉన్న మైనర్ రిపేర్లను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు.ప్రతి ప్రభుత్వ పాఠశాలను సంబంధిత అమ్మ ఆదర్శ కమిటీలు క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన మౌళిక వసతుల కల్పన పనులను గుర్తించాలని,వాటికి ప్రతిపాదనలు రూపొందించి మే15 నాటికి పనులు పూర్తయ్యే విధంగా ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.మహిళా సంఘాలు ప్రత్యేక శ్రద్ధ కనబరిచి పాఠశాల అభివృద్ధి పనులు నాణ్యతతో జరిగేలా చూడాలని,మన పిల్లలు చదువుకునే పాఠశాలలో అత్యంత శ్రద్ధ వహించి మౌళిక వసతుల కల్పన పనులు సకాలంలో పూర్తయ్యే విధంగా చూడాలని కలెక్టర్ కోరారు.ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ పాఠ్యాంశాలు బోధిస్తున్నామని,పేరెంట్ టీచర్స్ మీటింగ్, విద్యార్థులను క్రీడలలో చదువులో ప్రోత్సహించడం,సైన్స్ ఫెయిర్ నిర్వహణ,టిఎల్ఎం ద్వారా విద్యా బోధన వంటి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని అన్నారు.ప్రైవేటు పాఠశాల కంటే నైపుణ్యం అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్నారని,ప్రభుత్వం కూడా ప్రైవేట్ కు దీటుగా వసతులు కల్పనకు చర్యలు తీసుకుంటుందని,ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను పంపాలని,ప్రభుత్వ పాఠశాలల్లో కావాల్సిన మార్పులపై ఫీడ్ బ్యాక్ అందించాలని అన్నారు.ఈ సమావేశంలో జెడ్పీ సి.ఈ.ఓ నరేందర్,జిల్లా విద్యాశాఖ అధికారి డి. మాధవి,డిఆర్డిఓ రవీందర్,ఈ. ఈ.పి.ఆర్,జిల్లా మహిళా సమాఖ్య ప్రెసిడెంట్ సరస్వతి,మండల సమాఖ్య సభ్యులు,మహిళా సంఘ సభ్యులు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రంగస్థల నాటకానికి కేరాఫ్ మధిర

మధిర ఏప్రిల్ 16( ప్రజా కలం ప్రతినిధి )మధిర కళారంగానికి వన్నెతెచ్చిన కళాకారుడు కురిసేటి..ఏకపాత్రానయంలో అతనకు అతనే సాటి.భీముడు,





దుర్యోధనుడు, మాయల ఫకీర్ లాంటి పాత్రలో ప్రేక్షకులను అలరించి మెప్పించిన నటుడు రిటైర్డ్ ఎస్ఐ కురిసేటి సత్యనారాయణ. వృత్తి పోలీస్ అయిన కలల కోసం ప్రజల కోసం పరితపించే కళాకారుడు కురిసేటి ఒకపక్క ఉద్యోగం మరోపక్క తన గంభీరమైన స్వరముతో నటనతో ప్రజలను మెప్పించేవారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో రంగస్థలం నాటక రంగానికి కేరాఫ్ అడ్రస్ గా మధిర నిలిచింది. రంగస్థలం కళాకారుల సమాఖ్య అధ్యక్షులుగా పుతుంబాక కృష్ణ ప్రసాద్ సేవలు మరువలేనివి. మధిర కేంద్రంగా రంగస్థలం నాటక కేంద్రాన్ని ఏర్పాటు చేసి ఎంతోమంది రంగస్థలం కళాకారులను తయారు చేసి మధిర ప్రాంతానికి వన్నెతెచ్చిన రంగస్థల కళాకారులు ఎంతోమంది ఉన్నారు. నేడు తెలుగు నాటక రంగ దినోత్సవ సందర్భంగా రంగస్థలం కళాకారులు అందరికీ శుభాకాంక్షలు.

### అంబేద్కర్ జయంతిని విజయవంతం చేసిన

## ప్రతిఒక్కరికి ధన్యవాదాలు

### - హమాలీ కార్మికుల ముఠామేస్త్రి గొడ్ల కిసింది..

ఖమ్మం /తల్లాడ ఏప్రిల్ 16( ప్రజా కలం న్యూస్) : తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో ఇటీవల జరిగిన అంబేద్కర్ 133వ జయంతిని విజయవంతం చేసిన ప్రతిఒక్క కార్మికుడికి, గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు హమాలీ కార్మికుల అన్నారుగూడెం ముఠామేస్త్రి గొడ్ల కిసింది అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ జయంతి వేడుకలకు తమ కార్మికులు ఆర్థిక సాయంతో పాటు నిత్యం అందుబాటులో ఉండి సహాయ సహకారాలు అందించారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్క హమాలి కార్మికుడికి ఆయన పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.



అదేవిధంగా వీటన్నిటికీ ఆర్థికంగా సహకరించిన హమాలి కార్మికులతో పాటు ముఠామేస్త్రి కి గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హమాలి కార్మికులు.. జి.బాబు, ఇ. బాబు సూరి, రంగ,నరసింహారావు, జన్ని , యాకోబు,లక్ష్మయ్య, రాములు, కృష్ణ, ప్రసాద్,నరేష్ ఇ.నాగేశ్వరరావు అబ్బాసు, మనోజ్,సంజీవరావు చిన్న నరసింహారావు తిరుపతిరావు కె.వెంకటి, జి.రవి, జనార్ధన్ ఇసనపల్లి వెంకటి, ఇసనపల్లి లోకయ్య, ఇసనపల్లి బాబు రాకేష్,పాపారావు సునీల్ తదితరులు పాల్గొన్నారు

## వనపర్తి ఆర్టీసీ డిపోకు మరో 26 కొత్త బస్సులు మంజూరు చేయండి

### ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తో రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ చిన్నారెడ్డి భేటీ

వనపర్తి జిల్లా ప్రతినిధి/ ఏప్రిల్ 16/ ప్రజా కలం న్యూస్:వనపర్తి ఆర్టీసీ డిపోకు మరో 26 కొత్త బస్సులు మంజూరు చేయాలని కోరుతూ రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ చిన్నారెడ్డి ఆర్టీసీ ఎండికి లేఖ రాశారు.ఈ మేరకు మంగళవారం



ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తో రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ చిన్నారెడ్డి బస్ భవన్ లో సమావేశమయ్యారుప్రజా రవాణాలో వనపర్తి ఆర్టీసీ డిపోకు గొప్ప పేరు ప్రఖ్యాతులు ఉన్నాయని, తెలంగాణ రాష్ట్రంలోనే అతి పురాతన ఆర్టీసీ డిపోగా వనపర్తికి ఖ్యాతి ఉందని చిన్నారెడ్డి పేర్కొన్నారు.నిజాం నవాబుల కాలంలోనే వనపర్తిలో ఆర్టీసీ డిపో ఏర్పాటు అయిందని, వనపర్తి ఆర్టీసీ డిపోకు కొత్తగా మరో 26 బస్సులు మంజూరు చేయాలని చిన్నారెడ్డి ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ని కోరారు. అందుకు ఆర్టీసీ ఎండీ సానుకూలంగా స్పందించారు.వనపర్తి పాత బస్టాండ్ ప్రాంతాన్ని అభివృద్ధి పర్చి వాణిజ్య పరంగా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించాలని కూడా చిన్నారెడ్డి ఆర్టీసీ ఎండీ ని కోరారు. దీంతో ఆర్టీసీ కి ఆదాయం రావడంతో పాటు వనపర్తి పట్టణ ప్రజలకు వ్యాపార పరంగా లాభం చేకూరుతుందని చిన్నారెడ్డి అభిప్రాయ పడ్డారు. దీనికి కూడా ఆర్టీసీ ఎండీ సానుకూలంగా స్పందించారని చిన్నారెడ్డి తెలిపారు..

### గ్రామపంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యం..

# గడ్డివాముల దగ్ధం

### ఆందోళనలో రైతులు - రూ: 50వేల ఆస్తి నష్టం

### కరువు కాలంలో పశువుల మేత అగ్గిపాలు





పాలేరు ఏప్రిల్ 16(ప్రజా కలం న్యూస్) కూసుమంచి మండల పరిధిలోని మంగళవారం గైగోలపల్లి గ్రామ పంచాయతీలోని ఉడుతల గూడెం హేబిటేషన్లో సోమవారం జరిగిన అగ్ని ప్రమాదంలో 400 గడ్డి మోపు దిండ్లు అగ్గిపాలయ్యాయి వివరాల్లోకొస్తే మండలంలోని గైగోల్లపల్లి గ్రామపంచాయతీలో ఉడతల గూడెం డబల్ బెడ్ రూమ్ పక్కన రైతులు జాల మోహన్రావు 200 గడ్డిమోపులు కంబాల పద్మ 150 గడ్డిమోపులు బెల్లి పరమేష్ 50 గడ్డిమోపులు వేసుకున్నారు. పక్కన గ్రామపంచాయతీ సిబ్బంది చెత్తను గత నాలుగు రోజుల నుండి నిలువ చేసి దానిని డంపింగ్ యార్డ్ కు తరలించకుండా పంచాయతీ సిబ్బంది సోమవారం ఉదయం 11 గంటల సమయంలో నిప్పంటించగా 12 గంటల టైం వరకు పక్కనే ఉన్న గడ్డిమోపులకు అంటుకొని దగ్ధమయ్యాయి అని రైతులు తెలుపుతున్నారు. అగ్ని ప్రమాదం జరిగిన సమయంలో స్థానికంగా రైతులు కొంత సమయం మంటలు ఆర్పే ప్రయత్నం చేస్తూ ఫైర్ స్టేషన్కు సమాచారం అందించగా 12:30కు ఫైర్ సిబ్బంది మంటలు ఆర్పే ప్రయత్నం చేయగా ఫలితం లేక ముగ్గురుకు రైతుల లకు చెందిన గడ్డిమోపులు దగ్ధమయ్యాయి గ్రామపంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యం వల్లనే తమ గడ్డి అగ్గిపాలు అయిందని స్థానిక రైతులు జాలమోహన్రావు కంబాల పద్మ బెల్లి పరమేష్ తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

జాలమోహన్రావు గడ్డి కొరకు పక్క గ్రామంలోకి వెళ్లి ఒక్కొక్క మోపు రూ 100చొప్పున కొనుగోలు చేసి అదనంగా ట్రాక్టర్ కిరాయిలు కూలీల వేతనాలు తో 200 మోపులు కొనుగోలు చేశానని తెలిపారు .ప్రతి గ్రామంలో గడ్డిమోపు వంద రూపాయల ధర పలకటం తో రైతులు పశువుల మేతను ఎంతో జాగ్రత్తగా వాడుకుంటున్నట్లు తెలుపుతున్నారు. గైగోల్లపల్లి పంచాయతీ తమకు పరిహారం అందించాలని కోరుతున్నారు.

## బిజెపి బూత్ అధ్యక్షుల విస్తృత స్థాయి సమావేశం


### - వనపర్తి జిల్లా అధ్యక్షుడు డి నారాయణ

వనపర్తి జిల్లా ప్రతినిధి/ ఏప్రిల్ 16/ ప్రజా కలం న్యూస్ :పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా వనపర్తి పట్టణ బిజెపి అధ్యక్షులు బచ్చురాము అధ్యక్షతన ఏర్పాటు చేసిన బిజెపి కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్య అతిథులుగా వనపర్తి జిల్లా అధ్యక్షులు నారాయణ జిల్లా పరిషత్ చైర్మన్ లోక్నాథ్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రామన్ గౌడ్ పార్లమెంట్ ప్రవీణ్ అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్ రాష్ట్ర ఓబీసీ మోర్చా నాయకులు శ్రీశైలంపాల్గొన్న ప్రపంచం మొత్తం విశ్వ గురువు పిలవబడే నరేంద్ర మోడీ మూడోసారి ప్రధానమంత్రి అవుతారన్నారు. ఉద్యోగ అవకాశాలు వస్తాయన్నారు. అదే విధంగా మన దేశం పైకి టెర్రరిస్టులు ఇతర దేశాల అక్రమ చొరబాటుదారులు మన దేశంలోకి రావాలని ఆలోచన చేస్తేనే సగం భయపడే స్థాయికి నరేంద్ర మోడీ మన దేశ భద్రత ను అంతలా పటిష్టం చేశా రన్నారు.దేశవ్యాప్తంగా ఉన్న చిన్న సన్నకారు రైతులకు ఆర్థిక సాయం అందించేందుకు సంవత్సరానికి



6000 రూపాయలు నేరుగా రైతుల ఖాతాల్లో వేస్తున్నారు.వందే భారత్ రైలు తీసుకొ చ్చారన్నారు.విశ్వవిద్యాలయాలు సంఖ్య పెరిగిందన్నారు అలాగే పరిశ్రమలు వచ్చా యన్నారు500 ఏళ్ల నుంచి నిర్మాణం కానీ అయోధ్య రామాలయం ప్రధాని మోడీ నిర్మించారన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కుమారస్వామి, సుమిత్రమ్మ, పట్టణ ప్రధాన కార్యదర్శి రాయన్న, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొమ్మ శామ్యూల్, జిల్లా అధ్యక్షులు రాజశేఖర్, జిల్లా ఐటీ సెల్ కన్వీన ర్ విజయ్ కుమార్, మహిళా మోర్చా మాజీ జిల్లా అధ్యక్షురాలు కల్పన, పద్మమ్మ, వనపర్తి పట్టణ బూతు అధ్యక్షులు ఇన్చార్జిలు, మరియు నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్తను పరామర్శించిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి చిన్నారెడ్డి



వనపర్తి జిల్లా ప్రతినిధి / ఏప్రిల్ 16/ ప్రజా కలం న్యూస్ : వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని ఘన పూర్ మండలం మామిడిమాడ గ్రామానికి చెందిన సలీం సోదరుడు అలీం కుమారుడు ఇంతియాజ్ రెండు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హైదరాబాద్ కాచిగూడ లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలియగానే రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ చిన్నారెడ్డి మంగళవారం పరామర్శించారు.ఇంతియాజ్ ఆరోగ్య పరిస్థితిని చిన్నారెడ్డి డాక్టర్స్ ను అడిగి తెలుసు కున్నారు. ప్రమాదం జరిగిన తీరును సలీం వివరించారు. ఇంతియాజ్ త్వరలోనే కోలుకోవాలని చిన్నారెడ్డి ఆకాంక్షించారు..

## ప్రింటింగ్ ప్రెస్, కళ్యాణ మండపం యజమానులతో తహసీల్దార్ మీటింగ్



మధిర ఏప్రిల్ 16( ప్రజా కలం ప్రతినిధి) మధిర రానున్న పార్లమెంట్ ఎలక్షన్ లో ఎలక్షన్ కమిషన్ నిబంధనల ప్రకారం పార్లమెంటు ఎన్నికల్లో నిలిచిన అభ్యర్థులకు ప్రింటింగ్ పనులు చేయాలని మధిర తహసిల్దార్ వి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ప్రింటింగ్ వేసిన కరపత్రాలు, పోస్టర్లు పై తప్పనిసరిగా ప్రతుల సంఖ్య, ప్రింటింగ్ ప్రెస్ పేరు, సెల్ నెంబరు, ప్రచురనకర్తల పేర్లు ఉండాలన్నారు. ప్రింటింగ్ వేసిన అనంతరం వాటిని తాసిల్దార్ కార్యాలయం నందు సమర్పించాలని కోరారు. మధిర పట్టణంలో ఉన్న కళ్యాణ మండపాలు నందు అనుమతి లేకుండా ఎవరు సభలు, సమావేశాలు నిర్వహించ చూడదని పేర్కొన్నారు. మే 13 వరకు ఎవరైనా కళ్యాణ మండపముల నందు సభలు, సమావేశాలు నిర్వహించాలనుకుంటే తహసిల్దార్ కార్యాలయం నందు అనుమతి తీసుకోవాలని కోరారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా వ్యవహరిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తాసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మధిర పట్టణంలోని ప్రింటింగ్ ప్రెస్ యాజమానులు, కళ్యాణ మండప యజమానులు పాల్గొన్నారు.

### మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కందుకూరి వీరేశలింగం పంతులు జయంతి వేడుకలు





మధిర ఏప్రిల్ 16( ప్రజా కలం ప్రతినిధి ) స్విమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కందుకూరి వీరేశలింగం పంతులు జయంతి వేడుకను అసోసియేషన్ అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి కమిటీ సభ్యుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు.అనంతరం పల్లపోతు ప్రసాద్ రావు,ఇన్ స్టైల్ రాము, గండూరి రాంబాబు మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలన కోసం ఉద్యమించిన గొప్ప సంఘ సంస్కర్త మూఢనమ్మకాలపై యుద్ధం ప్రకటిం చిన కలియుగ యోధుడు కందుకూరి వీరేశలింగం పంతులు అని బ్రిటిష్ పాలనలో బాల్య వివాహాలు నిర్మూలనకు పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టారని, అనేక సామాజిక సంస్కరణల్లో కూడా పాలుపంచుకున్నారు. సాంఘిక దురాచారాలను నిర్మూలించేందుకు శక్తివంచన లేకుండా ఆయన కృషి చేసిన గొప్ప మహనీయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో పల్లపోతు ప్రసాద్ రావు,గండూరి రాంబాబు,సతీష్ కుమార్,ఇన్ స్టైల్ రాము, బజాజ్ సాంబి రెడ్డి,శీలం శ్రీనివాస్ రెడ్డి, సముద్రాల ఉపేందర్ రావు, టైలర్ అప్పారావు, అంకమరావు, మందపల్లి రాంబాబు, సైదులు,శీలం వెంకటేశ్వర్ రెడ్డి, కూ రపాటి నరేంద్ర, హానీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## కన్న తల్లికి అన్నం పెట్టని

# కసాయి కొడుకులు

### కన్న కొడుకులే అనాదగా చేశారని తల్లి ఆవేదన

వనపర్తి జిల్లా ప్రతినిధి/ ఏప్రిల్16/ ప్రజా కలం న్యూస్ :

పిల్లలను కని పెంచిన తల్లికే... ఇప్పుడు అన్నం కరవైంది. తను తినకపోయినా పిల్లలకు పెట్టి. పెద్ద చేసింది. అలాంటి అమ్మకు ఓ ముగ్గురు కొడుకులు ఉండి కూడా 25 రోజుల నుంచి అన్నం పెట్టడం లేదు. ఆ తల్లి ఆకలితో అలమటించి.చివరకు బస్టాండ్ ను ఆశ్రయించింది. ఈ ఘటన వనపర్తి జిల్లాలో చోటు చేసుకుంది.వనపర్తి జిల్లా వీపనగండ్ల మండల కేంద్రానికి చెందిన బాలమ్మకు ముగ్గురు కుమారులు ఉన్నారు. భర్త లచ్చగౌడ్ కొన్నేళ్ల క్రితం మృతి చెందడంతో కుమారులు ఒక్కొక్క నెల తల్లి పోషణ చూసుకుంటామని ఒప్పందం చేసుకున్నారు.ముగ్గురు కొడుకుల ఆస్తులు తీసుకొని అన్నం పెట్టని కుమారులపై గ్రామ పెద్దలు తిరుగుబాటు చేస్తున్నారు.ఉన్నదంతా ఊడ్చిపెట్టిన తనను. వయసు డిగిన వేళ.కనికరం కూడా లేకుండా కన్న కొడుకులే అనాదిగా చేశారని ఆవేదన చెందుతుంది.గ్రామంలో మనసును మెలిపెట్టే ఈ ఘటన.వనపర్తి జిల్లా వీపనగండ్ల మండల కేంద్రంలో మంగళవారం నాడు జరిగింది. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మరియు రైతు కమిటీ పెద్దలు ఎన్.వెంకటస్వామి,సంగం వెంకటయ్య,ముంత మల్లయ్య, ముంత రాజు,మాందాపురం నరసింహ,గోపి మాట్లాడుతూ గత కొన్ని రోజుల నుండి ముగ్గురు కొడుకులు ఉన్న తల్లికి అన్నం పెట్టడం లేదని గ్రామ పెద్దలుచెప్పుకొస్తున్నారు. అదేవిధంగా ఆస్తులు మొత్తం ముగ్గురు కొడుకులు ఎవరికి వారు పంచుకొని తల్లికి అన్నం పెట్టని దృష్టికి గ్రామంలో ఏర్పడింది. కాబట్టి గ్రామ పెద్దలు అందరం కలిసి రెండు రోజుల్లో ఈ ముగ్గురు కొడుకులు సమిష్టిగా పెద్దల సమక్షంలో కూర్చొని ఈ తల్లి బాలమ్మకు అన్నం పెట్టే విధంగా చూడాలని గ్రామ ప్రజలు అంటున్నారు. లేనిచో జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి ఉన్నత అధికారులను సంప్రదించి వీరిపై తగు చర్యలపై ఫిర్యాదులు చేస్తామని గ్రామ ప్రజలు తిరుగుబాటుకు సమర శంఖం పూరిస్తామని అంటున్నారు. న్యాయ స్థలాన్ని ఆశ్రమించిన ఈ తల్లికి ఫలితం లేదు. కాబట్టి జిల్లా ఉన్నతా ధికారులు స్పందించి ఈ బాలమ్మకు ముగ్గురు కొడుకులు అన్నం పెట్టే విధంగా చూడాలి అని గ్రామ కమిటీ పెద్దలు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో సర్వారెడ్డి,కావలి మహేష్,బాలపీర్,వీరబాబు,గొల్ల లింగయ్య,గొల్ల ఆదిరెడ్డి, సాయి గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి అధికారంలోకి వస్తే రాజ్యాంగం ప్రమాదంలో పడుతుంది

### - డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్



వనపర్తి జిల్లా ప్రతినిధి /ఏప్రిల్ 16/ప్రజా కలం న్యూస్ : బిజెపి కేంద్రంలో మళ్ళీ అధికారంలోకి వస్తే రాజ్యాంగం ప్రమాదంలో పడుతుందని నాగర్ కర్నూలు పార్లమెంట్ భారాస అభ్యర్థి డా.ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డితో కలిసి వనపర్తిలో పట్టణంలో మంగళవారం రాత్రి స్ట్రీట్ కార్నర్ మీటింగ్ నిర్వహించారు.కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవి స్థానికేతరుడన్న ఆయన గతంలో రెండు సార్లు ఎంపీగా గెలిచి ఈ ప్రాంత సమస్యలు పరిష్కరించ లేదన్నారు. కాంగ్రెస్, బీజేపీ ఒక్కటై నాగర్ కర్నూల్ లో బీఆర్ఎస్ ను ఓడించేందుకు చీకటి ఒప్పందాలు చేసుకున్నాయనిఆరోపించారు. నన్ను ఎంపీగా గెలిస్తే పార్లమెంట్‌లో ప్రశ్నించే గొంతుకనై దశాబ్దాలుగా నెలకొన్న సమస్యలు పరిష్కరిస్తానన్నారు. స్ట్రీట్ కార్నర్ మీటింగ్స్ హరిజనవాడ,రాజీవ్ చౌరస్తా,కాశీంనగర్ లో జరిగాయి.

## కబడ్డీ పోటీలను తిలకించిన పొంగులేటి బ్రదర్స్ మంత్రి శ్రీనివాస్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి



పాలేరు ఏప్రిల్ 16(ప్రజా కలం న్యూస్) కూసుమంచి మండల పరిధిలోని మంగళవారంశ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని జీళ్ళచెర్వులో పొంగులేటి యువసేన కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న అంతర్ జిల్లాలు స్థాయి కబడ్డీ ముగింపు పోటీలకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు ప్రసాద్ రెడ్డి బ్రదర్స్ హాజరై తిలకించారు. క్రీడాకారులను పరిచయం చేసుకొని ఫైనల్ మ్యాచ్ లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## కురుమ సంఘం మండల కమిటీని సన్మానించిన బీర్ల ఐలయ్య



యాదగిరిగుట్ట, ఏప్రిల్ 16 ( ప్రజా కలం ) కురుమలకు విద్యా ,ఉద్యోగ, రాజకీయ రంగాల్లో జనాభా దామాషా ప్రకారం సమానమైన వాటా దక్కాలనె లక్ష్యంతో గత రెండు మాసాలుగా గ్రామ స్థాయిలో పార్టీలకతీతంగా కురుమలందరిని సమీకరించి నూతన గ్రామ కమిటీలు ఏర్పాటు చేసి నూతన మండల కమిటీని ఎన్నుకున్న నేపథ్యంలో నూతన అధ్యక్షుడు వస్పరి సుధాకర్ మరియు కార్యవర్గాన్ని మంగళవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కురుమల్లో చదువుకున్న యువతరం ముందుకు నడిచి భవిష్యత్ తరాలకు బాటలు వెయ్యాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నేత జూకంటి ప్రవీణ్ కుమార్, సీనియర్ జర్నలిస్ట్ చీర మహిపాల్, గౌరవ అధ్యక్షులు పుప్పాల నర్సయ్య, కురుమ సంఘం నేతలు బింగి కరుణాకర్ ,కోరె వీరయ్య, బీదన నరేందర్, మాయకోటి రాజు, చెట్కురి కుమార్, బైర పాండు, దయ్యాల శ్రీను, బండ లింగయ్య, మాపు భాస్కర్, ఎమ్మ శ్రీను, కాకల్ల ఉపేందర్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి సుధీర్ కుమార్ అధిక మెజారిటీతో గెలిపియండి..



ఏప్రిల్ 16, నర్సంపేట ప్రజాకలం ప్రతినిది : పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ సుధీర్ కుమార్ కి మద్దతుగా ఏర్పాటు చేసిన ఘనపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ముక్య అతిథిగా పాల్గొని ప్రసంగించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి... పార్లమెంట్ ఎన్నికల్లో పోటీచేయడానికి వరంగల్ నుండి కాంగ్రెస్ పార్టీలో సభ్యత్వం ఉన్న ఒక్క అభ్యర్థి లేడా..? అని బీఆర్ఎస్ పార్టీ ప్రశ్నిస్తోంది.. బిఆర్ఎస్ పార్టీ తరుపున వరంగల్ అభ్యర్థిగా డా . సుధీర్ కుమార్ ని కెసిఆర్ నిలబెట్టడం జరిగింది..ఘనపూర్ ప్రజలు సుధీర్ కుమార్ ని అధిక మెజారిటీతో గెలిపించాలని కోరుకుంటున్నాను అన్నారు .. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి దయాకర్ రావు, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, వరంగల్ జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, ఘనపూర్ నియోజకవర్గ ఇంన్చార్జ్ తాటికొండ రాజయ్య, ఇతర ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# మన ఆరోగ్యం.. మన చేతిలో..

### - ఈ ఎండా కాలం లో కాస్త ఆరోగ్యం మీద శ్రద్ధ పెడదాం

### - లేకపోతే పరిణామాలు తప్పవు అంటున్నారు ఆరోగ్య నిపుణులు

మధిర ఏప్రిల్ 16( ప్రజా కలం ప్రతినిధి) మధిర ఎండ దెబ్బకు హార్ట్ ఎటాక్ వస్తుందా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి.ఏడాది ఎండలు విపరీతంగా ఉన్నాయి. ఎండాకాలం మొదలైన రోజు నుంచే. భానుడు తన ప్రతాపం చూపిస్తున్నాడు. జనాన్ని అల్లాడిస్తున్నాడు. దీంతో వడగాలులు కూడా విపరీతంగా వీస్తున్నాయి. ఈ నేపథ్యంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు డాక్టర్లు. ఎండదెబ్బకి గుండెపోటు వచ్చే అవకాశాలు ఉన్నాయని చెప్తున్నారు. హార్ట్ పెషంట్లు, ఆరోగ్యంగా ఉన్న వాళ్లు ప్రతి ఒక్కరు కచ్చితంగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. మరి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి ఎండ దెబ్బకు గుండెపోటు. ఎండాకాలంలో వీచే ఈ వడగాలుల వల్ల.గుండెకు సంబంధించి వ్యాధులు వస్తాయని గతంలో చాలా స్టడీస్‌లో తేలినట్లు నిపుణులు చెప్తున్నారు. 2015 2020 మధ్య చైనాలో సంభవించిన హార్ట్ ఎటాక్ మరణాలకు ఎండ దెబ్బ కారణం అని తేల్చినట్లు డాక్టర్లు చెప్పారు. పెద్ద వయసు వాళ్లు మాత్రమే కాకుండా చిన్న వయసులో కూడా ఎంతోమంది ప్రాణాలు కోల్పోయినట్లు స్టడీస్ చెప్తున్నాయి.

**ఎండ దెబ్బకు, హార్ట్ ఎటాక్‌కు లింక్?**

ఎండదెబ్బ తగిలితే హార్ట్ ఎటాక్ ఎలా వస్తుందనే అనుమానాలు, దానికి దీనికి లింక్ ఎలా అనే ప్రశ్నలు చాలా మందిలో తలెత్తుతున్న నేపథ్యంలో రిసెర్చ్ లు ఈ విధంగా చెప్తున్నాయి. శరీరాన్ని ఆయిల్ మెషిన్ తో పోల్చారు డాక్టర్లు. హీట్ వేవ్ టైంలో అది ఎక్కువగా పనిచేస్తుంది అని చెప్పారు. పెరుగుతున్న ఉష్ణోగ్రతలను తట్టుకోవాలంటే.గుండె మాములు కంటే ఎక్కువగా పనిచేయాల్సి వస్తుంది. రక్త ప్రసరణ కావాలంటే. చాలా ఇబ్బందులు తలెత్తుతాయి. ముఖ్యంగా స్కిన్ విషయంలో చమటను బయటికి పంపేందుకు హార్ట్ ఎక్కువగా పనిచేయాల్సిన పరిస్థితి తలెత్తుతుంది. ఎండాకాలంలో ఎక్కువగా చమట పట్టడం వల్ల.ఫ్లూయిడ్స్ లాస్ అవుతాం. దీంతో రక్తం చిక్కబడి.పంప్ చేయడం కష్టం అవుతుంది. దీనివల్ల హార్ట్ మీద ఒత్తిడి ఎక్కువై సరిగ్గా పనిచేయదు అని చెప్తున్నారు డాక్టర్లు. ఈ ఎక్స్ ట్రా వర్క్ లోడ్ వల్ల హార్ట్ ఎటాక్ రావడం, హార్ట్ ఫెయిల్ అవ్వడం లాంటివి జరుగుతాయట.

**పెద్దవాళ్లు జాగ్రత్తగా ఉండాలి..**

ఈ ఎండలకు ఏ వయసు వారైనా ఎండ దెబ్బ బారిన పడతారు. అయితే, పెద్దవాళ్లు ముఖ్యం 70 ఏళ్లు పైబడిన వాళ్లు ఇంకా జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు డాక్టర్లు. గుండె సంబంధిత వ్యాధులు ఉన్నవాళ్లు, డయాబెటిస్, లంగ్స్ ప్రాబ్లమ్స్ ఉన్నవారు ఇంకా జాగ్రత్త వహించాలని, వాళ్లకి రిస్క్ ఇంకా ఎక్కువగా ఉంటుందని సూచిస్తున్నారు. ఎండలో పనిచేసేవాళ్లు, హార్డ్ వర్క్ చేసేవాళ్లు కూడా తగిన



జాగ్రత్తలు తీసుకోవాలంటున్నారు. అధికంగా చెమట పట్టడం, వాంతులు, వీక్ నెస్, నీరసం లాంటి లక్షణాలు ఉంటే.. కచ్చితంగా వెంటనే డాక్టర్ ని సంప్రదించాలని సూచిస్తున్నారు హెల్త్ నిపుణులు.

**ఎండ దెబ్బకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు..**

ఎండదెబ్బ బారిన పడకుండా ఉండాలంటే జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు డాక్టర్లు. గుండెకి సంబంధించి కూడా జాగ్రత్తలు పాటించాలని అంటున్నారు. చిన్న చిన్న జాగ్రత్తలే పెద్ద పెద్ద ప్రమాదాల బారి నుంచి మనల్ని రక్షిస్తాయి. మరి ఏ జాగ్రత్తలు తీసుకోవాలంటే బాడీని హైడ్రేటెడ్ గా ఉంచుకోవడం చాలా ముఖ్యం. ఫ్లూయిడ్స్ ఎక్కువగా తీసుకోవాలి. దాహం వెయ్యకపోయినా.. తగినన్ని నీళ్లు కచ్చితంగా తాగాలి. ఉత్తి నీళ్లలో లవణాలు ఉండవు కాబట్టి, ఓఆర్ఎస్ కొబ్బరి బొండం, మజ్జిగ, లెమన్ వాటర్, ఒక గ్లాసు నీళ్లలో చిటికెడు ఉప్పు, ఒక చెంచా పంచదార కలిపిన వాటర్,ఎలక్ట్రోలైట్ రిచ్ ఫ్లూయిడ్స్ హెల్ప్ అవుతాయి. అవసరమైతే వైద్యుల సూచన మేరకు సెలైన్ పెట్టించుకోవలసి ఉంటుంది. ఎండలో నుంచి వెళ్లి వచ్చిన తరువాత వెంటనే ఏసీ రూమ్ లోకి వెళ్ళకూడదు. వెంటనే చల్లని నీరు తాగకూడదు. రోడ్డు మీద దొరికే పానీయాలు తాగకూడదు. కూల్ డ్రింక్స్, ఆల్కహాల్ తాగకూడదు.వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే డాక్టర్లని సంప్రదించాలి. ఎండలో ఎక్కువగా తిరగకపోవడం మంచిది. 10 గంటల నుంచి 4 గంటల వరకు ఇండోర్ లో ఉండేలా ప్లాన్ చేసుకోవాలి. ఎండాకాలానికి తగ్గట్లుగా డ్రెస్ చేసుకోవాలి. లైట్ వెయిట్, లైట్ కలర్, కాటన్ డ్రెస్సులు వేసుకుంటే బెటర్. మెడికేషన్ లో ఉన్నవాళ్లు సమ్మర్ కి తగ్గట్లుగా ఎడ్జస్ట్మెంట్స్ చేసుకోవాలి. డాక్టర్ ని సంప్రదించి మార్పులు చేసుకుంటే మంచిది. ఇంట్లో వాళ్లు, చుట్టుపక్కల వాళ్లను కూడా గమనిస్తూ ఉండాలి. బయట పనులు చేసుకునేవాళ్ల జాగ్రత్త చూసుకుంటే వాళ్లకు మంచి చేసిన వాళ్లు అవుతాం.

గమనిక.పలు అధ్యయనాలు, పరిశోధనలు, హెల్త్ జర్నల్స్ నుంచి సేకరించిన సమాచారాన్ని మీ అవగాహన కోసం ఇక్కడ యథావిధిగా అందించాం. ఈ సమాచారం వైద్యానికి లేదా చికిత్సకు ప్రత్యామ్నాయం కాదు. మానసిక, శారీరక ఆరోగ్యానికి సంబంధించి. ఎలాంటి సందేహాలున్నా మీరు తప్పకుండా డాక్టర్‌ను సంప్రదించాలి. ఊటుకూరు భాస్కరరావు, హెల్త్ సూపర్వైజర్, పీహెచ్సీ మాటూరు పేట



# రాజ్యాంగాన్ని మార్చే బిజెపి కుట్రలను తిప్పికొట్టాలి

### భారత్ జోడో అభియాన్ మహేశ్వరం అసెంబ్లీ కమిటీ

**మహేశ్వరం, ఏప్రిల్ 16, (ప్రజా కలం)**

ప్రజలందరికి స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం, సామాజిక ఆర్థిక, రాజకీయ న్యాయన్ని అందిస్తున్న భారత రాజ్యాంగాన్ని మార్చే శక్తుల కుట్రలను ఓటు అనే అయుధంతో తిప్పికొట్టాలని భారత్ జోడో అభియాన్ మహేశ్వరం అసెంబ్లీ కమిటీ నాయకులు గండు నర్సింహ్మా, కొమ్ము తిరుపతి, కటికెల శ్రీహరి సుభాష్, కె.జంగయ్య, కంద పెద్ద నర్సింహ్మా, గదగుటి జంగయ్య, ఏపురి నర్సింహ్మా, ఓగ్గు శ్రీకాంత్ కె.స్వప్న తదితరులు పిలుపు నిచ్చారు.భారత రాజ్యాంగ పరిరక్షణకు ప్రచారోద్యమాన్ని రంగారెడ్డి జిల్లాలో నేడు ప్రారంభించడం జరిగింది, ఈ ప్రచారం చేవెళ్ల, మహబూబ్ నగర్, నాగర్ కర్నూలు, సికింద్రాబాద్ తదితర పార్లమెంట్ నియోజకవర్గలాల్లో నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అణగారిన వర్గాల జీవితాలకు చదువు అనే అయుధాన్ని ఇచ్చి బ్రహ్మణీయ దొపిడి పిడన నుండి పూలే కాపాడారని గుర్తు చేశారు. తోలి సామాజిక విప్లవ కారుడు పూలే అన్నారు.

పూలే రాసిన గులాంగిరి తదితర పుస్తకాలను అధ్యయనం చేసి తన పొరాటాలను అదర్శం చెసుకొని తన గురువు గా ప్రకటించుకున్న డాక్టర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని అందించరన్నారు. 400 సీట్లు గెలిస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని పదె పదె ప్రకటిస్తున్న కేంద్ర మంత్రుల కుట్రలను అర్థము చెసుకొని రానున్న పార్లమెంటు ఎన్నికలలో బిజెపి ని ఓడించి రాజ్యాంగాన్ని రక్షించుకొవాలన్నారు.ఈ కార్యక్రమంలో భారత్ జోడో అభియాన్ రాజేంద్రనగర్, మహేశ్వరం అసెంబ్లీ నాయకులు కటికెల శ్రీవారి ముదిరాజ్ అసైన్డ్ భూముల సర్వ హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు, గండు నర్సింహ్మా రాష్ట్ర కార్యదర్శి దళిత బహుజన శ్రామిక యూనియన్ కొమ్ము తిరుపతి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణ ప్రజా సంఘాల జెఎసి కంద పెద్ద నర్సింహ్మా యం.ఆర్. పి.ఎస్ టీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు, కొమ్మగళ్ల జంగయ్య మాజీ యం.పి.టి.సి కందుకూరు దళిత సంఘాల జిల్లా సీనియర్ నాయకులు, గదగుటి జంగయ్య, బహుజన సీనియర్ నాయకులు, ఏపురి నర్సింహ్మా సోషల్ మీడియా మండల కన్వీనర్, స్వర్ణకంటి సుభాష్ కాంగ్రెస్ నాయకులు, ఓగ్గు శ్రీకాంత్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, పెయ్యల దేవేందర్ దళిత సంఘాల జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఎస్టీ మోర్చా రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు గా బానావత్ సాయిలాల్ నాయక్




మహేశ్వరం, ఏప్రిల్ 16, (ప్రజా కలం)

భారతీయ జనతా పార్టీ ఎస్టీ మోర్చా రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు గా బానావత్ సాయిలాల్ నాయక్ మోర్చా పూర్తి కమిటీని నియమించడం జరిగింది..నూతనంగా నియమించబడిన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేసి తమ నాయకత్వం లో బలంగా అన్ని వర్గాలలోకి తీసుకుపోయి గిరిజన సమస్యల పైన పార్టీని బలోపేతం చేస్తూ పార్లమెంట్ ఎన్నికల్లో గిరిజనలు ప్రతి బూత్ స్థాయి నుంచి పార్టీ కోసం పనిచేస్తూ ముచ్చటగా మూడవసారి ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ గారి గెలుపు కొరకు గిరిజనులు కష్టపడాలని కోరారు.అదే విధంగా ప్రధాని నరేంద్ర పథకలను ప్రజలకి చేరే విధంగా చూడాలని కోరారు.

## యాదాద్రిశుడికి నిత్య కళ్యాణం

### స్వామివారి నిత్య రాబడి. 12,38,002/-

యాదగిరిగుట్ట, ఏప్రిల్, 16( ప్రజా కలం ) యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో నిత్య పూజలో భక్తులు పాల్గొని స్వామివారినిదర్శించుకున్నారు.



స్వామివారి ఆలయంలో మంగళవారం తెల్లవారుజామున ఆలయంలో సుప్రభాత సేవతో పూజలు ప్రారంభించిన ఆలయ అర్చకులు. అభిషేకం అర్చన అనంతరం భక్తులకు సర్వదర్శనాలు కల్పించారు. స్వామివారి దర్శనం తో పాటు ఆలయంలో జరిగే సువర్ణ పుష్పార్చన , ప్రకార మండపంలో సుదర్శన నరసింహ హెూమం, వేద ఆశీర్వచనంలో భక్తులు పాల్గొని మొక్కలు చెల్లించుకున్నారు.సాయంత్రం జరిగే స్వామి అమ్మవార్ల వెండి జోడు సేవలను ఊరేగించారు. కొండ కి సత్యనారాయణ స్వామి వ్రత పూజలలో భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. కొండపైన పర్వత వర్ధిని రామలింగేశ్వర స్వామి వారిని భక్తులు దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి నిత్య రాబడి లో భాగంగా మంగళవారం రోజున,12,38,002/- ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ పండితులు సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కుసుమ దివ్య పై మిస్సింగ్ కేసు నమోదు...



ఏప్రిల్ 16, ఖానాపూర్ మండలం ప్రజాకలం ప్రతినిది మంగళ వారి పేట గ్రామానికి చెందిన కుసుమ దివ్య వయసు 30 సంవత్సరాలు ,భర్త పేరు సతీష్ నిన్న అనగా సోమవారం రోజు ఇంటిలో నుండి ఎవరికి చెప్పకుండా వెళ్ళిపోయిందని ఆమె తండ్రి దాసరి వెంకటేశ్వర్లు మంగళవారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఖానాపూర్ ఎస్సై మిస్సింగ్ కేసు నమోదు చేశామన్నారు .ఆమె ఇంట్లో నుండి వెళ్లేటప్పుడు లైట్ గ్రీన్ కలర్ సారీ ధరించి ఉన్నది కావున ఎవరికైనా తన ఆచూకీ తెలిస్తే వరంగల్ జిల్లా ఖానాపురం మండలం పోలీస్ వారిని సంప్రదించవలసిందిగా సంప్రదించాల్సిన నెంబర్లు8712485234. ఎస్సై. ఖానాపూర్ . 8712685025. పోలీస్ స్టేషన్ ఖానాపూర్.ఈ నెంబర్లకు చేయగలరు

## వర్ధన్నపేట పోలీస్ ఆధ్వర్యంలో చలి వేంద్రం ప్రారంభం

### - పాదచారుల దాహార్తి తీర్చడమే ముఖ్య ఉద్దేశం

### - వర్ధన్నపేట ఏసిపి అంబటి సమయ్య

ఏప్రిల్ 16 ప్రజా కలం ప్రతినిధి: (వరంగల్ /వర్ధన్నపేట) వరంగల్ జిల్లా వర్ధన్నపేట



పట్టణ కేంద్రంలో స్థానిక పోలీస్ సిబ్బంది. అయినా ఏసిపి అంబటి సమ్మయ్య ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసీపీ అంబటి నరసయ్య మాట్లాడుతూ, ఎండాకాలం కావడంతో భగబగా మండుతున్న ఎండల్ని దృష్టిలో పెట్టుకుని ప్రజల దాహార్తి తీర్చడమే ముఖ్య ఉద్దేశంగా భావించి పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద వారి సిబ్బంది అయినా సీఐ ఎస్సై వారి సిబ్బందితో కలిసి చలివేంద్రాన్ని ప్రారంభించి చలివేంద్ర నేను నిర్వహిస్తున్న వ్యక్తితో ఎండాకాలం మూసే వరకు ప్రజలకు సకాలంలో నీరు అందజేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఏసీపీ గారి వెంట సీఐ సూర్యప్రకాష్ ఎస్సై ప్రవీణ్ కుమార్ తదితరులు సిబ్బంది పాల్గొన్నారు

## ఇంటింటికి ఓం జెండ కార్యక్రమాన్ని చేపట్టిన బిజెపి కార్యకర్తలు..



ఏప్రిల్ 16, నర్సంపేట ప్రజాకలం ప్రతినిది నర్సంపేట లో పట్టణంలోని 13వ వార్డు స్థానిక రామాలయం నుండి ఇంటింటికి ఓం జెండా కార్యక్రమాన్ని బిజెపి నర్సంపేట పట్టణ అధ్యక్షులు శీలం రాంబాబు గౌడ్ ఆధ్వర్యంలో ప్రారంభించారు ఈ కార్యక్రమానికి నియోజకవర్గ నాయకులు డా,, గోగుల రాణా ప్రతాపరెడ్డి, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే కంటెస్టెంట్ అభ్యర్థి కంభంపాటి పుల్లారావు ,నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నర్సింహరాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్, మహబూబాబాద్ పార్లమెంటు కో కన్వీనర్ కట్ల రామచంద్రారెడ్డి, విచ్చేసి రేపు శ్రీరామనవమి సందర్భంగా ఈరోజు సాయంత్రం శ్రీరామ నామస్మరణతో భజన చేస్తూ ఊరేగింపుగా వెళ్లి శ్రీ రాముని జెండాలు ఇంటింటికి అందజేయడం జరిగింది. కార్యక్రమములో జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, పట్టణ కౌన్సిలర్లు, వివిధ మండల నాయకులు, సీనియర్ నాయకులు, వివిధ మోర్చల నాయకులు, మోర్చల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, శక్తి కేంద్ర ఇంఛార్జులు, బూత్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.





# ఉద్యోగుల రిటైర్మెంట్‌లో మార్పులు

హైదరాబాద్ : తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగుల వయో పరిమితి విషయంలో కీలక నిర్ణయం తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఈమేరకు అధికారులు ప్రాథమికంగా కసరత్తు చేస్తున్నట్లు సమాచారం.గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగుల వయో పరిమితిని 61 ఏళ్లకు పెంచిన విషయం తెలిసింది. దీంతో మూడేళ్లపాటు రిటైర్మెంట్లు నిలిచిపోయాయి. గత మార్చి 30 నుంచే మళ్లీ ఉద్యోగ విరమణలు ప్రారంభమయ్యాయి. గత ప్రభుత్వ నిర్ణయంపై నిరుద్యోగులు తీవ్ర నిరసన తెలిపారు. అయినా కేసీఆర్ సర్కార్ తన నిర్ణయాన్ని కొనసాగించింది.ఇక రేవంత్ సర్కార్ ఉద్యోగుల వయోపరిమితి విషయంలో కీలక నిర్ణయం తీసుకోబోతోంది. కేసీఆర్ సర్కార్ నిర్ణయాన్ని కొనసాగిస్తూనే ఉద్యోగ ఖాళీలు పెంచేందుకు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఉద్యోగుల వయో పరిమితి 61 ఏళ్లు లేదా 33 ఏళ్లుగా ఉండేలా కసరత్తు చేస్తోంది. ఏది ముందు అయితే దానిని పరిగణనలోకి తీసుకునేలా అధికారులు కసరత్తు చేస్తున్నారు. చిన్న వయసులో ఉద్యోగాలు సాధించినవారు 61 ఏళ్ల నిబంధన కారణంగా 33 ఏళ్లకుపైగా ఉద్యోగాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పలు శాఖల్లో ఖాళీలు ఏర్పడడం లేదు. దీంతో రేవంత్ సర్కార్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.ఎన్నికల సమయంలో అధికారంలోకి వచ్చిన ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. ఈమేరకు అధికారంలోకి వచ్చింది. ఇప్పటికే గత ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్లకు సంబంధించిన పరీక్ష ఫలితాలను ప్రకటించి నియామక పత్రాలు అందించింది.

ఈ పోస్టులను రేవంత్ సర్కార్ తన ఖాతాలోనే వేసుకుంది. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో 35 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని ప్రచారం చేసుకుంటోంది. గ్రూప్–1, 2, 3, 4 నోటిఫికేషన్ల ద్వారా మరో 15 వేల వరకు పోస్టులు భర్తీ చేసే అవకాశం ఉంది. మొత్తంగా 60 వేల పోస్టులు మాత్రమే భర్తీ కానున్నాయి. ఇంకా 1.40 లక్షల పోస్టులకు కొత్తగా నోటిఫికేషన్ ఇవ్వాల్సి ఉంది. ఈ నేపథ్యంలో వివిధ శాఖల్లో ఖాళీలను గుర్తించడంతోపాటు, రిటైర్మెంట్లు పెంచే విధంగా నిబంధనలు సవరించాలని భావిస్తోంది.ఉద్యోగుల రిటైర్మెంట్ నిబంధనలపై త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెడుతుందని సమాచారం. ఈమేరకు అధికారులు కసరత్తు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. మరి ఈ నిర్ణయంపై ఉద్యోగుల నుంచి కూడా ఎలాంటి వ్యతిరేకత వచ్చే అవకాశం ఉండదని ప్రభుత్వం భావిస్తోంది.

# కూటమిలో ప్రచారంపై చర్చ



విజయవాడ : ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో ఎలాగైనా అధికారంలోకి రావాలని భావిస్తున్న ఎన్డీయే కూటమి.. ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయి పరిస్థితులను అంచనా వేసుకుంటూ ముందుకు వెళ్తుంది. పొత్తులో భాగంగా సీట్ల సర్దుబాటు తర్వాత కూటమిలో మొదలైన అసంతృప్తి సెగలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. ఇప్పటికీ చాలా నియోజకవర్గాల్లో కూటమి పార్టీల అభ్యర్థుల మధ్య అంతర్గతంగా విభేదాలు కొనసాగుతూనే ఉన్నాయి. కొన్నిచోట్ల అభ్యర్థులకు సహకరించేది లేదని మిత్రపక్షాల నేతలు స్పష్టం చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో ఇప్పటికి మూడు పార్టీల మధ్య సమన్వయం సరైన విధంగా లేదు. దీంతో క్షేత్రస్థాయిలో ఓట్ల బదిలీ పూర్తిస్థాయిలో జరుగుతుందా లేదా అనే అనుమానంతో మూడు పార్టీల నేతలు ఉన్నారు. కొన్ని నియోజకవర్గాల్లో కూటమి అభ్యర్థులకు సహకరిస్తామని అసంతృప్తులు చెబుతున్నప్పటికీ.. వారి నుంచి పూర్తిస్థాయిలో సహకారం ఏ విధంగా ఉంటుందోనని అనుమానాలు కూడా ఉన్నాయి. దీంతో ఈ సమస్యను అధిగమించడంపై మూడు పార్టీలు నేతలు దృష్టి సారించారు. మరోవైపు అసంతృప్తి ఎక్కువగా ఉన్న స్థానాల్లో పలుచోట్ల సీట్ల మార్పుపైనా కూటమి నేతలు ఫోకస్ పెట్టారు. ఎన్నికలకు మరో నెల రోజులు మాత్రమే గడువు ఉండడంతో పూర్తిస్థాయిలో అన్ని అంశాలపై దృష్టి పెట్టాలని నిర్ణయించారు. ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో కూటమి పార్టీల నేతల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కీలక అంశాలపై చర్చించారు. సమన్వయ కమిటీలు ఏర్పాటు, ఓట్ల బదిలీ, ఉమ్మడి ప్రచారంపై చర్చించారు.జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధరేశ్వరి, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్, మాజీమంత్రి సిద్ధార్థ నాథ్ సింగ్ పాల్గొన్నారు. దాదాపు రెండు గంటల పాటు వివిధ అంశాలపై చర్చించిన కూటమి నేతలు.. కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఎన్నికల్లో మూడు పార్టీల మధ్య సమన్వయం కోసం బూత్ లెవల్, అసెంబ్లీ లెవల్ నుంచి పార్లమెంట్ లెవల్ వరకు ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. ఎన్నికల ప్రచారం, ఎన్నికల నిర్వహణ వ్యవహారాలను పరిశీలించేందుకు, వ్యూహాలను సిద్దం చేసేందుకు రాష్ట్ర స్థాయి కమిటీ ఏర్పాటు చేయాలని సమావేశంలో నిర్ణయించారు. ఓట్ల బదిలీపై క్షేత్ర స్థాయిలో ఫలితాలు సాధించేలా తీసుకోవాల్సిన చర్యలపై కూడా మూడు పార్టీల నేతలు చర్చించారు. చాలా ప్రాంతాల్లో నేతలు మంచి సమన్వయంతో వెళుతున్నారని.. ఇది మంచి పరిణామం అని నేతలు అభిప్రాయ పడ్డారు.ఉమ్మడి గోదావరి జిల్లాల్లో జరిగిన కూటమి సభల గ్రాండ్ సక్సెస్‌పై సంతృప్తి వ్యక్తం చేసిన నేతలు.. ఉమ్మడి సభలు కార్యకర్తలకు ఉత్సాహాన్ని ఇచ్చాయని అభిప్రాయపడ్డారు. సాధ్యమైనన్ని ఎక్కువ నియోజకవర్గాల్లో ఇదే తరహా ఉమ్మడి ప్రచార సభలు నిర్వహిం చాలని నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వం చేస్తున్న అధికార దుర్వినియోగంపై ఎప్పటికప్పుడు ఎలక్షన్ కమిషన్‌కు ఉమ్మడిగా ఫిర్యాదులు చేసి చర్యలు తీసుకునే వరకు పోరాడాలని నిర్ణయించారు. ఎన్నికల కోడ్ పక్కాగా అమలు చేసేలా.. ఎన్నికల సంఘంతో నిరంతరం మాట్లాడుతూ.. రియల్ టైంలో సమస్యలను ఈసీ దృష్టికి తీసుకువెళ్లేలా ప్రణాళిక రూపొందించనున్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో కూటమి తరుపున ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీతో సహా అమిత్ షా, నడ్డా, రాజ్ నాథ్ సింగ్ వంటి అగ్రనేతలు పాల్గొనేలా ప్రణాళికలు రూపొందించాలని నిర్ణయించారు. మూడు పార్టీల పొత్తును ప్రజలు స్వాగతించారని.. అధికార పార్టీ చేసిన తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మడం లేదని నేతలు అభిప్రాయపడ్డారు. 25 పార్లమెంట్ సీట్లు, 160 పైగా అసెంబ్లీ సీట్లు గెలుపే లక్ష్యంగా ప్రచారం, ప్రణాళిక ఉండేలా వ్యూహంతో వెళ్లాలని నిర్ణయం తీసుకున్నారు.

# తెలంగాణకు 8.5, ఆంధ్రకు 5.5 టీఎంసీలు



హైదరాబాద్ : నాగార్జునసాగర్ నుంచి తాగునీటి అవసరాల కోసం తెలుగు రాష్ట్రాలకు కృష్ణా బోర్డు త్రిసభ్య కమిటీ నీటి కేటాయింపులు చేసింది. ఈ మేరకు తెలంగాణ 8.5 టీఎంసీలు, ఏపీ 5.5 టీఎంసీలు తీసుకునేందుకు అంగీకరిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. హైదరాబాద్ లోని బోర్డు కార్యాలయంలో బోర్డు మెంబర్ సెక్రటరీ డీఎం రాయిపురే, తెలంగాణ నీటి పారుదల శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ అనిల్ కుమార్, ఏపీ జల వనరుల శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ నారాయణరెడ్డిలతో కూడిన త్రిసభ్య కమిటీ శుక్రవారం సమావేశమైంది. 2 గంటలకు పైగా సాగిన భేటీలో ఇరు రాష్ట్రాల అధికారుల మధ్య వాదోపవాదనలు చోటు చేసుకున్నాయి. సాగర్ నుంచి 14 టీఎంసీలు కావాలని ఏపీ కోరగా.. 10 టీఎంసీలు కావాలని తెలంగాణ డిమాండ్ చేశాయి. వీటిని కమిటీ తిరస్కరించింది. కాగా, గతేడాది అక్టోబర్ లో జరిగిన త్రిసభ్య కమిటీ సమావేశంలో శ్రీశైలం, సాగర్ ల నుంచి ఏపీకి 45 టీఎంసీలు, తెలంగాణకు 35 టీఎంసీలు కేటాయించిన నేపథ్యంలో ఈ కోటా నీటి వినియోగంపై పరస్పరం ఆరోపణలతో వాడీ వేడీగా చర్చ సాగింది. సాగర్ నుంచి తెలంగాణకు అక్టోబర్ లో కేటాయించిన కోటా కన్నా 11 టీఎంసీలు ఎక్కువగా వినియోగించుకుందని ఏపీ అధికారులు ఆరోపించారు. ఇప్పుడు అదనంగా 10 టీఎంసీలు అడగడం సరి కాదని అన్నారు. ఇదే సమయంలో తాము కేటాయింపుల కంటే తక్కువగానే వాడుకున్నామని, ఇంకా 5 టీఎంసీలు విడుదల చేయాల్సి ఉందని గుర్తు చేశారు. ఏపీ ఆరోపణలపై తెలంగాణ అధికారులు అభ్యంతరం వ్యక్తం చేశారు. 'రాష్ట్ర పరిధిలో కృష్ణా పరీవాహకంలో ఎక్కువ జనాభా ఉంది. భాగ్యనగరంతో పాటు నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం, మహబూబాబాద్, మహబూబ్ నగర్ జిల్లాలు బేసిన్ పరిధిలో ఉన్నాయి. వీటి పరిధిలో 2 కోట్ల జనాభా తాగునీటి అవసరాలు ముడిపడి ఉన్నాయి. ఏపీలో బేసిన్ పరిధిలో 17 లక్షల జనాభాకే తాగునీరు అందాల్సి ఉంది.' అని పేర్కొన్నారు. సాగర్ జలాలను తాము తాగునీటి అవసరాలకు మాత్రమే వినియోగించుకున్నామని స్పష్టం చేసింది. ఏపీలో తీవ్రమైన నీటి ఎద్దడి నెలకొందని.. రాష్ట్రవ్యాప్తంగా చెరువులన్నీ ఎండిపోయాయని అధికారులు వెల్లడించారు. దీంతో పంటలకు విరామం ప్రకటించామని అన్నారు. పులిచింతల కింద ఇబ్బందులు ఉన్నాయని.. ఆ జలాశయానికి నీటిని విడుదల చేయాలని కోరారు. సాగర్ నుంచి విడుదల చేసిన నీటిని కాలువలపై మోటార్లు పెట్టి చెరువుల్లోకి ఎత్తిపోసుకుంటున్నామని, ఆ నీటినీ తాగునీటి అవసరాల కోసం వినియోగించుకుంటున్నామని చెప్పారు. దీనిపై స్పందించిన తెలంగాణ అధికారులు.. సాగర్ నుంచి పాలేరు జలాశయానికి నీటిని విడుదల చేయగా.. కాలువ పొడవునా బందోబస్తు ఏర్పాటు చేసి మోటార్లతో తోడకుండా చర్యలు చేపట్టామని వివరించారు. ఏపీ మాత్రం కాలువల్లో నీటిని చెరువుల్లోకి ఎత్తిపోస్తోందని ఆరోపించారు. ఏపీ తాగునీటి అవసరాల పేరుతో ఈ ఏడాది 200 టీఎంసీలను తరలించిందని.. ఆ నీటిని సాగుకు వినియోగిస్తోందని అన్నారు. పులిచింతల నుంచి ఈ ఏడాది 57 టీఎంసీల మేర ఏపీ వినియోగించిందని.. ఇప్పుడు మళ్లీ నీళ్ల అడుగుతోందని ఆక్షేపించారు.తాగునీటి అవసరాల నేపథ్యంలో నీటిని పొదుపుగా వాడుకోవాలని ఇరు రాష్ట్రాలకు కృష్ణా బోర్డు సూచించింది. సాగర్ నుంచి గరిష్టంగా నీటిని తోడుకునే స్థాయి 510 అడుగులు కాగా.. 500 అడుగుల స్థాయి నుంచి నీటిని తీసుకోవాలని నిర్ణయించింది. ప్రస్తుతం జలాశయంలో 510.53 అడుగుల వద్ద 132.86 టీఎంసీలు ఉన్నాయి. 500 అడుగుల పైన 17.55 టీఎంసీలు అందుబాటులో ఉండనున్నాయి. మే నెల వరకూ ఇరు రాష్ట్రాలు అవసరాలకు 14 టీఎంసీలను వాడుకోవాలి. మిగిలిన 3.55 టీఎంసీలను భవిష్యత్ అవసరాలకు మినహాయించాలని తెలిపింది. అదే సమయంలో శ్రీశైలం నుంచి నీటిని దిగువకు వదలకూడదని త్రిసభ్య కమిటీ ఏకాభిప్రాయానికి వచ్చింది. మే నెలలో మరోసారి సమావేశం నిర్వహించి అప్పటి పరిస్థితులను అంచనా వేయనున్నారు.

# ఏపీలో ఫ్యామిలీ పాలిటిక్స్..

విజయవాడ : రాజకీయాల్లో బలం , బలగాన్ని కుటుంబాల ద్వారానే కూడగట్టుకున్న నేతలు ఉన్నారు. ఇలాంటి నేతలు ఏపీలో కాస్త ఎక్కువగా ఉన్నారు ఒక్కో కుటుంబం నుంచి నలుగురు, ఐదుగురు పోటీ చేస్తున్నారు. విచిత్రం ఏమటంటే.. వేర్వేరు పార్టీల నుంచి పోటీ చేస్తున్న వారు కూడా ఉన్నారు. పార్టీలు చేతుల్లో ఉన్న కుటుంబాల సంగతి చెప్పాల్సిన పని లేదు.కుటుంబానికి ఒక్కటే సీటు అని ఆ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు టిక్కెట్ల కసరత్తు సమయంలో ప్రకటించారు. కానీ ఈ నిబంధన అన్ని కుటుంబాలకు వర్తింప చేయలేదు. టిక్కెట్ ఇవ్వకూడదనుకున్నవారికి.. ఇవ్వడం కుదరని వారికే వర్తింప చేశారు. స్వయంగా చంద్రబాబు కుటుంబం నంచే పలువురు పోటీ చేసతున్నారు. చంద్రబాబునాయుడు కుప్పం నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నారు. ఆయన కుమారుడు నారా లోకేష్ గుంటూరు జిల్లా మంగళగిరి నియోజకవర్గం, ఆయన బావమరిది, వియ్యంకుడు నందమూరి బాలకృష్ణ అనంతపురం జిల్లా హిందూపూర్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నారు. బాలకృష్ణ చిన్న అల్లుడు, ఎం భరత్ విశాఖపట్నం లోక్‌సభ స్థానం నుంచి బరిలోకి దిగుతున్నారు. నందమూరి, నారా కుటుంబాలతో బంధుత్వం ఉన్న దగ్గుబాటి పురందేశ్వరి రాజమండ్రి లోక్‌సభ నుంచి బిజెపి తరపున పోటీలో ఉన్నారు.మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు పెద్ద కుమార్తె తుని నుంచి పోటీ చేస్తుండగా, ఆయన చిన్నల్లుడు ఏలూరు పార్లమెంటు నుంచి బరిలో ఉన్నారు. ఆయన వియ్యంకుడు పుట్టా సుధాకర్ యాదవ్ కడప జిల్లా మైదుకూరు నుంచి బరిలోకి దిగారు. ప్రస్తుతం టిడిపి రాష్ట్ర అధ్యక్షులుగా ఉన్న కింజరాపు అచ్చెన్నాయుడు టెక్కలి నుంచి, ఆయన అన్న ఎర్రన్నాయుడు కుమారుడు రామ్మోహన్‌నాయుడు శ్రీకాకుళం లోక్‌సభ స్థానం నుంచి పోటీలో ఉన్నారు. రామ్మోహన్‌నాయుడు సోదరి భర్త ఆదిరెడ్డి వాసు రాజమండ్రి సిటీ నుంచి పోటీ చేస్తున్నారు. ఇటీవల వైసిపి నుంచి టిడిపిలో చేరిన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కుటుంబం రెండు చోట్ల పోటీకి దిగారు. నెల్లూరు లోక్‌సభ స్థానానికి ఆయన పోటీ చేస్తుండగా, ఆయన భార్య వేమిరెడ్డి ప్రశాంతి కొవ్వూరు నుంచి అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేస్తున్నారు. నెల్లూరు సిటీ నుంచి మాజీమంత్రి పి నారాయణ బరిలో ఉండగా విశాఖపట్నం భీమిలి నుంచి ఆయన వియ్యంకుడు గంటా శ్రీనివాసరావు పోటీ చేస్తున్నారు.వైసిపి అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పులివెందుల శాసనసభ నుంచి పోటీ చేస్తున్నారు. ఆయన బాబాయి కొడుకు వైఎస్ అవినాష్ రెడ్డి కడప లోక్‌సభ నుంచి, ఆయన మేనమామ రవీంద్రనాథ రెడ్డి కమలాపురం నియోజకవర్గం నుంచి బరిలోకి దిగుతున్నారు. జగన్ కుటుంబంతోనే బంధుత్వం ఉన్న బాలినేని శ్రీనివాసరెడ్డి ఒంగోలు నుంచి పోటీ చేస్తున్నారు. మంత్రి బొత్స సత్యనారాయణ కుటుంబానికి వైసిపిలో నాలుగు టికెట్లు దక్కాయి. చీపురుపల్లి నుంచి ఆయన పోటీ చేస్తుండగా, ఆయన భార్య బొత్స ఝాన్సీ విశాఖపట్నం లోక్‌సభ స్థానం నుంచి, సోదరుడు అప్పల నరసయ్య గజపతి నగరం నుంచి, తమ్ముడు వరుసైన అప్పలనాయుడు నెల్లిమర్ల నియోజకవర్గం నుంచి వైసిపి తరపున నామినేషన్ వేయనున్నారు. శ్రీకాకుళం జిల్లాలో మంత్రి ధర్మాన ప్రసాదరావు శ్రీకాకుళం నియోజకవర్గం నుంచి, ఆయన సోదరుడు ధర్మాన కృష్ణదాస్ నరసన్నపేట నుంచి పోటీ చేయనున్నారు. చిత్తూరు జిల్లాలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబానికి మూడు టికెట్లు దక్కాయి. పుంగనూరు నుంచి ఆయనకు తంబళ్లపల్లి నుంచి ఆయన సోదరుడు పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి, రాజంపేట లోక్‌సభ నుంచి ఆయన కొడుకు ఎంపి మిథున్ రెడ్డి బరిలోకి దిగనున్నారు. కర్నూలు జిల్లాలో శిల్పా కుటుంబానికి, చిత్తూరులో చెవిరెడ్డి కుటుంబానికి, నెల్లూరులో మేకపాటి కుటుంబానికి, గుంటూరు జిల్లాలో అంబటి కుటుంబానికి రెండు టికెట్లు చొప్పున దక్కాయి. శ్రీశైలం నుంచి శిల్పా చక్రపాణి రెడ్డి పోటీ చేస్తుండగా, ఆయన సోదరుడి కుమారుడు శిల్పా రవిచంద్రారెడ్డి నంద్యాల నుంచి బరిలోఉన్నారు.చంద్రగిరి సిట్టింగ్ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఈసారి ఒంగోలు పార్లమెంటు నుంచి పోటీలో ఉండగా, ఆయన కొడుకు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి చంద్రగిరి నుంచి బరిలోకి దిగనున్నారు. మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్ రెడ్డి సోదరుడు రాజగోపాల్ రెడ్డి ఉదయగిరి నుంచి, ఆయన కుమారుడు మేకపాటి విక్రమ్ రెడ్డి ఆత్మకూరు నుంచి బరిలో దిగనున్నారు. గుంటూరు జిల్లా సత్తెనపల్లి నుంచి మంత్రిగాఉన్న అంబటిరాంబాబు సత్తెనపల్లి నుంచి పోటీ చేస్తున్నారు. ఇదే జిల్లా పొన్నూరు నియోజకవర్గ అభ్యర్థిగా రాంబాబు సోదరుడు అంబటి మురళి పోటీ చేస్తున్నారు. మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డితో పాటు ఆయన సోదరులు ఇద్దరు కూడా ఎన్నికల బరిలో ఉన్నారు.

# వరంగల్‌లో కలవని చేతులు



వరంగల్ : వరంగల్ లో కడియం శ్రీహరికి హస్తం నేతలు హ్యాండిస్తారా? కడియం కావ్య గెలుపు కష్టమేనా? అంటే వరంగల్ కాంగ్రెస్ పార్టీ రాజకీయాలు చూస్తే అవుననే అనిపిస్తున్నాయి. కడియం శ్రీహరి కూతురు కడియం కావ్యకు వరంగల్ పార్లమెంట్ టికెట్ ఇవ్వడాన్ని ఆ పార్టీ శ్రేణులు, ఆశావహులు ఇప్పటికీ జీర్ణించుకోలేకపోతున్నారు. కడియం శ్రీహరి తన కూతురు విజయం కోసం విశ్వ ప్రయత్నాలు చేస్తున్న కాంగ్రెస్ నేతలు శ్రేణులు కావ్య బరిలో ఉండడాన్ని అంగీకరించడం లేదు. వరంగల్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య గెలుపు కష్టంగా మారింది. కడియం శ్రీహరి ఆయన కూతురు కాంగ్రెస్ లో చేరడంతో పాటు టికెట్ కేటాయించడంపై ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ లో అసంతృప్తి కొనసాగుతూనే ఉంది. జిల్లాలోని కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, ముఖ్య నేతలు కడియం శ్రీహరిని మనస్ఫూర్తిగా అంగీకరించడంలేదు. కడియం కావ్య విజయం కోసం కృషి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అధిష్టాన పెద్దలు చెబుతున్న నేతలు, కార్యకర్తలు మాత్రం ఒప్పుకోవడం లేదు. కడియం శ్రీహరి, కావ్య పై. బహిరంగంగా వసంతృప్తిని వ్యక్తపరచకున్న తెర వెనుక మాత్రం కడియం కావ్య కు వ్యతిరేకంగానే వ్యవహరిస్తున్నట్టు తెలుస్తుంది.కడియం కావ్య అభ్యర్థిత్వం ఖరారైన నాటి నుండి ఆశావాహులు పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉంటున్నారు. వరంగల్ పార్లమెంటు టికెట్ కోసం పదుల సంఖ్యలో పోటీ పడ్డ ప్రధానంగా ఐదుగురు పేర్లు వినిపించాయి. ఎప్పుడైతే కడియం కావ్యకు టికెట్ ఖరారు కావడంతో ఆశావాహులంతా ఒక్కసారి అసంతృప్తి గురై పార్టీకి దూరంగా ఉంటున్నారు. పార్టీ కోసం పనిచేసిన వారిని కాదని రెండు రోజుల ముందు వచ్చిన వారికి టిక్కెట్ ఇవ్వడం ఏమిటని ముఖ్య నేతల వద్ద ఆవేదనను వెళ్లగక్కి దూరంగా ఉంటున్నారు. 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న కడియం కాంగ్రెస్ నేతలను అనేక విధాలుగా ఇబ్బందులకు గురి చేసిన పార్టీ కోసం పనిచేశామని.. అటువంటి నాయకుడికి ప్రాధాన్యం ఇవ్వడం ఏమిటనే అభిప్రాయం ఇంకా కొనసాగుతుంది. అంతేకాదు అదిస్థానంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కడియం శ్రీహరి తన కూతుర్ని వెంటవేసుకొని మండల, నియోజకవర్గ కార్యకర్తల సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ సమావేశాల్లో కార్యకర్తల, ద్వితీయ శ్రేణి నేతల అసంతృప్తి బయటపడుతూనే ఉంది. గెలిచే సీటును అనవసరంగా కడియం కావ్యకు కట్టబెట్టారని నేతలు వారికి వారే చర్చించుకుంటున్నారు. నేతలు సమావేశాలకు వచ్చిన వచ్చామా... వెళ్ళామా అన్న పద్ధతిలోనే ఉంటున్నారు. అయితే కడియం శ్రీహరి, కడియం కావ్య పై రోజురోజుకు అసంతృప్తి పెరుగుతుంది. జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, ముఖ్య నేతలు కడియం చేరికపై అసంతృప్తితో ఉన్న అధిష్టానం నిర్ణయం కావడంతో తప్పని పరిస్థితిలో కడియంతో నడవడం జరుగుతుంది. గెలుపు కోసం ఎవరు ప్రయత్నించే పరిస్థితి మాత్రం కనబడడం లేదు. కాంగ్రెస్ పార్టీలో ఓవరాల్ గా యాంటీ కడియం రాజకీయం నడుస్తుంది. ప్రజల్లో కూడా కడియంపై వ్యతిరేకత పెరుగుతుంది. 10 సంవత్సరాలు పదవులు అనుభవించిన కడియం కాంగ్రెస్ పార్టీలో అధికారం కోసం వచ్చారనే చర్చ జరుగుతుంది. అంతేకాకుండా బీజేపీ, బీఆర్ఎస్ లకు కడియం శ్రీహరి టార్గెట్ గా మారారు. ఎందుకంటే బిజెపి నుండి పోటీ చేస్తున్న అభ్యర్థి ఆరూరి రమేష్ కడియం శ్రీహరి వల్లనే నాకు బిఆర్ఎస్ లో అన్యాయం జరిగిందని కోపంతో ఉన్నారు. మరోవైపు బీఆర్ఎస్ కు మోసం చేసి కడియం పార్టీ నుండి వెళ్లిపోయారని బీఆర్ఎస్ సైతం కడియం ను టార్గెట్ చేసింది. రెండు పార్టీలకు కడియం ఓటమి లక్ష్యంగా మారింది. అటు సొంత పార్టీలో అసంతృప్తి, ప్రతిపక్షాలకు టార్గెట్ అవ్వడంతోపాటు ప్రజల్లో వ్యతిరేకత.. కాంగ్రెస్ పార్టీపై అభిమానంతో ఓటు వేయాలని ఉన్నా కడియం అనే ఒకే ఒక సాకుతో కాంగ్రెస్ ఓట్లు ఇతర పార్టీలకు మల్లె అవకాశం ఉంది. దీంతో కడియం కావ్య గెలుపు కష్టంగా మారుతుంది.

# విదేశాలకు విజయమ్మ

హైదరాబాద్ : వైయస్ విజయమ్మ సంక్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. పిల్లలిద్దరూ ప్రత్యర్థులుగా మారడంతో ఎవరి వైపు ఉండాలో తెలియక సతమతమవుతున్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి బతికున్నంత వరకు ఆమె ఒక సామాన్య గృహిణి. ఏనాడైతే ఆయన అకాల మరణం చెందారో కుమారుడి రాజకీయ భవితవ్యం కోసం బయటకు రావాల్సి వచ్చింది. ప్రజాక్షేత్రంలో అడుగు పెట్టాల్సి వచ్చింది. ఈ క్రమంలో ఆమెకు ఓటమిలు తప్పలేదు. నిట్టూర్పులు తప్పలేదు. అయితే కుమారుడు చేతికి అధికారం రావడంతో సంతృప్తి చెందిన ఆమెకు.. కుమార్తె షర్మిల రూపంలో కొత్త చిక్కులు ఎదురయ్యాయి. అన్నకు అండగా నిలిచిన ఆమెకు.. సరైన గుర్తింపు, అనుకున్న ఫలితం రాకపోవడంతో రాజకీయంగా విభేదించడం ప్రారంభించారు. రాజకీయ ప్రత్యర్థికి మించి శత్రువుగా మారిపోయారు. ఈ క్రమంలో ఎవరి వైపు ఉండాలో తెలియక విజయమ్మ తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు. ఎన్నికల్లో ఈ రాష్ట్రంలోనే కాదు, ఈ దేశంలో కూడా ఉండకూడదని నిర్ణయం తీసుకున్నారు. అమెరికా వెళ్ళిపోవడానికి డిసైడ్ అయ్యారు. ఎన్నికల వరకు అక్కడే ఉండాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.కడప జిల్లా అంటే ముందుగా గుర్తొచ్చేది వైయస్ కుటుంబం. నాలుగున్నర దశాబ్దాలుగా ఆ కుటుంబాన్ని గుండెల్లో పెట్టుకుంది ఆ జిల్లా. కానీ వైయస్ కుటుంబంలోనే హత్య రాజకీయాలు బయటపడ్డాయి. వివేకానంద రెడ్డిని సొంత కుటుంబమే హత్య చేసిందన్న ఆరోపణలు వెల్లువెత్తుతాయి. అత్యున్నత దర్యాప్తు సంస్థ సిబిఐ కూడా దీనినే ధ్రువీకరించింది. అప్పటినుంచి ప్రారంభమైన చీలిక.. నేడు షర్మిల పిసిసి పగ్గాలు తీసుకున్నంతగా తీవ్ర రూపం దాల్చింది. కడప నడిబొడ్డుపై నువ్వా నేను అన్నట్టు అన్నా చెల్లెలు పోరాడుతున్నారు. తెలంగాణలో షర్మిల పార్టీ పెట్టడంతో.. తన అవసరం ఉంటుందని చెప్పి మరి విజయమ్మ వైసీపీ గౌరవ అధ్యక్షురాలి పదవికి రాజీనామా చేశారు. గౌరవంగా పదవి నుంచి తప్పుకున్నారు. ఇప్పుడు అదే షర్మిల ఏపీ రాజకీయాలకు రావడం, కుమారుడికి ప్రత్యర్థిగా నిలవడం విజయమ్మకు డిఫెన్స్ లో పెట్టింది. ఏం చేయాలో తెలియడం లేదు. ఎవరికి మద్దతు ఇవ్వాలో అంతు పట్టడం లేదు. దీనికి తోడు వైయస్ వివేకానంద రెడ్డి హత్యతో ఆమె మనసు కకావికలం అయింది. ఎటు చూసినా కుటుంబ పరువు పోతుందని ఆమె బాధపడుతున్నారు. అందుకే ఈ ఎన్నికలకు ఇక్కడ ఉండకూడదని నిర్ణయం తీసుకున్నారు.సీఎం జగన్ రాష్ట్రవ్యాప్తంగా బస్సుయాత్ర చేపడుతున్న సంగతి తెలిసిందే. మేమంతా సిద్ధం పేరిట నిర్వహిస్తున్న ఈ బస్సు యాత్ర ఇడుపాలపాయలో ప్రారంభమైంది. ఆ సమయంలో హాజరైన విజయమ్మ.. కుమారుడు జగన్ ను ఆత్మీయంగా దగ్గరకు తీసుకుని ఆశీర్వదించింది. శుభాకాంక్షలు చెప్పింది. అక్కడ కొద్ది రోజులకి షర్మిల సైతం కడప జిల్లాలో బస్సు యాత్రకు శ్రీకారం చుట్టారు. ఆమె సైతం తండ్రి సమాధి వద్ద నివాళులు అర్పించి బస్సు యాత్రను ప్రారంభించారు. ఆ సమయంలో కూడా విజయమ్మ హాజరయ్యారు. కుమారుడు జగన్ మాదిరిగానే కుమార్తె షర్మిలను దీవించారు. దీంతో ఇదేంటి కుటుంబ రాజకీయం అంటూ విమర్శలు వ్యక్తం అయ్యాయి. ఒకానొక దశలో విజయమ్మ సైతం టార్గెట్ అయ్యారు. ఆమె డైరెక్షన్లోనే పిల్లలు ఇద్దరు రాజకీయాలు ప్రారంభించారన్న విమర్శలు వచ్చాయి. మరోవైపు విజయమ్మ వైసీపీకి మద్దతుగా ప్రచారం చేస్తారని టాక్ నడిచింది. అటు షర్మిల సైతం ఒత్తిడి చేస్తున్నట్లు ప్రచారం జరిగింది. దీంతో విజయమ్మ మనస్థాపానికి గురైనట్లు సమాచారం. పిల్లలిద్దరి మధ్య నలిగి పోవడం కంటే.. ఎన్నికల అయ్యే వరకు విదేశాలకు వెళ్ళిపోవడమే మేలని స్ట్రాంగ్ నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. అందుకే ఆమె అమెరికా వెళ్లనున్నట్లు తెలుస్తోంది.

# తులం బంగారం ఇస్తే కాంగ్రెస్ కు ఓటు వేయండి

హైదరాబాద్ : అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు నెరవేరితే హస్తం పార్టీకే ఓటు వేయాలని, ఆ హామీలు నెరవేరని వాళు బీఆర్ఎస్ కు ఓటు వేయాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ప్రజలకు పిలుపునిచ్చారు. దౌల్తాబాద్ లో ఆదివారం నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ సమావేశంలో పాల్గొన్న హరీష్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.ఎన్నికలకు ముందు చెప్పిన హామీలు.. రైతులు రూ.2 లక్షల రుణం తీసుకుంటే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక, డిసెంబర్ 9న అన్నదాతల రుణాలు మాఫీ చేస్తామన్న రేవంత్ రెడ్డి వ్యాఖ్యల క్లిప్ ను సభలో ప్రదర్శించారు. నిరుద్యోగులకు రూ.4 భృతి ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ఇప్పుడు తూచ్ అంటుందని సెటైర్లు వేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఉద్యోగాలని చెప్పామని, వారికి నగదు ఇస్తామని చెప్పలేదన్న వీడియోను సైతం ప్రదర్శించారు. మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటే పార్లమెంట్ లో తెలంగాణ ప్రయోజనాల కోసం కొట్లాడతారని హరీష్ రావు పేర్కొన్నారు.'అక్కాచెల్లెమ్మలకు రూ.2,500 ఇస్తామని రేవంత్ రెడ్డి చెప్పారు. మహాలక్ష్మి పథకం ద్వారా అర్హులైన వారికి ప్రతినెలా నగదు ఇచ్చి ఆర్థిక సాయం చేస్తామని చెప్పారు. కానీ అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ ఆరు గ్యారంటీలకు తూట్లు పొడిచింది. రైతులకు రైతు బంధు నగదు రాలేదు. రైతు కార్మికులకు ఇస్తామన్న ఆర్థిక సాయంపై కాంగ్రెస్ ఏ నిర్ణయం తీసుకోలేదు. కేసీఆర్ పదేళ్లు రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలోకి తీసుకెళ్తే.. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఫేకులు, లీకులతో కాలయాపన చేస్తోంది. రైతులు, మహిళలు, దళితులు, వెనుకబడిన వర్గాల వారి కోసం ప్రభుత్వాలు పనిచేయాలి. 14 ఏళ్ల తెలంగాణ ఉద్యమ ప్రస్థానం తెలుసుకోవాలి. 10 ఏళ్ల కేసీఆర్, బీఆర్ఎస్ పాలన గురించి తెలుసుకుని ప్రజలకు వివరించాలి. కాంగ్రెస్ రేవంత్ ప్రభుత్వం ఫేక్ వార్తలతో ప్రజల్ని మభ్యపెడుతోంది. వాటిని తిప్పికొట్టే బాధ్యత యువతపై అధికంగా ఉంది. బీజేపీ, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు ప్రజలకు చేసిందేమీ లేదు. పెట్రోల్ డీజిల్ ధరల్ని పెంచారు. 400 సిలిండర్ ధరను రూ.1000 కి బీజేపీ నేతలు పెంచారు. రైతులకు వ్యతిరేకంగా నల్ల చట్టాలు తీసుకొచ్చి 700 మందిని కేంద్రం పొట్టన పెట్టుకుంది. ఎన్నికలు దగ్గర పడుతన్న కొద్దీ ఎన్డీఏ సర్కార్ ధరల్ని తగ్గించినట్లు ప్రకటనలు చేసి ప్రజల్ని మభ్యపెడుతోంది. 20 కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్ని బీజేపీ సర్కార్.. కేవలం 6, 7 లక్షల జాబ్స్ మాత్రమే. దుబ్బాక మాజీ ఎమ్మెల్యే రామలింగారెడ్డి చనిపోతే ఉప ఎన్నికల్లో రఘునందన్ రావు అబద్ధాలు చెప్పి గెలిచారు. నిజాలు తెలుసుకున్న ప్రజలు గత అసెంబ్లీ ఎన్నికల్లో రఘునందన్ రావుకు బుద్ధి చెప్పి బీఆర్ఎస్ నేత కొత్త ప్రభాకర్ రెడ్డిని గెలిపించుకున్నారు. ఇప్పుడు రఘునందన్ రావు మెదక్ బీజేపీ అభ్యర్థిగా వస్తున్నారు.

భారాస మాదిరిగానే కాంగ్రెస్‌ది

# మాటల గారడీ

## : భాజపా ఎంపీ లక్ష్మణ్

హైదరాబాద్: కాంగ్రెస్‌పై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని భాజపా రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ అన్నారు. నాంపల్లిలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులకు వరి పంట బోనస్ ఇవ్వలేదని, వచ్చే సీజన్‌కు ఇస్తామంటున్నారని చెప్పారు. ఇదేమైనా వాయిదాల ప్రభుత్వమా అని ఎద్దేవా చేశారు. రైతు స్వరాజ్య వేదిక, కాంగ్రెస్ కిసాన్ సెల్ 60 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని చెప్పారన్నారు. కానీ మంత్రి ఉత్తమ్ ఆత్మహత్యలే లేవని చెబుతున్నారని విమర్శించారు.




'రైతులు ఈ లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఎందుకు ఓటు వేయాలో సీఎం రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలి. భారాస మాదిరిగానే కాంగ్రెస్ ప్రభుత్వం మాటల గారడీతో కాలం వెల్లదీస్తోంది. ఆ పార్టీ అంటేనే పచ్చి అబద్ధాలు, మోసం, కుట్రలు. తెలంగాణ ప్రజలు నమ్మి మోసపోవడానికి సిద్ధంగా లేదు. కోడ్‌ను అడ్డుపెట్టుకొని గ్యారంటీల అమలు నుంచి తప్పించుకోవాలని చూస్తే లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెబుతారు. మీకెందుకు ఓటు వేయాలి? వంద రోజుల్లో రూ.2 లక్షల రుణమాఫీ చేయనందుకా? రైతు భరోసా రూ.15 వేలు ఇవ్వనందుకా? రూ.12 వేలు రైతు కూలీల ఖాతాలో వేయనందుకా? ప్రతి మహిళకు రూ.2,500 ఇవ్వనందుకా? కాళేశ్వరం, మేడిగడ్డ, ధరణి, డ్రగ్స్ మాఫియా, విద్యుత్ కొనుగోలు, ఫోన్ ట్యాపింగ్ అవినీతిపై ఆరోపణలు చేశారు. వీటిలో ఒక్కరినైనా శిక్షించడానికి చర్యలు తీసుకున్నారా? గతంలో భారాస నేతలు అవినీతిపరులన్న రేవంత్‌రెడ్డి.. ఇప్పుడెందుకు కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుంటున్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో భారాస, భాజపా ఒక్కటే అని అపోహ సృష్టించి లాభపడ్డారు. గులాబీ పార్టీ పూర్తిగా చతికిలపడింది. కారు పూర్తిగా ధ్వంసమైతే దాన్ని జాకీ పెట్టి లేపడానికి రేవంత్ ప్రయత్నిస్తున్నారు" అని లక్ష్మణ్ వ్యాఖ్యానించారు.

విద్వేషాలు రెచ్చగొట్టే పార్టీలను

# బొందపెట్టాలి

## : గాదరి కిశోర్ కుమార్



హైదరాబాద్ : బీజేపీ మ్యానిఫెస్టోలో చెప్పిందే చెబుతూ ప్రజల్ని మభ్యపెడుతున్నారు. ఈ పదేళ్లలో బీజేపీ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ అన్నారు. తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని విమర్శించారు.

ప్రశ్నించే వాళ్లను అక్రమ కేసులు పెట్టి బెదిరిస్తున్నారని ఆరోపించారు. కుల, మత విద్వేషాలు రెచ్చగొట్టే పార్టీలను తెలంగాణలో బొందపెట్టాలన్నారు. 18 సంవత్సరాలు దాటినా మహిళకు 2500 ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ఇంతవరకు ఆ హామీ గురించి మరిచిపోయిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేస్తుందని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి జిత్తులమారి నక్క.. జూబ్లీహిల్స్ సొసైటీలో బ్లాక్ మెయిల్ చేసి అక్రమంగా సంపాదించారని ఆరోపించారు.

ముఖ్యమంత్రి అయినంక కూడా ఇంకా బ్లాక్ మెయిల్ చేస్తున్నాడని విమర్శించారు. తన మీద చర్యలు తీసుకోకుండా ఉండేందుకు మోదీతో చీకటి ఒప్పందం చేసుకున్నాడు. అందుకే కాంగ్రెస్ పార్టీలో బలహీన అభ్యర్థులను పెట్టాడని చెప్పారు. కేసీఆర్, బీఆర్ఎస్ పేరు లేకుండా రేవంత్ రెడ్డికి రాజకీయ భవిష్యత్తు లేదని ఎద్దేవా చేశారు. లక్షల సిమ్ కార్డులు కొనుగోలు చేసి ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నారని, సొంత పార్టీ నేతలే ఆరోపిస్తున్నారు.

దానం నాగేందర్ జీవితాంతం పార్టీ పిరాయింపులేనని మండిపడ్డారు. కార్యక్రమంలో మాజీ చైర్మన్లు చిరుమల్ల రాకేష్, గెల్లు శ్రీనివాస్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ధర్మేందర్ రెడ్డి, బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పడాల సతీష్, యుగేంధర్ రెడ్డి పాల్గొన్నారు.

బీజేపీ మేనిఫెస్టోలో చెప్పిందే చెబుతూ ప్రజల్ని మభ్యపెడుతున్నారని మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ అన్నారు. తెలంగాణ భవన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

ఈ పదేళ్లలో బీజేపీ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని ఫైర్ అయ్యారు. సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదన్నారు. దేశం 25 సంవత్సరాలు వెనక్కిపోవడానికి బీజేపీ కారణమైందని ఆరోపించారు.


ప్రశ్నించే వాళ్ళను అక్రమ కేసులు పెట్టి బెదిరిస్తున్నారని మండిపడ్డారు. ఇంకో ఐదేళ్లు 80 కోట్ల పేదలకు ఫ్రీ రేషన్ అని చెప్పి దేశంలో పేదరికం ఉందని మోదీ ఒప్పుకున్నాడన్నారు. కుల మత ద్వేషాలు రెచ్చకొట్టే పార్టీలను తెలంగాణలో బొందపెట్టాలని పిలుపునిచ్చారు. 18 సంవత్సరాలు దాటినా మహిళలకు రూ.2500 ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ఇంతవరకు ఆ హామీ గురించి ఆలోచన లేదన్నారు. అధికారంలోకి రావడం కోసం కాంగ్రెస్ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందన్నారు.

రేవంత్ రెడ్డి జిత్తులమారి నక్క అని.. జూబ్లీహిల్స్ సొసైటీలో బ్లాక్ మెయిల్ చేసి అక్రమంగా సంపాదించారని తీవ్ర ఆరోపణలు చేశారు. ముఖ్యమంత్రి అయ్యాక కూడా ఇంకా బ్లాక్ మెయిల్ చేస్తున్నాడన్నారు. పాలమూరును వాడుకోవడం తప్ప ప్రజలకు ఏమైనా చేద్దామనే ఆలోచన లేదన్నారు. రేవంత్ రెడ్డి తనపై చర్యలు తీసుకోకుండా ఉండేందుకు మోడీతో చీకటి ఒప్పందం చేసుకున్నాడని ఆరోపించారు. అందుకే కాంగ్రెస్ పార్టీలో బలహీన అభ్యర్థులను రేవంత్ రెడ్డి పెట్టారన్నారు. 14 ఎంపీలు గెలిపిస్తే ముదిరాజ్‌లకు మంత్రి పదవి ఇస్తా అని మళ్ళీ మోసం చేస్తున్నాడన్నారు.

కేసీఆర్ , బీఆర్ఎస్ పేరు లేకుండా రేవంత్ రెడ్డి రాజకీయం లేదన్నారు. భారతదేశంలో మోడీతో కొట్లాడే ఏకైక వ్యక్తి కేసీఆరే అన్నారు. 4 లక్షల సిమ్ కార్డులు కొనుగోలు చేసి ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నారని సొంత పార్టీ నేతలే ఆరోపిస్తున్నారని గుర్తు చేశారు. దానం నాగేందర్‌వి జీవితాంతం పార్టీ పిరాయింపులే అని సెటైర్లు వేశారు.

తెలంగాణలో వేగంగా మారుతున్న

# రాజకీయ సమీకరణాలు..




దేశవ్యాప్తంగా లోక్‌సభ ఎన్నికల ప్రచారం జోరందుకుంది. ఎన్నికల సంగ్రామంలో చావో రేవో తేల్చుకునేందుకు అన్ని పార్టీలు కదనరంగంలోకి దూకాయి. ఇక తెలంగాణలో ప్రధాన పార్టీలు అవసరమైన అస్త్రశస్త్రాలను సిద్ధం చేసుకుంటున్నాయి.

పోలింగ్ గడువు దగ్గరపడుతున్నకొద్దీ సర్వేల జోరు పెరుగుతోంది. రాష్ట్రస్థాయి సంస్థల నుంచి జాతీయ స్థాయి సర్వే సంస్థల వరకు రాష్ట్రంలో ఏ పార్టీ పరిస్థితి ఎలా ఉందో అనే దానిపై ఎప్పటికప్పుడు ప్రజాభిప్రాయాన్ని సేకరించి అంచనా వేస్తున్నాయి. ఈ క్రమంలో తాజాగా జన్ లోక్ పోల్, న్యూస్ ఎక్స్ సంస్థలు నిర్వహించిన ఒపీనియన్ పోల్స్ ఫలితాలు ఆసక్తిగా మారాయి. అయితే ఈ సర్వేల ప్రకారం తెలంగాణలో బీజేపీ రోజురోజుకూ బలపడుతున్నట్లు స్పష్టమవుతోంది.

### జన్ లోక్ పోల్ లేటెస్ట్ సర్వే..

జన్ లోక్ పోల్ లేటెస్ట్ సర్వే అంచనాల ప్రకారం రాష్ట్రంలో బీజేపీ గ్రాఫ్ పెరిగినట్లు తేలింది. రాష్ట్రంలోని మొత్తం 17 లోక్ సభ స్థానాలకు గాను బీజేపీ 9-10 స్థానాల్లో గెలవబోతున్నదని ఈ సర్వే వెల్లడించింది. అధికార కాంగ్రెస్ 7-8 స్థానాలు, ఇతరులు 0-1 స్థానంలో గెలవబోతున్నట్లు అంచనా వేసింది. మార్చి 15 నుంచి ఏప్రిల్ 15 వరకు సేకరించిన ప్రజాభిప్రాయంలో ఈ విషయం వెల్లడైనట్లు ఈరోజు జన్ లోక్ పోల్ తెలిపింది.

### బీఆర్ఎస్ ఓట్లు బీజేపీకి షిఫ్ట్..!

ఆసక్తికరంగా రాష్ట్రంలో బీజేపీ గ్రాఫ్ గత నెలతో పోలిస్తే ఈ ఏప్రిల్‌లో 3.99 శాతం పెరిగి మొత్తం 33.22 శాతం ఓట్ షేర్ దక్కించుకునే అవకాశం ఉందని పేర్కొన్నది. మార్చిలో బీజేపీ ఓట్ షేర్ 29.23 శాతంగా ఉందని తెలిపింది. కాంగ్రెస్ విషయానికి వస్తే గత మార్చిలో 35.40 శాతం ఓట్ షేర్ ఉండగా 0.61 శాతం పెరిగి 36.01 శాతానికి చేరుకుందని తెలిపింది. రాష్ట్రంలో అధికారం కోల్పోయిన బీఆర్ఎస్ క్రమంగా బలహీనపడుతున్నట్లు సర్వేలో వెల్లడైంది. మార్చిలో గులాబీ పార్టీకి 26.42 శాతం ఓటు షేర్ ఉండగా ఏప్రిల్‌లో 3.71 శాతం తగ్గి 22.71 శాతానికి పడిపోయినట్లు తెలిపింది. బీఆర్ఎస్‌కు తగ్గుతున్న ఓట్ షేర్ బీజేపీకి సానుకూలంగా మారుతుండటం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

### న్యూస్ ఎక్స్‌లో హస్తం హవా..

న్యూస్ ఎక్స్ విడుదల చేసిన ఒపీనియన్ పోల్ ఫలితాలు సైతం ఆసక్తికరంగా మారాయి. ఈ సర్వే ఫలితాల ప్రకారం మెజార్టీ స్థానాలు అధికార కాంగ్రెస్ పార్టీకే దక్కే అవకాశం ఉన్నా బీజేపీ సైతం రేస్‌లో దూసుకువస్తున్నట్లు తెలిపింది. బీఆర్ఎస్ గతంతో పోలిస్తే భారీ ఎదురుదెబ్బ తగిలే అవకాశాలు ఉన్నట్లు స్పష్టం చేసింది. కాంగ్రెస్‌కు 8, బీజేపీకి 5, బీఆర్ఎస్‌కు 3 ఎంఐఎంకు 1 స్థానం దక్కబోతున్నదని అంచనా వేసింది.

## కంటోన్మెంట్ ఉప ఎన్నిక..

## అభ్యర్థిని ప్రకటించిన భాజపా

హైదరాబాద్: సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానానికి జరగనున్న ఉప ఎన్నికకు అభ్యర్థిని భాజపా ఖరారు చేసింది. వంశా తిలక్‌ను ఎంపిక చేస్తూ ఆ పార్టీ ప్రకటన విడుదల చేసింది.



2023లో జరిగిన ఎన్నికల్లో భారాస నుంచి గెలుపొందిన ఎమ్మెల్యే లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఈ స్థానంలో ఉప ఎన్నిక అనివార్యమైంది. మే 13న లోక్‌సభ ఎన్నికలతో పాటే కంటోన్మెంట్ నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహించనున్నారు. ఈ స్థానానికి ఇప్పటికే భారాస, కాంగ్రెస్ తమ అభ్యర్థులను ప్రకటించాయి. లాస్య నందిత కుటుంబానికే భారాస టికెట్ కేటాయించింది. ఆమె సోదరి నివేదిక గులాబీ పార్టీ తరఫున బరిలో నిలిచారు. కాంగ్రెస్ పార్టీ నారాయణ శ్రీగణేశ్‌ను అభ్యర్థిగా ప్రకటించింది.

## కాంగ్రెస్ పార్టీని వీడనున్న మందా జగన్నాథ్..!

నాగర్‌కర్నూల్ : నాగర్‌కర్నూల్ మాజీ ఎంపీ మందా జగన్నాథ్ కాంగ్రెస్ పార్టీని వీడనున్నారు. రేపు ఢిల్లీలో బీఎస్పీ అధినేత్రి మాయావతిని మందా జగన్నాథం కలవనున్నారు. బహుజన్ సమాజ్ పార్టీ నుంచి నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ తనకు ఇచ్చిన హామీని విస్మరించిందన్నారు. రేవంత్ రెడ్డి నియంతలా వ్యవహరిస్తున్నాడని మండిపడ్డారు.


**దక్షిణ మధ్య రైల్వే**

Follow us on @SCRailwayindia

దక్షిణ మధ్య రైల్వే యొక్క టెండర్ ప్రకటనల వివరములు మా వెబ్‌సైట్ : www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

**టెండర్ నెం. 03-PA-24-25-Sr.DEE-M-HYB**

PUB/0347

భారత రాష్ట్రపతి తరఫున మరియు కొరకు Sr.DEE/M/HYB వారు క్రింది టెండర్ల కొరకు ముగింపు తేది: 10.05.2024న 15.00గం॥ల వరకు ఇ-టెండర్లు కోరుతున్నారు. బిడ్డర్లు వారి సవరించిన/ఒరిజినల్ బిడ్లను ముగింపు తేది మరియు సమయంలోగా మాత్రమే దాఖలు చేయవలెను. ఈ టెండరుకు సంబంధించి మ్యాన్యువల్ ఆఫర్లు అనుమతించబడవు మరియు అందుకున్న మ్యాన్యువల్ ఆఫర్లను తిరస్కరించబడును.

**క్ర.సం. 01: పని వివరణ:** టెండరు నం. 03-PA-24-25-Sr.DEE-M-HYB: హైదరాబాద్ డివిజన్: 1) జానకంపేట (JKM) నూతన గూడ్స్ షెడ్ అభివృద్ధి (నిజామాబాద్ నుండి జానకంపేట వరకు ప్రస్తుతమున్న గూడ్స్ షెడ్ బదిలీ) - విద్యుత్ ఏర్పాట్లు. 2) గద్వాల గూడ్స్ షెడ్ వద్ద (సుమారు 300*12 mts) & కామారెడ్డి గూడ్స్ షెడ్ వద్ద (సుమారు 140*8 mts) కాంక్రీట్ పేవ్‌మెంట్ నిర్మాణం ద్వారా అప్రోచ్ రోడ్‌కు అభివృద్ధులు- విద్యుత్ ఏర్పాట్లు. **అంచనా ధర (రూ.):** 99,42,208/- **ధరావత్తు (రూ.):** 1,98,900/- **కాలపరిమితి:** 12 నెలలు **ముగింపు తేది:** 10.05.2024.

వెబ్‌సైట్ వివరములు: www.ireps.gov.in పూర్తి టెండరు వివరములతో కూడిన నోటీసు బోర్డు ప్రాంతము: Sr.DEE/M/HYB, హైదరాబాద్ భవన్, సికింద్రాబాద్-500071.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, హైదరాబాద్

A0447

తదుపరి టెండరు నిబంధనలు / వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.inను దర్శించండి.


# జూయి యాప్‌ను ప్రారంభించిన తెలంగాణ ఐటీ శాఖ మంత్రి శ్రీ. డి. శ్రీధర్ బాబు

## - ప్రత్యేకంగా ఈవీ వాహనాల కొనుగోళ్ల కోసం ఆవిష్కరణ..

హైదరాబాద్, ఏప్రిల్ 16 (ప్రజాకలం ప్రతినిధి):

సుస్థిర రవాణా దిశగా వినూత్నమైన ప్రమాణాలతో ఎలక్ట్రిక్ వాహనాలను కొనుగోలు చేసే బైయింగ్ అసిస్టెంట్ యాప్ "జూయి యాప్" మంగళవారం ప్రారంభించబడింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ ఐటీ శాఖ మంత్రి శ్రీ. డి. శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సాంకేతిక రంగంలో అంతర్జాతీయంగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణ రాష్ట్రం వేదికగా ఈ యాప్ ను ఆవిష్కరించడం విశేషం. అంతర్గత దహన యంత్రాలు ( ఇంటర్నల్ కాంబూస్టిన్ ఇంజిన్స్ - ఐ సీ ఈ) భూమికి అనుకూలమైనవి కావు. వాతావరణ పరిరక్షణకు ఎలక్ట్రిక్ వాహనాలు తప్పనిసరి అవసరం. ఆటోమోటివ్‌లు వెలువరించే కార్బన్ మూలకాలు క్లైమేట్ చేంజ్ ను తీవ్రతరం తీవ్రతరం చేస్తాయి. ఈ నేపథ్యంలో ఈవీ లను ప్రోత్సహించడంలో ప్రభుత్వ ప్రయత్నాలు అభినందనీయం, ఈ చొరవలో ప్రభుత్వం భాగమైనందుకు జూయి గర్వంగా ఉంది. ఈ యాప్ ఆవిష్కరణ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.., "ఇన్నోవేషన్ మరియు ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ మన దేశ ప్రగతికి చోదక శక్తులు . పరివర్తనాత్మక చలన శీలత (transformative mobility) పరిష్కారాన్ని అందించడం కోసం జూయి యాప్ వ్యవస్థాపకులు మహంత్ మల్లికార్జున మరియు ప్రణయ్ కొమ్ముల అంకిత భావం , కృషిని అభినందిస్తున్నానని " అన్నారు. ఈవీ పై అపోహలను తొలగిస్తుంది.

గత ఐదేళ్లలో, EV మరియు బ్యాటరీ సాంకేతికత విశేషమైన ఆవిష్కరణలతో అభివృద్ధిని సాధించింది. అయినప్పటికీ, కొనుగోలుదారులలో EV స్వీకరణ గురించి అనేక అపోహలు ఉన్నాయి. జూయి ఈ అపోహలను పరిష్కరించడంతో పాటు ఎలక్ట్రిక్ వాహనాలను ప్రజలకు దగ్గర చేయడంలో సహాయం చేస్తుంది . ఇదే లక్ష్యంగా సంస్థ చేస్తున్న కృషి ఎనలేనిది. ద్విచక్ర వాహనాలతో ప్రారంభించి, 150 మిలియన్ యూనిట్లకు పైగా దేశంలో అతిపెద్ద సెగ్మెంట్. జూయి కస్టమర్‌లను కనుగొనడం మొదలు వాహనం డెలివరీ వరకు సహాయం చేస్తుంది. కొనుగోలు అవకాశం దేశం మొత్తానికి అందుబాటులో ఉండగా, వాహనాలు ప్రస్తుతం హైదరాబాద్‌లో మాత్రమే విక్రయించబడుతున్నాయి, రాబోయే నెలల్లో మరిన్ని నగరాలకు విస్తరించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాయి. మహంత్ మల్లికార్జున (జూయి సహ వ్యవస్థాపకుడు) ప్రారంభ కార్యక్రమంలో తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, "ప్రతి ఒక్కరికీ స్థిరమైన మరియు సమర్థవంతమైన రవాణా ఎంపికలను అందించడమే మా యొక్క లక్ష్యం. మా వినూత్న యాప్‌తో, ఎలక్ట్రిక్ వాహనాలకు మారడంలో కొనుగోలుదారులకు సహాయపడాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నామ"ని తెలిపారు. ప్రణయ్ కొమ్ము ( సహ వ్యవస్థాపకుడు) మాట్లాడుతూ .. ఈ యాప్ వాహనం కనుగొనడం నుండి డెలివరీ వరకు కస్టమర్‌లకు సహాయం చేయడమే




లక్ష్యంగా పెట్టుకుంది. మేము వచ్చే సంవత్సరంలో 1 మిలియన్ కొనుగోలుదారులను ICE (అంతర్గత దహన ఇంజన్లు) నుండి ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలకు మార్చే లక్ష్యంతో ఉన్నామని " పేర్కొన్నారు. ఈ యాప్ దాదాపు అన్ని ప్రముఖ ఎలక్ట్రిక్ టూ-వీలర్ బ్రాండ్‌లతో పనిచేస్తుంది. ఫైనాన్స్ కోసం యాక్సిస్ బ్యాంక్, లోన్‌టాప్, బీమా అవసరాల కోసం రిలయన్స్ జనరల్ ఇన్సూరెన్స్, చోలా ఏం ఎస్, కోటక్ జనరల్ ఇన్సూరెన్స్‌లతో భాగస్వామ్యం కలిగి ఉంది. వచ్చే సంవత్సరంలో 1 మిలియన్ కొనుగోలుదారులను ICE (అంతర్గత దహన యంత్రాలు) నుండి ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలకు మార్చే లక్ష్యంతో జూయి పని చేస్తుంది. ఎలక్ట్రిక్ వాహ నాల కార్బన్ మూలకాలను తగ్గించే పనిని మాత్రమే కాకుండా ఆర్థిక వెసులుబాటులో కూడా స్నేహ పూర్వ కంగా ఉంటాయి. సంస్థ సీ ఈ ఓ ప్రణయ్ కొమ్ము మరియు సహా వ్యవస్థాపకుడు మహంత్ మల్లికార్జున ఈవీలను ముందుగా స్వీకరించినవారు. మహంత్ మల్లికా ర్జున ఒక ప్రముఖ IT కంపెనీ అయిన మెర్జెన్ ITకి నాయకత్వం వహిస్తున్న ఆధునాతన ఆలోచనా పరుడు. ఈ యాప్ మిషన్‌ను మరింత మెరుగుపరచడానికి, ఉన్నతీకరించడానికి ఫోర్బ్ కౌన్సిల్‌లో తన నైపుణ్యం, సభ్యత్వాన్ని తీసుకువచ్చారు. వారి సంయుక్త అనుభవం, అంకిత భావంతో జూయి బృందం భారతదేశంలో స్థానిక రవాణాపై గణనీయమైన ప్రభావాన్ని చూపాలని నిశ్చయించుకుంది. ముఖ్యంగా ఇది మరింత స్థిరమైనది, పర్యావరణ అనుకూలమైనది.



# మెదక్ ఎంపీ గా వెంకట్రామిరెడ్డి గెలుపు ఖాయం - కొట్టాల యాదగిరి

**-కెసిఆర్ కుటుంబం పై అక్రమ కేసులు సిగ్గుచేటు**

**-సంకల్ప బలంతోనే వివిధ ప్రాజెక్టుల నిర్మాణం**

**-బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపుతో సమగ్రాభివృద్ధి సాధ్యం**

**-బిఆర్ఎస్ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి కొట్టాల యాదగిరి ముదిరాజ్**



**గజ్వేల్ నియోజకవర్గం:16 ఏప్రిల్ 2024 ( ప్రజా కలం ప్రతినిధి )**

కేంద్రంలోని బిజెపి సర్కార్, ప్రధాని నరేంద్ర మోడీ ఉడుత ఊపులకు భయపడేది లేదని, అలాగే కెసిఆర్ కుటుంబంపై కక్షపూరితంగా నమోదు చేసిన కేసులకు తగిన విధంగా బుద్ధి చెప్తామని బిఆర్ఎస్ రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి, రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షులు, నాచగిరి ట్రస్టు బోర్డు మాజీ చైర్మన్ కొట్టాల యాదగిరి ముదిరాజ్ పేర్కొన్నారు. మంగళవారం వర్గల్ లో ఆయన మీడియాతో మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రేవంత్ రెడ్డి అమలుకు సాధ్యం కానీ హామీలు గుప్పించి అధికారం చేపట్టగా, ఇప్పటికే వంద రోజులు దాటుతున్నా అమలు చేయకపోవడం సిగ్గుచేటని నిలదీశారు. అంతేకాకుండా కెసిఆర్ సంకల్ప బలం, మాజీ మంత్రి హరీష్ రావు కృషి, అప్పటి కలెక్టర్, ఇప్పటి బిఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి చొరవ ఫలితంగానే మల్లన్న సాగర్, కొండ పోచమ్మ సాగర్, రంగనాయక సాగర్ నిర్మాణాలు పూర్తి చేసుకున్నట్లు స్పష్టం చేశారు. నిస్వార్ధంగా సేవలందించే మంచి మనస్తత్వం కలిగిన వెంకట రామిరెడ్డిని గెలిపించుకుంటే గజ్వేల్ సమగ్రాభివృద్ధి సాధ్యపడు తుందని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే సీఎం రేవంత్ రెడ్డి పంట రుణమాఫీ ప్రకటించినట్లు ఎద్దేవా చేశారు. రైతులు, యువత, వృద్ధులు, వితంతు మహిళలకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంతో వారి అగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.ధాన్యం కొనుగోలులో నిర్లక్ష్యం తగదని, రూ 500 బోనస్ వెంటనే ఇవ్వాలని, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అయితే వంద రోజుల్లో వివిధ పథకాలు అమలు చేస్తామని ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి పేదలను అధోగతిపాలు చేస్తుండగా, రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీకి రోజురోజుకు ఆదరణ పెరుగుతోందని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో 14 పార్లమెంటు స్థానాలు దక్కించుకోవడం ఖాయమని వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పడిగే రాజు, లింగ స్వామి, నరేష్, రమేష్, శేఖర్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ కోసం పనిచేసే కార్యకర్తకు

# కనీస గుర్తింపు లేదు

**-బిఆర్ఎస్ పార్టీలో అసంతృప్తి**

**-నూతన కమిటీలను ఏర్పాటు చేయాలి**




దుబ్బాక / రాయపోల్ ప్రజాకలం ప్రతినిధి ఏప్రిల్ 16.

రాష్ట్రస్థాయి నుంచి గ్రామస్థాయి వరకు బీఆర్ఎస్ పార్టీకి అసంతృప్తులు రోజుకు రోజుకు ఎక్కువవుతున్నారు. పనిచేసే కార్యకర్తలకు గుర్తింపు లేకుండా పోతుందని బీఆర్ఎస్ పార్టీ గొల్లపల్లి గ్రామ అధ్యక్షులు ఎల్లం, రామారం గ్రామ అధ్యక్షులు దుర్గయ్య, సయ్యద్ నగర్ గ్రామ అధ్యక్షులు పఠాన్ ఇమామ్ అన్నారు. సోమవారం రాయపోల్ మండలం గొల్లపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీలో కార్యకర్తలకు గుర్తింపు లేకుండా పోతుందన్నారు. ఎన్నికలప్పుడు మాత్రమే కార్యకర్తలు అవసరమన్నట్లు బీఆర్ఎస్ పార్టీ మండల బాధ్యులు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఏ కార్యక్రమం జరిగినా కార్యకర్తలకు సమాచారం ఇవ్వడం లేదని, ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మండలంలో పర్యటించినా సమాచారం లేకపోవడం కార్యకర్తలలో ఆందోళన కలిగిస్తుందన్నారు. సుదీర్ఘకాలంగా పార్టీలో పనిచేస్తున్న వారికి అవకాశాలు రావడంలేదని, పదవులు ఉన్నవారికే మళ్లీ అవకాశాలు ఇస్తున్నారని పార్టీ కోసం శ్రమిస్తున్న వారికి అవకాశం దక్కకుండా చేస్తున్నారని వారు పేర్కొన్నారు. ఏ పార్టీకైనా కార్యకర్తలే పట్టుకొమ్మలని కార్యకర్తలు లేనిది ఏ పార్టీ మనుగడ సాధించలేదన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయి గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటుంటే కార్యకర్తలను సమన్వయం చేస్తూ దిశా నిర్దేశం చేస్తూ పార్టీని బలోపేతం చేసే నాయకులు కరవయ్యారు. రాబోయే పార్లమెంటు ఎన్నికలలో కార్యకర్తలు అభ్యర్థి విజయం కోసం కష్టపడి పని చేయాలంటే నూతన కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలు కూడా రాబోతున్నాయని, పార్టీ బలోపేతం కోసం అధిష్టానం దిద్దుబాటు చర్యలు చేపట్టాలన్నారు. గ్రామస్థాయి నుంచి నూతన కమిటీలను మండల అధ్యక్షుడిని మార్పు చేయాలన్నారు. కష్టపడే కార్యకర్తలను గుర్తించి పార్టీ పదవులలో అవకాశం కల్పించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉదయపూర్ గ్రామ ఉపాధ్యక్షులు స్వామి, కొత్తపల్లి గ్రామ యూత్ అధ్యక్షులు స్వామి, మాజీ వార్డు సభ్యులు నాగులు, భూతు అధ్యక్షులు ఆంజనేయులు, నాయకులు సందీప్ రెడ్డి, మహేష్, నర్సింలు, మహేష్, స్వామి, పెరుమని స్వామి, శ్రీనివాస్, బాలరాజ్, స్వామి, బాబా, సత్యనారాయణ, గౌస్, నాగరాజ్, సందీప్, చంద్రయ్య, మల్లేశం, రమేష్, సత్యనారాయణ, రమేష్, హుస్సేన్, స్వామి, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# సేల్ డీడ్ పత్రాలు మిస్సింగ్...!

**ఒరిజినల్ డాక్యుమెంట్లు ఇచ్చిన వ్యక్తులకు తగిన బహుమతి**

మెదక్ ఏప్రిల్ 16(ప్రజాకలం ప్రతినిధి )ఒరిజినల్ సేల్ డీడ్ డాక్యుమెంట్లు మిస్ అయినట్లు బాధితుడు వినయ్ కుమార్ సింగ్ సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం



भारतीय गैर न्यायिक
एक सौ रुपये
Rs. 100
₹. 100
ONE HUNDRED RUPEES
भारत INDIA
INDIA NON JUDICIAL
తెలంగాణ तेलंगाना TELANGANA
SALE DEED

విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. మంగళవారం అయన మాట్లాడుతూ బ్యాంక్ ఉద్యోగికి చెందిన స్థిరస్తి కాగితలు సేల్ డీడ్ నంబర్ -9920/2017 ఒరిజినల్ డాక్యుమెంట్లు గత నెల మార్చి 12, 2024 న అన్నారం నుండి గాగిల్లాపూర్ మధ్య హైవే 765డి రహదారిలో పత్రాలు పోయాయని తెలిపారు. సంగారెడ్డి జిల్లా ప్రకృతి నివాస్, అన్నారం కు బాధితుడు వినయ్ కుమార్ గుమ్మడిదల పోలీసులకు పిర్యాదు చేశారు...

ఈ లింక్ డాక్యుమెంట్లు ఎవ్వరికైనా దొరికితే సెల్ నంబర్..ం918790547117 ఫోన్ చేసి ఇచ్చిన వారికి తగిన పారితోషికం ఇవ్వబడుతుంది.. పై విషయమై గుమ్మడిదల పోలీసులకు పిర్యాదు చేసినట్లు బాధితుడు వినయ్ కుమార్ విలేకరులతో పేర్కొన్నారు...

## మంజీర నదిలో గుర్తుతెలియని మృతదేహం లభ్యం

మెదక్ ఏప్రిల్ 16(ప్రజాకలం ప్రతినిధి)కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి ఏడుపాయలకు వెల్లి దారిలో ఫస్ట్ బ్రిడ్జ్ సమీపంలో మంజీరా నదిలో గుర్తు తెలియని వ్యక్తి చనిపోయినట్టు కొల్చారం ఎస్ఐ మహమ్మద్ గౌస్ తెలిపారు.సంఘటనా స్థలాన్ని కొల్చారం ఎస్ఐ ముహమ్మద్, మెదక్ రూరల్ సీఐ కేశవులు సందర్శించి మృతదేహాన్ని బయటకు తీయించారు.మృతుని వయస్సు సుమారు 27 సంవత్సరాలు ఉంటుందని తెలిపారు.బిస్కట్ కలర్ హాఫ్ బనియన్,బ్లూడ్రాయర్, కుడిచేతిపైన స్టార్ నమూనా గల పచ్చ బొట్టు ఉందన్నారు.మంజీరా ఒడ్డున చేపలు పట్టే గాలం ఉన్నట్టు వారు తెలిపారు.చేపలు పట్టడానికి వెల్లి ప్రమాదవశాత్తు వాగులో పడి చనిపోయినట్టు భావిస్తున్నారు.మృతుడి గురించి వివరాలు తెలిస్తే 8712657919(SIP కుల్చారం),8712657916 (CIP మెదక్ రూరల్) కు సమాచారం ఇవ్వాలని వారు కోరారు.



# ధాన్యాన్ని ఆర్ అండ్ బి రోడ్లపైన అరపోయారదు



నెక్కొండ ఏప్రిల్ 16(ప్రజా కలం):మండల పరిధిలోని సాయిరెడ్డి పల్లి గ్రామం రెడ్లవాడ వెళ్లే ఆర్ %డ% బి రోడ్డు పైన రైతులు మొక్కజొన్న ధాన్యాన్ని పోయకూడదని స్థానిక నెక్కొండ మండల తశీల్దార్ కి తెలంగాణ గిరిజన రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మాలోతు వెంకన్న నాయక్ రిప్రజెంటేషన్ ఇచ్చారు. మాలోత్ వెంకన్న నాయక్ మాట్లాడుతూ గత సంవత్సరం ఏ బి తండా గ్రామ పంచాయతీకి చెందిన మాలోత్ రమేష్ తండ్రి మంచా నెక్కొండ, పర్వతగిరి వెళ్లే దారిలో రైతులు మొక్కజొన్న ధాన్యాన్ని రోడ్డుపైన ఆరాపోయడం వలన మాలోత్ రమేష్ బైక్ పైన వెళ్తుండగా ధాన్యం పోసిన స్థలం వద్ద రాయిని డికొని అక్కడికక్కడే మృతి చెందాడు ఈ బాధాకరమైన ఘటన ఏ కుటుంబాలలో జరగకూడదని స్థానిక ఎమ్మార్వో ని కలిసి మాలోత్ వెంకన్న నాయక్ వివరించరు. ట్రైబల్ ఆర్గనైజేషన్ మండల నాయకులు భూక్యా సురేష్ నాయక్ లంబడి ఐక్యవేదిక వరంగల్ జిల్లా అధ్యక్షులు మాలోత్ దేవేందర్ నాయక్, మాలోతు నితీష్ నాయక్, శివనాయక్, శ్రీనివాస్ నాయక్ మరియుతదితరులు పాల్గొన్నారు.

# అజామాబాద్ బీజేపీ బూత్ కమిటీ ఎన్నిక



ఎల్లారెడ్డి ఏప్రిల్ 16 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మండలంలోని అజామాబాద్ గ్రామంలోని 231 వ బూత్ లో బీజేపీ నూతన కమిటీని మంగళవారం రాత్రి ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు బీజేపీ మండల అధ్యక్షులు పెద్దెడ్లనర్సింలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ బూత్ కమిటీ అధ్యక్షులుగా రావుల కృష్ణ, రవి గౌడ్, అశోక్, సాయిచరణ్, ప్రవీణ్,నవీన్, సాయిరాం, రమేష్, యువమోర్చ గ్రామకమిటీ అధ్యక్షులుగా తుపాకీ సాయిలు, అనిల్, చరణ్,విష్ణు, క్రిష్ణమూర్తి,తన్వీర్, దశగౌడ్ లను నియమించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి నరేష్ పీకే, మండల ఉపాధ్యక్షులు వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు సాయిరెడ్డి, లక్ష్మరెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు...

# నేటి నుంచి హాజీపూర్ తండాలో

**- సేవాలాల్ మహారాజ్, జగదాంబ మాత విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు**

**- మూడు రోజులపాటు నిత్యాన్నదానం**



ఎల్లారెడ్డి ఏప్రిల్ 16 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మండలంలోని హాజీపూర్ తండాలో నూతనంగా నిర్మించిన సేవాలాల్ మహారాజ్, జగదంబ మాత ఆలయ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మంగళవారం తండావాసులు తెలిపారు.

నేటి నుంచి మూడు రోజులపాటు ఆలయం వద్ద ప్రత్యేకంగా యజ్ఞ హోమం నిర్వహించడం జరుగుతుందన్నారు. చివరి రోజు విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ఉంటుందని వారు తెలిపారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో, పచ్చని తోరణాలతో ముస్తాబు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ గ్రామాల ప్రజలు, గిరిజన ముద్దుబిడ్డలు అందరూ అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు. మూడు రోజులపాటు ఆలయం వద్ద నిత్యాన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

# ప్రజా కలం వార్తకు స్పందన

ఏర్గట్ల:(ప్రజా కలం ప్రతినిధి) ఏప్రిల్ 16

'చలివేంద్రం' ప్రారంభం ఎప్పుడు? అనే శీర్షికపై ఏప్రిల్ 16న ప్రజా కలం పత్రికలో వచ్చిన వార్తకు స్పందించిన పంచాయతీ అధికారులు మంగళవారం ఉదయం తొర్తి గ్రామంలో చలివేంద్రం ప్రారంభించారు. అధికారులు తొందరగా స్పందించి చలివేంద్రం ప్రారంభించడంతో ప్రయాణికులు, గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.




# జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో....

## - విద్యార్థులకు కంటి పరీక్షల నిర్వహణ



ఎల్లారెడ్డి ఏప్రిల్ 16 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి పట్టణంలోని టీఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ హాస్టల్లో విద్యార్థులకు మంగళవారం జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 371 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు చేసినట్లు ప్రిన్సిపల్ కృతామూర్తి తెలిపారు. వీరిలో 24 మందికి దృష్టిలోపం ఉన్నట్లు గుర్తించామని, మరో ఇద్దరికి మెల్లకన్ను ఉన్నట్లు గుర్తించి, వీరిని సరోజినీ దేవి కంటి ఆసుపత్రికి పంపనున్నట్లు ఆయన స్పష్టం చేశారు.

అలాగే మరో 14 మంది విద్యార్థులకు చిన్న చిన్న కంటి లోపాలు ఉన్నట్లు గుర్తించి వారికి అవసరమైన మందు గోలీలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ వైద్య శిబిరంలో వైద్యులు ఆర్ సంజయ్ కుమార్, ఎస్ సంగీత, నేత్ర వైద్య సహాయ అధికారి హరికిషన్ రావు, ఏఎన్ఎంలు ఇందిరా, సునీత, ఆశా వర్కర్ లావణ్య, సంధ్య, ఫార్మసిస్ట్ రవితేజ, డ్రైవర్ సిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# రాంగ్ రూట్లో వాహనాలు నడపకూడదు

**-డి.ఎస్.పి డాక్టర్ రాజేష్**



ప్రజాకలం ప్రతినిధి ఏప్రిల్ 16 : నేషనల్ హైవే పై వాహనదారులు రాంగ్ రూట్లో ప్రయాణం చేయకూడదని మెదక్ డిఎస్పి రాజేష్ చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లాదుర్గం పోలీస్ సర్కిల్ పరిధిలోని టేక్మాల్, అల్లాదుర్గం, పెద్ద శంకరంపేట్, పోలీస్ స్టేషన్ల పరిధిలోని నేషనల్ హైవే సర్వీస్ రోడ్లలో మెయిన్ రోడ్లలో వాహనదారులు రాంగ్ రూట్లో ప్రయాణాలు చేసి ప్రమాదాలు తెచ్చుకుం టున్నారని అన్నారు. రాంగ్ రూట్లో ప్రమాదం సంభవిస్తే మరణించిన కుటుంబానికి ఇన్సూరెన్స్ రాదని అన్నారు. కుటుంబ సభ్యులు తనపై ఆధారపడి ఉన్నారని గుర్తించి వాహనదారులు రాంగ్ రూట్లో ప్రయాణం చేయకూడదని అని సూచించారు. చాలాసార్లు మండలాల పోలీసులు తనిఖీలు చేసినప్పుడు రాంగ్ రూట్ ప్రయాణం చేయకూడదని చెప్తున్నప్పటికీ వాహనదారులు రాంగ్ రూట్ లో ప్రయాణం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వాహనదారులు నెంబర్ ప్లేట్స్ మార్చుకొని రోడ్లపై తిరుగుతున్నారని అట్టి వాహనం సిజ్జు చేసి జరిమాన విధించడం జరుగుతుం దని డి.ఎస్.పి డాక్టర్ రాజేష్ చెప్పారు.

# ఎల్లమ్మ తల్లి దీవెనలతో అందరూ బాగుండాలి

## ఎంపీటీసీ పాల్వంచ అరుణ కృష్ణ గౌడ్



మెదక్ ఏప్రిల్ 16(ప్రజాకలం ప్రతినిధి) రేణుక ఎల్లమ్మ తల్లి దీవెనలతో అందరు చల్లగా ఉండాలని రాచర్ల సంధ్య ప్రవీణ్, పాల్వంచ అరుణ కృష్ణ గౌడ్( ఎంపిటిసి ) గౌడ్, హన్ మాన్ సింగ్ దంపతులు కోరుకున్నారు. అమ్మను నమ్ముకుని చేసిన పనులు సత్ఫలితాలని స్తాయని పేర్కొన్నారు. కొల్చారం మండల కేంద్రంమైన కొల్చారంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తృతీయ వార్షికోత్సవము అనంతరం 16వ మంగళవారం శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో రాచర్ల సంధ్య ప్రవీణ్ పఠాన్ చెరువు,పాల్వంచ అరుణ కృష్ణ గౌడ్( ఎంపీటీసీ ), హన్ మాన్ సింగ్ కూకట్ పల్లి ,దంపతులచే శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో అభిషేక, అలంకరణ,అర్చన కార్యక్రమం నిర్వహించగా చల్లూరి కృష్ణ శర్మ,సాగరికల మంత్రోచ్ఛహరణల మధ్య ఘనంగా జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో , ఎంపీడీఓ లక్ష్మి నర్సింలుచారి , సూపరిండెంట్ విట్టల్ నాయక్, ఏపీఓ మైపాల్ రెడ్డి,రామకృష్ణ గౌడ్,దుర్గా గౌడ్,సంగమేశ్వర్, ప్రభాకర్, దేవన్నగారి శేఖర్,కృష్ణమూర్తి,ఆవుసుల పాండురంగచారి(రిపోర్టర్)భాస్కర్ ,మాజీ ఉప సర్పంచ్ చెన్నయ్య, మహేశ్వర్ రెడ్డి,రామాగౌడ్,పాపగౌడ్, లక్ష్మి నారాయణ గౌడ్, శ్రీనివాస్ గౌడ్,అరుణ్ గౌడ్,చక్రదర్ గౌడ్ ,కిష్టయ్య,పంచాయతీ సెక్రటరీలు సంధ్య, స్వాతి, మమత,సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దమ్మ అశోకరాజ్య స్థాపనకు పునరంకితమవుదాం



ఆర్మూర్:(ప్రజా కలం ప్రతినిధి) ఏప్రిల్ 16

భారతదేశ కీర్తి ప్రతిష్టను ప్రపంచానికి చాటిన ఏకైక ధర్మ చక్రవర్తి మహా సామ్రాట్ అశోక చక్రవర్తి 2368వ జయంతి కార్యక్రమాన్ని మంగళవారం ఆర్మూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో దళిత, వామపక్ష,విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ డివిజనల్ కార్యదర్శి పల్లపు వెంకటేష్, పట్టణ కార్యదర్శి కుతాడి ఎల్లయ్య, జమాతే ఇస్లామీ హింద్ కార్యవర్గ సభ్యులు మహమ్మద్ రఫీ, అబ్దుల్ జబ్బర్,మహమ్మద్ సాజిద్, మరియు ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కన్వీనర్ మూగ ప్రభాకర్, ఉపాధ్యక్షులు షెట్పల్లి నారాయణ, ఆల్ మాలా స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు అంగరి ప్రదీప్,ఆర్మూర్ మున్సిపల్ కార్మిక సంఘ అధ్యక్షులు పింజ అశోక్ లు పాల్గొని సామ్రాట్ అశోకుని చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ 32 లక్షల 56వేల కిలోమీటర్ల సువిశాల అఖండ భారతాన్ని 42సంవత్సరాల పాటు ఏకచత్రాధిపత్యంగా పరిపాలిం చిన గొప్ప చక్రవర్తి అశోకుడని కొనియాడారు. అశోక చక్రవర్తి తన సంక్షేమ ప్రజా పాలనలో ప్రజలంతా తన బిడ్డలని ధర్మమే సమస్త జీవకోటిని రక్షిస్తుందని బలంగా నమ్మి గౌతమ బుద్ధుని ధమ్మ సందేశాన్ని విశ్వవ్యాప్తం చేసి తన రాజ్యంలో మానవ విలువలు పెంపొందించిన గొప్ప రాజు అని వారు అభివర్ణించారు. అశోకుడి ప్రజా సంక్షేమ స్వర్ణ యుగ పాలనలోని అశోక ధర్మ చక్రం మన జాతీయ పతాకంలో అలాగే సారనాథులోని అశోకుడు ప్రతిష్టించిన ఏకశిలా స్తంభం మీద నాలుగు సింహాల తలాటం మన దేశ అధికార ముద్రకు నిదర్శనం అని పేర్కొన్నారు. బుద్ధుడు ప్రబోధించిన దమ్మ మార్గాన్ని అశోక చక్రవర్తి ప్రజాసంక్షేమ పాలనను బాబాసాహెబ్ అంబేద్కర్ కోరుకున్న ప్రభుద్ద భారత్ నిర్మాణం దిశగా అశోక రాజ్య స్థాపనకై ప్రతి బహుజనుడు నడిచి బుద్ధుడు, అశోకుడు, అంబెద్కర్ కలలు గన్న శోకం లేని, స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావంలతో కూడిన పరిపాలన కొరకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రచర్ల సాయిరాం,ప్రకాష్, రాజేష్, మోహన్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# వీర హనుమాన్ శోభాయాత్ర గోడపత్రిక ఆవిష్కరణ




గజ్వేల్:16 ఏప్రిల్ ( ప్రజా కలం ప్రతినిధి ) గజ్వేల్ శ్రీ సీతారామ ఉమామహేశ్వర ఆలయంలో మంగళవారం భజరంగ్ దళ్, విశ్వహిందూ పరిషత్, హైందవ సోదరుల ఆధ్వర్యంలో వీర హనుమాన్ శోభాయాత్ర గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పురోహితులు రాజశేఖర శర్మ మాట్లాడుతూ ఈ నెల 23 న హనుమాన్ జన్మ దినోత్సవం పురస్కరించుకుని శ్రీ సీతారామ ఉమామహేశ్వర ఆలయం నుండి పుర వీధుల గుండా సంతోషిమాత ఆలయం వరకు శోభాయాత్ర నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో హైందవ సోదరులు పెద్ద ఎత్తున పాల్గొని హిందువుల ఐక్యత చాటాలని హైందవ సనాతన ధర్మాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్క హిందువు పై ఉందని ప్రతి ఇంటి నుండి ఒకరు చొప్పున కాషాయ జెండా పట్టుకుని ఈ శోభాయాత్ర లో చిన్న పెద్ద అందరూ పాల్గొనాలని కోరారు

# బీజేపీ లో చేరిన ముదిరాజ్ యువకులు



గజ్వేల్ నియోజకవర్గం:16 ఏప్రిల్ 2024 ( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ నియోజకవర్గం మార్కూక్ మండల కేంద్రంలో మంగళవారం గ్రామంలోని ముదిరాజ్ యువకులు మర్కూక్ మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు సాయిరెడ్డి రాంరెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ పార్టీలోకి చేరడం జరిగింది. వారికి బీజేపీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన సాయిరెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ యువత బీజేపీ వైపు చూస్తుందని మెదక్ ఎంపీ గా బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావు గెలుపు ఖాయం అని అన్నారు.

విధ పార్టీల నుండి బీజేపీలో చేరిన యువకులు కనమైన నవీన్, తూప్రాన్ నవీన్, చిట్టమైన శ్రీకాంత్, ములుగు సాయికుమార్, దండు బాబు ఉన్నారు. వారితో పాటు బీజేపీ నాయకులు సంజీవ్ రెడ్డి, పుట్ట ఆంజనేయులు, లింగ భాస్కర్, మైసిగారి బాలకృష్ణ, కృష్ణమూర్తి, సంతోష్ గౌడ్, నరేష్, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



# కావ్య పై విమర్శలు చేస్తే తగిన గుణపాఠం చెప్తాం

- వర్ధన్నపేటలో చేసిన కబ్జాలు చాలాక పార్లమెంటు పై పడ్డ ఆరూరి
- యువత బిజెపి మాయలో పడొద్దు
- భారీ మెజార్టీతో కావ్య గెలవబోతుంది
- ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షుడు,ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్

హనుమకొండ ఏప్రిల్ 16 ప్రజా కలం ప్రతినిధి

కాంగ్రెస్ పార్టీ వరంగల్ పార్లమెంటు అభ్యర్థి కడియం కావ్య పై తప్పుడు ప్రచారం చేస్తున్న వారిని బట్టలూడదీసి కొడతామని ఎన్ఎస్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ హెచ్చరించారు. ఆరూరి రమేష్ వర్ధన్నపేట అసెంబ్లీ నియోజకవర్గంలో చేసిన కబ్జాలు చాలవన్నట్లు ఇప్పుడు పార్లమెంటు నియోజకవర్గంలోని భూములు కబ్జా చేసేందుకు తయారయ్యారని ఎద్దేవా చేశారు. మంగళవారం హనుమకొండ హంటర్ రోడ్డు లోని డి కన్వెన్షన్ హాల్లో ఏర్పాటు చేసిన ఎన్ ఎస్ యు ఐ ఉమ్మడి జిల్లా పార్లమెంట్ స్థాయి సన్నాహక సమావేశం ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు పల్లకొండ సతీష్ అధ్యక్షతన నిర్వహించగా ముఖ్యఅతిథిగా ఏఐసిసి సెక్రటరీ రోహిత్ చౌదరి, వరంగల్ పార్లమెంట్ ఇంచార్జి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి,వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు, భూపాల్ పల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య లు పాల్గొనగా బల్మూరి వెంకట్ మాట్లాడుతూ 40 సంవత్సరాల రాజకీయ చరిత్రలో ఎలాంటి మచ్చలేని కడియం శ్రీహరి కూతురు కడియం కావ్య పై తప్పుడు విమర్శలు చేసే బిజెపి నాయకులకు తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. కేసీసీ సెక్రెటరీ రోహిత్ చౌదరి మాట్లాడుతూ వరంగల్లో టిఆర్ఎస్, బిజెపి ప్రజల విశ్వాసాన్ని కోల్పోయాయని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య గెలుపు ఖాయమన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలను అమలు చేస్తామని యువతకు తెలిపారు. యువతకు రాజకీయాల్లో అవకాశం కల్పించేది కేవలం కాంగ్రెస్ పార్టీనే అని అనడానికి యశస్విని రెడ్డి, బల్మూరి వెంకట్, కడియం కావ్యలే నిదర్శనమని అన్నారు. కడియం శ్రీహరి మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం మతోన్మాద రాజకీయాలు చేస్తూ దేశంలో అశాంతిని ప్రేరేపిస్తుందని అన్నారు.

గత ఎన్నికలలో బిజెపి పార్టీ ఇచ్చిన హామీలను ఒకటి కూడా నెరవేర్చకుండా కుల మత రాజకీయాలు చేస్తూ ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ కాలం గడిపారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షురాలు చందనారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమాకాంత్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇవి. శ్రీనివాస్, బట్టి శ్రీనివాస్, బంక సరళ,కత్తి వెంకటస్వామి, కార్పొరేటర్లు శ్రీమాన్, మామిళ్ల రాజు, అలువాల కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

# మాదిగలకు నమ్మకద్రోహం చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలి



ప్రజాకలం ప్రతినిధి భద్రాచలం ఏప్రిల్ 16 మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధికార ప్రతినిధి అలవాల రాజా పెరియార్ మాట్లాడుతూ .....నిన్న నారాయణఖేడ్ కాంగ్రెస్ జన జాతర సభలో రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణలోని మాదిగలలో రేవంత్ రెడ్డికి అంత ప్రచారం లేనప్పుడు మంద కృష్ణ మాదిగ ఏర్పాటుచేసిన ప్రతి బహిరంగ సభకు రేవంత్ రెడ్డిని ఒక అతిధిగా పిలిచి రేవంత్ రెడ్డినీ దగ్గర అయ్యేలాగా రాజకీయంగా ఆయనకు గుర్తింపు తెచ్చిందే మందకృష్ణ మాదిగ గారిని తెలిపారు అలాంటి మందకృష్ణ మాదిగ గారిని విమర్శించే స్థాయి రేవంత్ రెడ్డికి లేదని. రేవంత్ రెడ్డి రాజకీయాల మొదలు పెట్టమందుకే మందకృష్ణ మాదిగ గారు దేశం మొత్తం మాదిగల వైపు చూసే ఉద్యమాన్ని నడిపిన ఘనత మంద కృష్ణ మాదిగ దాని తెలిపారు . కెసిఆర్ మంద కృష్ణ మాదిగ గారిని అరెస్టు చేపిచ్చినప్పుడు కృష్ణ మాదిగ గారికి బెయిల్ ఇప్పిచ్చానని ముఖ్యమంత్రి హోదాలో వచ్చి అబద్దాలు రేవంత్ రెడ్డి చెబుతున్నారని రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలు మొత్తం అవాస్తవ్వాలని ఆయన తెలిపారు .కేసీఆర్ .రేవంత్ రెడ్డి గారిని అరెస్టు చేపించి ఆయన కూతురు పెళ్లి వరకు కూడా బేలు మంజూరు చేపించకపోతే మందకృష్ణ మాదిగ నే రేవంత్ రెడ్డికి అండగా నిలిచారని ఆయన గుర్తు చేశారు. ప్రతిసారి ప్రతి సభలో మాదిగల వల్లనే జడ్పీటీసీ అయ్యానని ఎమ్మెల్యేని అయ్యానని ఎంపీ ని అయ్యానని ఎన్నో సందర్భాల్లో రేవంత్ రెడ్డి చెప్పిన విషయాలు ఆయన గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి ప్రతి ఎదుగుదలలో మాదిగలు అండగా నిలబడి ఓట్లు వేసి ముఖ్యమంత్రి అయ్యేదాకా అండగా ఉన్న మాదిగలను విస్మరించి వర్గీకరణ వ్యతిరేకి అయినా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ కార్గే తో కలిసి తెలంగాణలో మాదిగలకు పార్లమెంట్ ఎన్నికల్లో ఎస్సీ రిజర్వేషన్స్ స్థానాలలో ఒక్క ఎంపీ సీట్ అయినా ఇవ్వకుండా రాజకీయంగా అనచివేస్తున్నప్పుడు మాదిగల నుండి రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకత తీవ్ర రూపంలో వస్తుండడంతో. మాదిగల పైన బాగా ప్రేమ ఉన్నట్టు మొసలి కన్నీరు కారుస్తున్న రేవంత్ రెడ్డికి రాజకీయంగా మాదిగలు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ప్రతిసారి నీకు అండగా నిలిచిన మంద కృష్ణ మాదిగ విమర్శిస్తున్నావంటే తల్లి పాలు తాగి రొమ్మును గుద్దే నీచ రాజకీయ సంస్కృతి రేవంత్ రెడ్డిదని స్పష్టం చేశారు. ఇంకెప్పుడైనా మంద కృష్ణ మాదిగ ని విమర్శిస్తే మాదిగల అగ్రహానికి గురై తెలంగాణలో రాజకీయ పుట్టగతులు ఉండవని దానికి తగిన రాజకీయ మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. ఇప్పటికైనా మాదిగలకు క్షమాపణ చెప్పి తెలంగాణలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు ఎంపీ స్థానాలలో వరంగల్. నాగర్ కర్నూల్ టికెట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు మరియు కంటోన్మెంట్ అసెంబ్లీ సెగ్మెంట్లో మాదిగల నుండి అభ్యర్థిని నిలబెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణలో మాదిగల ఉనికిని ప్రశ్నార్ధకం చేస్తున్న రేవంత్ రెడ్డికి జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మంద కృష్ణ మాదిగ నాయకత్వంలోమాదిగల తిరుగుబాటు ఎలా ఉంటుందో ఓటుబ్యాంకుతో రుచి చూపిస్తామని హెచ్చరించారు ..


శ్రీ గోకులం రియల్ ఎస్టేట్
ప్లాట్లు & భూములు అమ్మబడును మరియు కొనబడును
మా విలువైన కస్టమర్లకు, బంధుమిత్రులకు,
అధికారులకు, శ్రేయోభిలాషులకు
శ్రీరామ నవమి
శుభాకాంక్షలు
SALE
PLOTS & LANDS
Sales & Purchase
బంటు రమేష్
సెల్ : 9848548021

## శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా

తుర్కపల్లి(ప్రజాకలం)

తుర్కపల్లి మండల కేంద్రంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం గణపతి పూజ,



అష్టోత్తర శతఘటభిషేకం, ప్రతిష్ట దేవతలకు అభిషేకాలు, మాన్య సహిత శ్రీరామ రుద్రా హెూమం కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలను గ్రామ పురోహితుడు వెన్నకూచి రమాకాంత్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణులు ప్రదీప్ శర్మ ,రాఘవాచారి, గ్రామస్తులు పడాల శ్రీనివాస్, కళాసికం అమరేందర్, బోరెడ్డి రాంరెడ్డి, పడాల శ్రీకాంత్, బోరెడ్డి మహిపాల్ రెడ్డి ,కళాశికం జగదీష్, ఇమ్మడి సంతోష్ ,ఆదిమూలం సురేష్, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## నేడు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య రాక

తుర్కపల్లి(ప్రజాకలం)



తుర్కపల్లి మండలం గంధ మల్ల గ్రామానికి నేడు ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు బీర్ల ఐలయ్య వస్తున్నట్లు గంధ మల్ల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు జింకల ఎల్లేష్ యాదవ్ తెలిపారు మంగళవారం ఆయన మాట్లాడుతూ గంధ మల్ల గ్రామంలో నిర్వహిస్తున్న జిల్లాస్థాయి టోర్నమెంట్ ఫైనల్ కప్పు అందజేయడానికి ముఖ్యఅతిథిగా వస్తున్నట్లు క్రీడాకారులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు

## శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్నదానం

శామీర్ పేట, ఏప్రిల్ 16 (ప్రజా కలం) : శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్నదానం నిర్వహించారు. మండల కేంద్రం శామీర్ పేట లోని శ్రీ



రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి ఓడి బియ్యం సమర్పించి ముక్కులు తీర్చుకున్నారు. శామీర్ పేట మండలం మజీద్ పూర్ గ్రామానికి చెందిన కొప్పిశెట్టి వెంకట్రావు- రేణుక దంపతులు, వారి కుటుంబ సభ్యులు హరి స్వరూప్- స్వరూప దంపతులు, జాహ్నవి అన్నదానం నిర్వహించారు. వివిధ గ్రామాల భక్తులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రాజీవ్ రహదారి పై వెళ్లే భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు.

## ముఖ్య నాయకుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న టీపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి

మహేశ్వరం, ఏప్రిల్ 16, (ప్రజా కలం)

మహేశ్వరం నియోజవర్గం పరిధిలోని సరూర్ నగర్ డివిజన్ అశోక ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ముఖ్య నాయకుల ఆత్మీయ సమ్మేళన సమావేశంలో కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు టీపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.అనంతరం టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే ప్రజలు దేశవ్యాప్తంగా గత 10 ఏళ్లలో బిజెపి వారు బిఆర్ఎస్ దోపిడి పాలన తో విసిపోయారని తెలిపారు, అదే క్రమంలో గడిచిన 100 రోజుల్లోనే కాంగ్రెస్ ఇచ్చిన మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు మహాలక్ష్మి, రైతు భరోసా, ప్రతి కుటుంబానికి 200 ఉచిత విద్యుత్,యువ వికాసం హామీలను ప్రజలు గుర్తించాలని అన్నారు,అదేవిధంగా చేవెళ్ల పార్లమెంట్ నుంచి మన గడ్డం రంజిత్ రెడ్డి గారిని భారీ మెజార్టీతో గెలిపించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు ముఖ్య నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్న విజయవంతం చేసినందుకు వారికి పేరుపేరునా దేప భాస్కర్ రెడ్డి గారు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమాంలో అతిథిగా రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి ,మాజీ తీగల కృష్ణ రెడ్డి , టీపీసీసీ నిజాముద్దీన్, బడంగ్పేట్ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి,మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి డివిజన్ బోయిన్ శంకర్ యాదవ్, యువజన ధనరాజ్ గౌడ్,మహిళ అధ్యక్షురాలు అరుణ, బీర బాలకృష్ణ,చిక్కుల శివ ప్రసాద్, నందీగామా నర్సింహ, గంగం కిషోర్ కుమార్, జంగారెడ్డి, ఇమ్రాన్, జావిద్,రమేష్ గౌడ్, మల్లేష్, పులి గౌడ్, సుధాకర్ గౌడ్, షఫీ, మణికంఠ భాస్కర్ నాగరాజ్,జనార్దన్ గౌడ్ సంగీత,శైలజ,సుశీల మైనార్టీలు తదితరులు పాల్గొన్నారు..





## కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలి

### బూత్ స్థాయి కార్యకర్తల సమావేశం పాల్గొన్న టిపిసిసి కార్యదర్శి ఏలిమేటి అమరేందర్ రెడ్డి

మహేశ్వరం, ఏప్రిల్ 16, (ప్రజా కలం)

కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని టిపిసిసి కార్యదర్శి ఏలివేటి అమరేందర్ రెడ్డి అన్నారు.మహేశ్వరం నియోజకవర్గం అల్మాసన్గాడ గ్రామంలో చేవెళ్ల పార్లమెంటు ఎన్నిక సందర్భంగా బూత్ స్థాయి కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డి భారీ మెజార్టీ గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పని చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే ఏలిమేటి అమరేందర్ రెడ్డి, టిపిసిసి నియోజకవర్గం ఇంచార్జ్ నిజాముద్దీన్, బడంగ్ పేట్ ఇన్చార్జి బొక్క జంగారెడ్డి, ఏనుగు జంగారెడ్డి, దేప భాస్కర్ రెడ్డి,బంగారు సత్యనారాయణ గోవర్ధన్ రెడ్డి, నవారు మల్లారెడ్డి, వెంకటేష్, వంగేటి మధుసూదన్ రెడ్డి, అచ్చన్న శ్రీనివాస్, కార్పొరేటర్లు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ ఎంపీ అభ్యర్థిని గెలిపించండి

### పోచంపల్లి సిపిఎం మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి


భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 16, (ప్రజా కలం)

నిరంతరం ప్రజా సమస్యల పైన అనేక పోరాటాలు నిర్వహిస్తున్న భువనగిరి నియోజకవర్గ పార్లమెంట్ ఎంపీ సీపీఎం అభ్యర్థి ఎండి జహంగీర్ గెలిపించాలని పోచంపల్లి సిపిఎం మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి అన్నారు. మంగళవారం రోజున పోచంపల్లి పట్టణ కేంద్రంలో ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి సంఘం నుండి నేటి వరకు ప్రజా సమస్యలపై పోరాడుతున్న జాంగిర్ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని నియోజకవర్గ ప్రజలంతా ఆదరించి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేయాలని కోరారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ఎన్నో హామీలను ఇచ్చి అమలు చేయలేదని ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్ శక్తులకు అప్పచెప్పి పేద ప్రజల పైన అధికా హారాలు మోపిందని ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బిజెపికి తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. వివిధపార్టీల నాయకులకు డబ్బు సంచులతో బరిలో ఈసారి తప్ప కనీసం పార్లమెంట్ సరిహద్దులు కూడా తెలియదన్నారు. ప్రజా సమస్యలపై అవగాహన ఉన్న గెలిపిస్తే భువనగిరి నియోజకవర్గం అభివృద్ధికై పనిచేస్తాడని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు ప్రసాదం విష్ణు, మంచాల మధు, పట్టణ నాయకులు దుబ్బాక జగన్ యాదగిరి పాల్గొన్నారు.



## పేదవాళ్ల బ్రతుకులు బాగుపడాలంటే బిజెపికి ప్రతి ఒక్కరు ఓటు వేయాలి

### -మల్కాజ్గిరి బిజెపి ఎంపీ అభ్యర్థి ఈటెల రాజేందర్
### -బి ఆర్ ఎస్ పార్టీ నుంచి బిజెపిలో చేరిన మాజీ ఎంపీపీ చంద్రశేఖర్ యాదవ్





శామీర్ పేట, ఏప్రిల్ 16 ( ప్రజా కలం ): పేదవాళ్ల బ్రతుకులు బాగుపడాలంటే ప్రతి ఒక్కరు బిజెపికి ఓటు వేయాలని మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. మంగళవారం శామీర్ పేట మండలం తూముకుంటలోని రాష్ట్ర ఎంపీపీల ఫోరం ఫౌండర్ ప్రెసిడెంట్, శామీర్ పేట మాజీ ఎంపీపీ బొల్లె బోయిన చంద్రశేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో ఆయన నివాసంలో మల్కాజ్గిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ సమక్షంలో భారీ ఎత్తున బి ఆర్ ఎస్ పార్టీ నుంచి బిజెపిలోకి చేరారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ ఎంపీ ఎన్నికలకు రేవంత్ ఇచ్చిన హామీలకు పొంతన లేకుండా పోయిందన్నారు. మోకాలికి, బోడగుండుకు ముడి పెట్టి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని విమర్శించారు. మేడ్చల్ లో కాంగ్రెస్ పార్టీ కి ప్రజాబలం, ప్రజాదరణ లేదని తెలిపారు. బీజేపీలో చేరేవారు త్యాగం చేస్తున్నట్టు లెక్కని, త్యాగధనులకు స్వార్థ పరుల మధ్య పోటీ అన్నారు. సుస్థిర పాలన కొనసాగాలంటే.. అందరూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి, నిండు మనసుతో నన్ను మోదీని ఆశీర్వదించాలని కోరారు. 35 సంవత్సరాలుగా నేను ఇక్కడ స్థానికుడనని, నేను ఎలా ఎదిగానో ఇక్కడున్నవాళ్లందరికీ తెలుసన్నారు. కేసీఆర్ నాయకులను చేర్చుకుంటే ఎలా చేర్చుకుంటారని కొట్లాడిన కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు అధికారంలోకి రాగానే అదే పని చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఒక్కో నాయకున్ని లక్ష నుంచి 5 కోట్ల రూపాయలు వెలకట్టి కొనుక్కుంటున్న పరిస్థితి ఒక వైపని, ప్రజాస్వామ్యం బ్రతికించడం కోసం బీజేపీలో చేరుతున్న వారు మరో వైపు ఉన్నారని తెలిపారు. ప్రలోభాలకు, డబ్బులు, బిల్లులు, పదవుల కోసం కాంగ్రెస్ లో చేరుతుంటే, మా పార్టీలో మోదీ సనాతన ధర్మం కాపాడతారని, దేశాన్ని ముందుకు తీసుకు పోతారని చేరుతున్నారని చెప్పారు.

అమ్ముడు పోయే వారి గురించి భయపడకండని, అంతిమ విజయం ధర్మానిదే అన్నారు. బీజేపీలో చేరేవారు త్యాగ దానులని, ఇది త్యాగధనులకు స్వార్థ పరులకు మధ్య పోటీ అన్నారు. అందరూ నన్ను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. బిజెపి లో మాజీ ఎంపీపీ చంద్ర శేఖర్ తో పాటు మాజీ సర్పంచ్ పద్మ, మాజీ ఎంపీటీసీ పద్మ శివకుమార్ గౌడ్, పరమేష్ యాదవ్, ఎల్లప్ప, మహేష్ యాదవ్, పవన్ యాదవ్, రామచందర్, వినోద్ జైన్, పవన్, సూరి, కస్తూరి, నాగులు, యోగిలతో పాటు దాదాపు 200 మందికి పార్టీ కండువా కప్పి బీజేపీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం నూతనంగా బిజెపిలో చేరిన చంద్రశేఖర్ యాదవ్ మాట్లాడుతూ హిందూ ధర్మాన్ని కాపాడటానికి,

దేశం పాలన సుభిక్షంగా ఉండాలని సంకల్పంతో బీఆర్ఎస్ నుంచి బిజెపిలో చేరుతున్నట్లు తెలిపారు. తాను 9 ఏళ్లుగా బీఆర్ఎస్ పార్టీలో సేవలందించానని, సనాతన ధర్మం కోసం బిజెపిలో చేరు తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు ఈశ్వర్ గౌడ్, బుద్ధి శ్రీనివాస్, హృదయ్ కుమార్, మాజీ సర్పంచ్ పద్మ కృష్ణ యాదవ్, ఎక్స్ ఎంపిటిసి పద్మ శివకుమార్ గౌడ్,పరమేష్,శ్రీశైలం, ప్రద్యున్, మల్లేష్, నాగేష్, పాముల నాగేష్ యాదవ్, వీరేష్ యాదవ్, సురేందర్ గౌడ్, నాగయ్య, టిల్లు యాదవ్, బబ్లు యాదవ్, చిన్ను యాదవ్, దీపక్ అగర్వాల్, వినోద్, నాయకులు మైసయ్య, పవన్ గౌడ్, శివ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

### -మాజీ శాసనసభ్యుడు తీగల కృష్ణారెడ్డి

మహేశ్వరం, ఏప్రిల్ 16, (ప్రజా కలం)

రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ శాసనసభ్యుడు తీగల కృష్ణారెడ్డి అన్నారు.వచ్చే నెలలో జరగబోయే చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డిని మహేశ్వరం నియోజకవర్గం నుండి గతంలో కన్నా ఈసారి భారీ మెజార్టీతో గెలిపిస్తామని మహేశ్వరం నియోజకవర్గ మాజీ శాసనసభ్యుడు తీగల కృష్ణారెడ్డి అన్నారు. సరూర్నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం లో సీనియర్ నాయకులు ధనరాజ్ గౌడ్ అధ్యక్షతన జరిగి న సమావేశంలో తీగల కృష్ణారెడ్డి తో పాటు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్ల నరసింహారెడ్డి బడంగ్ పేట కార్పొరేషన్ మేయర్ పారిజాత నర్సింహారెడ్డి, టిపిసిసి మెంబర్ దేపా భాస్కర్ రెడ్డి, టిపిసిసి సెక్రెటరీ అమరేందర్ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం ఎన్నికలు ఇంచార్జ్ నిజాముద్దీన్ మహేశ్వరం నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బేరా బాలకిషన్, సరూర్నగర్ డివిజన్ కాంగ్రెస్ఎన్నికల ఇంచార్జ్ వంగేటి ప్రభాకర్ రెడ్డి సరూర్నగర్ పార్టీ అధ్యక్షులు శంకర్ యాదవ్ జనరల్ సెక్రెటరీ ఇమ్రాన్ అలీ, వర్కింగ్ ప్రెసిడెంట్,మహమ్మద్ గుల్షన్, ఏనుగు జంగారెడ్డి, అలీ భాయ్, షఫీ చిక్కుల శివప్రసాద్, రంజిత్,అరుణక్క భాస్కర్, జంగారెడ్డి కిషోర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన తీగల కృష్ణారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి భారీ మెజార్టీ తీసుకురావడానికి నాయకులు కార్యకర్తలు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని మూడు నెలల్లోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలో అమలు చేసి చూపించిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదిస్తున్నారని ఎన్నికల కోడ్ అయిపోగానే పేద ప్రజలకు రేషన్ కార్డులు ప్రజా పాలనలో తీసుకున్న దరఖాస్తులను పరిశీలించి అర్హులందరికీ పథకాలు అందే విధంగా గూర్చి చేస్తామని వారు హామీ ఇచ్చారు.

## భువనగిరి సాంఘిక సంక్షేమ గురుకుల హాస్టల్లో ఫుడ్ పాయిజన్

### కలుషిత ఆహారం వల్ల జిబ్లాక్ పల్లి గ్రామంలోని విద్యార్థి చిన్నలచ్చి ప్రశాంత్ మృతి

భూదాన్ పోచంపల్లి : ( ప్రజా కలం)

భువనగిరి సాంఘిక సంక్షేమ పాఠశాలలో కలుషిత ఆహారం తీసుకోవడం వల్ల 17 మంది విద్యార్థులు అస్తవ్యస్తకు గురి కావడంతో విద్యార్థులను రెయిన్బో హాస్పిటల్ లో చేర్పించడం జరిగింది. ఈ విద్యార్థులలో జిబ్లక్ పల్లి గ్రామానికి చెందిన చిన్న లచ్చి మహేష్, పారిజాత దంపతులకు చెందిన చిన్న లచ్చి ప్రశాంత్ అనే విద్యార్థి భువనగిరి సాంఘిక సంక్షేమ గురుకుల హాస్టల్ లో 6 వ, తరగతి చదువుతున్నాడు విద్యార్థి అయిన ప్రశాంత్ కలుషిత ఆహారం తీసుకోవ డంతో రెయిన్బో హాస్పటల్లో ట్రీట్మెంట్ చేసినప్పటికీ విద్యార్థికి ఊపిరి సరిగ్గా అందకపోవడంతో మృతి చెందాడు . గురుకుల హాస్టల్ లో గవర్నమెంట్ బాధ్యత సరిగ్గా లేకపోవడంతో ప్రశాంత్ తల్లిదండ్రులైన చిన్న లచ్చి మహేష్ పారిజాత దిగ్భ్రాంతకి గురైనారు. ఈ కలుషిత ఆహారానికి గవర్నమెంట్ తగిన బాధ్యత తీసుకోవాల్సిందిగా తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు





# ఇచ్చిన పదవులు రెడ్డిలకు మాదిగలకు ఎన్ని?



# లెక్కలు బయట పెట్టాలి

- -రేవంత్ రెడ్డి మాటలు మాదిగలు నమ్మే పరిస్థితి దాటిపోయింది.
- -మాదిగలకు సమాధానం చెప్పలేక అబద్ధాలు చెప్తున్న ముఖ్యమంత్రి
- -ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి ప్రజల ముందు అబద్ధాలు చెప్పడం సరికాదు.
- -మాదిగలకు పార్లమెంట్ కు వెళ్లడానికి అవకాశం ఇవ్వనోళ్లు వర్గీకరణ చేస్తామనడం హాస్యాస్పదం.
- - రేవంత్ రెడ్డి మాదిగలకు చేసింది తక్కువ, రేవంత్ రెడ్డికి మాదిగలు చేసిందే ఎక్కువ.
- -రేవంత్ మాదిగలకు ఇచ్చిన పదవులు అరకొరవి.అవి మాదిగల ప్రాతినిధ్యంకు సరికావు.
- -మాదిగలకు ఒక్క సీటు ఇవ్వకపోవడం ఇవ్వకుండా వర్గీకరణ చేస్తామంటే నమ్మడానికి మాదిగల చెవుల్లో పువ్వులు లేవు
- -మంద కృష్ణ మాదిగ కు వచ్చిన బెయిల్ కు రేవంత్ రెడ్డి సంబంధమే లేదు
- -మాదిగలను కాంగ్రెస్ దూరం చేసిన చరిత్ర రేవంత్ రెడ్డిది.
- -మాలలు కుర్చీ లాక్కుంటారో లేదో కానీ మాదిగలు మాత్రం పోరాడి కుర్చీ నుండి దించుతారు.

-MRPS రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ

**హైదరాబాద్, ఏప్రిల్ 16(ప్రజాకలం ప్రతినిధి):** బౌద్ధనగర్ ( పార్శిగుట్ట) లోని MRPS జాతీయ కార్యాలయంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో MRPS రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ మాట్లాడుతూ " తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతున్న 3 ఎస్సీ రిజర్వడ్ ఎంపి స్థానాలు మరియు కంటోన్మెంట్ ఎస్సీ రిజర్వడ్ అసెంబ్లీ స్థానాల్లో ఒక్క టికెట్ కూడా కేటాయించకుండా కాంగ్రెస్ పార్టీ చేసిన ద్రోహం పట్ల మాదిగ ప్రజల హృదయాలు ఆవేదనతో రగిలిపోతుంటే నిన్న రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలు పుండు ముందు కారం చల్లినట్లుగా ఉందని అన్నారు. జరిగిన తప్పును సరిదిద్దుకోకుండా రేవంత్ మాదిగలతో వైరం పెంచుకోవడానికి సిద్ధంగా ఉన్నట్లే ఉన్నాడని అందుకు మాదిగలు కూడా యుద్ధానికి సిద్ధమే అని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రజల ముందు ముఖ్యమంత్రి స్థాయిలో అబద్ధాలు చెప్పడం సరికాదు అని అన్నారు. రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ కోసం సుప్రీం కోర్టులో నియమించిన ఉద్దండుడైన అడ్వకేట్ ఎవరో, ఆయన పేరు ఏమిటి బయట పెట్టాలని అన్నారు. ఫిబ్రవరి 6,7,8 తేదీలలో సుప్రీం కోర్టులో విచారణ జరిగితే 6 వ తేదీన మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ నేతృత్వంలో సుప్రీం కోర్టుకు వచ్చిన బృందం ప్రెస్ మీట్ పెట్టి వివేక్ టాంకా అనే న్యాయవాదిని తెలంగాణ ప్రభుత్వం తరుపున నియమిస్తున్నట్లు ప్రకటించారు . కానీ 7 వ తేదీన జరిగిన విచారణలో వివేక్ టాంకా పాల్గొనలేదు. మరి ఎవరు వాదనలు వినిపించారో రేవంత్ రెడ్డి గారే చెప్పాలని అన్నారు. 7 వ తేదీన ఆఘమేఘాల మీద సిద్దార్థ లుద్రా అనే న్యాయవాదిని నియమిస్తే కనీసం వర్గీకరణ మీద అధ్యయనం చేసే సమయం కుడా లేదు.అందువల్ల కోర్టు హాల్ లోనే మంద కృష్ణ మాదిగ లుద్రాకి వర్గీకరణ ప్రాముఖ్యతను వివరించి కోర్టులో వినిపించాల్సిన అంశాలను వివరిస్తే వాటిని వాదనలు లద్రా వినిపించారు. ఇందులో మీ పాత్ర ఏమైనా ఉ ందా అని రేవంత్ రెడ్డినీ గోవిందు నరేష్ మాదిగ ప్రశ్నించారు. మాదిగలను మభ్య పెట్టడానికి ఎందుకు అబద్ధాలు చెబుతారని అన్నారు. అలాగే మంద కృష్ణ మాదిగ జైలులో ఉన్నపుడు నేనే న్యాయవాదిని పెట్టానని మాట్లాడుతున్న రేవంత్ రెడ్డి ఆ న్యాయవాది ఎవరో తెలుపాలని అన్నారు. మంద కృష్ణ బెయిల్ కు రేవంత్ రెడ్డి కి ఎలాంటి సంబంధం లేదని అన్నారు. MRPS లీగల్ సెల్ కు సంబంధించి మాదిగ లాయర్స్ ఫెడరేషన్ సంస్థ యొక్క న్యాయవాదులంతా ఒక బృందంగా ఏర్పడి తమ శక్తిని ధారపోసి బెయిల్ తెచ్చారని అన్నారు. అయితే మంద కృష్ణ నిర్బంధాన్ని వ్యతిరేకిస్తూ సమాజం యావత్తు మద్దతుగా నిలబడిందని అలాగే రేవంత్ రెడ్డి కూడా మద్దతు తెలిపారని అన్నారు. అంతేకాని బెయిల్ విషయంలో రేవంత్ ప్రమేయం లేదని అన్నారు. రేవంత్ రెడ్డి మాదిగలకు చేసింది తక్కువ, చెప్పేది ఎక్కువ అని అన్నారు. రేవంత్ చేసిన దానికన్నా మాదిగలే అత్యధికంగా రేవంత్ రెడ్డికి మేలు చేశారని అన్నారు. అది సాక్షాతూ రేవంత్ రెడ్డి గారే స్వయంగా ఒప్పుకున్నారని అన్నారు . డిల్లీలో జరిగిన మాదిగల సభలో మాట్లాడుతూ " మొదటి సారి జెడ్పీటీసీగా నిలబడితే మంద కృష్ణ మాదిగ కార్యకర్తలే గడప గడపకు తిరిగి నా గెలుపును భూజలకెట్టుకొని గెలిపించుకుకున్నరని, రెండవ సారి MLC గా నిలబడితే మంద కృష్ణ అనుచరులే ప్రజాప్రతినిధుల కాళ్ళు వెళ్ళు మొక్కి గెలిపించారని, కొడంగల్ ఎమ్మెల్యేగా గెలువడనికి, మల్కాజ్ గిరి ఎంపీ గా గెలిచి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కావడానికి నా రెడ్డి కులస్థులు నాతో ఉన్నారో లెరో కానీ మాదిగలు మాత్రం నా వెన్నంటే ఉన్నారని రేవంత్ రెడ్డి ప్రకటించాడు. నా కుటుంబం కోసం ఎంత అంకితభావంతో పని చేస్తానో మాదిగల కోసం కూడా అంతే అంకితభావంతో పని చేస్తానని రేవంత్ అన్నారు.

మరి ఇప్పుడూ ఆ నిబద్దత ఎటు పోయింది? మీ రెడ్డి కులానికి 6 ఎంపీ టికెట్ల ఇప్పించుకున్న మీరు మాదిగలకి ఒక్క టికెట్ కూడా ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు.మాదిగలను పార్లమెంట్ కు పంపడానికి అవకాశం ఇవ్వని మీరూ వర్గీకరణ చేస్తామని అని మాట్లాడితే నమ్మడానికి మాదిగలు చెవుల్లో పువ్వులు పెట్టుకొని లేరని అన్నారు. రేవంత్ రెడ్డి గత వంద రోజుల్లో మాదిగలకు కల్పించిన ప్రాతినిధ్యం అరకొరగా ఇచ్చినవే. వాటిని గొప్పగా చెప్పుకోవడం సిగ్గు చేటు. రెడ్డిలకు ఇచ్చిన పదవులు ఎన్ని? మాదిగలకు ఇచ్చిన పదవులు ఎన్ని లెక్కలు బయట పెట్టాలని డిమాండ్ చేశారు. సీఎంఓ కార్యాలయంలో సంగీత అనే అధికారి ప్రోటోకాల్ పదవి అన్నిట్లో చివరిది. విప్ పదవి అడ్లూర్ లక్ష్మన్ కుమార్ ఒక్కడికే ఇవ్వలేదు.అవి నలుగురుకీ ఇచ్చారు. నిజాయితీ ఉంటె రెడ్డిలకు నాలుగు మంత్రి పదవులు ఇచ్చారు, మాలలకు ఉప ముఖ్యమంత్రి, స్పీకర్ పదవి ఇచ్చారు,మాదిగలకు కూడా మరో మంత్రి పదవి ఇచ్చి మాట్లాడాలని డిమాండ్ చేశారు.

మంత్రి పదవులు గూర్చి మాట్లాడకుండా పార్లమెంట్ స్థానాల గూర్చి మాట్లాడకుండా భవిష్యత్ లో పార్టీ పదవులు, నియామక పదవులు ఇస్తామని మాట్లాడడం మాదిగలను అవమానించడమే అని అన్నారు. ఊడిగం చేయడానికీ మాదిగలు పార్టీ పదవులు ఇస్తానని చెప్పడం, అధికార పదవులు రెడ్డిలకు మాలలకు దోచి పెట్టడం రేవంత్ రెడ్డి మనస్తత్వానికి నిదర్శనం అని అన్నారు. జనాభా ప్రాతిపదికన మాదిగలకు,మాలకు, ఉప కులాలకు ప్రాతినిధ్యం కల్పిస్తామని ,సామాజిక న్యాయం అమలు చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో వాగ్దానం చేసిన కాంగ్రెస్ పార్టీ వంద రోజుల్లోనే ఆ హామీకి సమాధి చేసిందని అన్నారు . ఇచ్చిన హామీ పట్ల వంద రోజుల్లోనే కట్టుబడి లేని కాంగ్రెస్ వల్ల ఎస్సీ వర్గీకరణ జరగడం అసాధ్యమైన పని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మాదిగలను దూరం చేసుకుంటుంది అందుకు కారకుడు ఖర్గే, రేవంత్ రెడ్డి మాత్రమే అన్నారు. మాలలు రాజకీయం చేసి రేవంత్ సీఎం కుర్చీ గుంజుకుంటారో లేదో తెలియదు కానీ మాదిగలకు ఇదే అన్యాయం చేస్తే పోరాడి రేవంత్ ను కుర్చీ నుండి దించుతారని హెచ్చరించారు. చేసిన తప్పులను సరిదిద్దుకుని పార్లమెంట్ స్థానాల్లో మాదిగలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలి, లేని యెడల ఈ ఎన్నికల్లో మాదిగలను కాంగ్రెస్ ఓటు అడుగవద్దు. మాదిగలు కాంగ్రెస్ ను బొంద పెట్టడానికే ఈ ఎన్నికలలో ఓట్లు వేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో MSF జాతీయ అధ్యక్షులు CH సోమశేఖర్ మాదిగ,MSP జాతీయ నాయకులు నలిమెల విజయరావు మాదిగ,MSF రాష్ట్ర కార్యదర్శులు బైరపొగు శివ మాదిగ, రఘు మాదిగ MRPS సీనియర్ నేతలు రాజశేఖర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.






Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com